అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 14-7-2023

www.navatelangana.com

సంపుటి : 9 | సంచిక : 145 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 10 పేజీలు | వెల : 6.50

చంద్రయాన్ కౌంట్‌డౌన్ షురూ..

నేడు నింగిలోకి ఎల్వీఎం-3పీ4 రాకెట్ 9లో..

- విజయవంతమవుతుంది : ఇస్రో మాజీ చైర్మన్ జి మాధవన్ నాయర్



ప్రాజెక్టులపై కేంద్రం వివక్ష

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల రెండోదశకు పర్యావరణ అనుమతులకు నిరాకరణ

- సాగునీటికి అడుగడుగునా ఆటంకాలు : మంత్రి కేటీఆర్ బహిరంగ లేఖ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, ప్రగతి ప్రస్థానంపై కేంద్రప్రభుత్వం అంతులేని వివక్ష చూపుతున్నది. నదీ జలాల వినియోగం నుంచి మొదలుకుని ప్రాజెక్టుల నిర్మాణం దాకా అన్నింట్లోనూ అడ్డంకులే. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా డిమాండ్‌ను తేల్చకుండా తాత్సారం చేస్తున్నది. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ పచ్చబడడం కేంద్రానికి ఇష్టం లేదు. కేంద్ర సహాయ నిరాకరణ, వివక్ష ఉన్నా తెలంగాణను ప్రగతి పథంలో దేశానికి ఆదర్శంగా నిలబెట్టాం. ఎన్ని విధాలుగా అణచివేతకు ప్రయత్నించినా, తెలంగాణ అభివృద్ధి పట్ల మా నిబద్ధతను, సంకల్పాన్ని అడ్డుకోలేరు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకొనే శక్తులపై రాజీ లేకుండా పోరాడుతాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రజలు ముక్తకంఠంతో...9లో

కేరళ ప్రభుత్వం

మరో ఘనత

పట్టణ ఉద్యోగ పథకంలో 41 లక్షల పనిదినాలు



తిరువనంతపురం : కేరళలోని వామపక్ష ప్రభుత్వం 2010లో ప్రారంభించిన అయ్యంకళి పట్టణ ఉపాధి హామీ పథకం (ఏయూఈజీఎస్) దేశానికే దిక్సూచిగా నిలిచింది. సంవత్సరానికి కనీసం వంద రోజుల పని కల్పించే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ పథకంలో 2.79 లక్షల మంది లబ్దిదారులుగా నమోదయ్యారు. ఈ పథకం కింద 2022-23లో రూ.113.93 కోట్లు ఖర్చు చేసి 41.11 లక్షల పనిదినాలు కల్పించారు. పథకాన్ని ప్రారంభించిన తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో పనిదినాలను కల్పించడం ఇదే మొదటిసారి. మొత్తం ప్రాజెక్టు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పట్టణ స్థానిక సంస్థలకు ప్రభుత్వం రూ.24.4 కోట్లు మంజూరు చేసింది. ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.150 కోట్లు కేటాయించారు. 11వ ప్రణాళికా కాలంలో (2007-11) కేరళ ప్రభుత్వం పట్టణ ఉపాధి హామీ పథకాన్ని చేపట్టింది. పట్టణ జనాభాకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. వారికి బలమైన, హక్కుతో కూడిన సామాజిక భద్రతను కల్పించడమే దీని ఉద్దేశం. పథకంలో ఏయే పనులు చేపట్టాలో స్థానిక సంస్థల వార్డు సభల్లో నిర్ణయిస్తారు. ఈ పథకంలో 'లైఫ్' మిషన్ కింద గృహ నిర్మాణాన్ని కూడా ప్రభుత్వం ఇటీవలే చేపట్టింది. దేశంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారి అని కేరళ మంత్రి ఎంబీ రాజేష్ చెప్పారు. ఈ పథకం కింద దినసరి వేతనాన్ని కూడా పెంచుతున్నారు.

డైలీ సీరియల్

అదానీపై సా...గుతున్న సెబీ విచారణ

- గడువు పొడిగించినా వెలుగు చూడని వాస్తవాలు
- ప్రభుత్వ పెద్దల ప్రమేయముందన్న అనుమానాలు

అదానీ గ్రూపు కంపెనీలలో అక్రమాలు, అవకతవకలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై సెబీ జరుపుతున్న విచారణ డెయిలీ సీరియల్ తరహాలో సా...గుతూనే ఉంది. సెబీ విచారణలో వాస్తవాలు బయటపడితే మోడీ సర్కారు అప్రదిష్టపాలవుతుందని, రాబోయే లోక్‌సభ ఎన్నికలలో దాని ప్రభావం కచ్చితంగా ఉంటుందని ఆ పార్టీ నేతలు భయపడుతున్నారు. అందుకే ఢిల్లీ పెద్దల ఆదేశానుసారం విచారణను ఏదో ఒక సాకుతో సాగదీస్తున్నారు. సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ సెబీ వైఖరిని తప్పుపట్టగా, ఆ సంస్థ మాత్రం తన వాదనను గుడ్డిగా సమర్థించుకుంటోంది.



న్యూఢిల్లీ : 2016 నుండి అదానీ గ్రూపుపై వచ్చిన పలు ఆరోపణల్లో నిజాలను నిగ్గు తేల్చేందుకు సెబీ విచారణ జరుపుతోంది. హిండెన్‌బర్గ్ ప్రస్తావించిన అవకతవకలను కూడా సెబీ విచారిస్తోంది. అయితే ఈ విచారణలో ఏం తేల్చారో ఇప్పటి వరకూ బహిర్గతం చేయలేదు. సెబీ ఇటీవల కోరలు తీసిన పాము చందంగా తయారైందని 'ది మార్నింగ్ కంటెస్ట్' అనే సంస్థ చేసిన వ్యాఖ్య ఈ సందర్భంగా గమనార్హం. మధ్యంతర ఆదేశాలు ఇవ్వడం, విచారణలను అసంపూర్తిగా ముగించడం వంటి పనులకే సెబీ పరిమితమవుతోందని ఆ సంస్థ తెలిపింది. అదానీ గ్రూపు కంపెనీలోకి పెట్టుబడులు ఎలా వచ్చాయన్న దానిపై జరిపిన విచారణలో సెబీ కొంత పురోగతి సాధించిందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. అయితే పెట్టుబడులు పెట్టిన విదేశీ కంపెనీలకు చట్టాలలోని నిబంధనలు అండగా నిలుస్తున్నాయి. దీంతో వాస్తవాలు వెలుగు చూడడం లేదు. ముఖ్యంగా విదేశీ పెట్టుబడిదారులు (ఎఫ్‌పీఐలు) అదానీ గ్రూపులో మదుపు చేసిన పెట్టుబడులపై విచారణలో సెబీ ముందడుగు వేయలేకపోయిందని, దాని చేతులు కట్టేశారని నిపుణులు తేల్చేశారు. అయితే వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలపై సెబీ తన ...2లో

> సెబీ అభ్యర్థన మేరకు సుప్రీంకోర్టు విచారణ గడువును పెంచినప్పటికీ ఇప్పటికీ అతీగతీ లేదు. సెబీ తన విచారణను త్వరగా ముగించి, వాస్తవాలను బహిర్గతం చేయడం కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సుతరామూ ఇష్టం లేదు.

తెర వెనుక సూత్రధారులు ఎవరు?



నిపుణుల కమిటీ నివేదికపై సెబీ స్పందనలోని కొన్ని కీలక అంశాలను పరిశీలిస్తే... అదానీ గ్రూపులో 13 ఎఫ్‌పీఐలు (12 ఎఫ్‌పీఐలు మారిషస్‌లోనూ, ఒకటి సైప్రస్‌లోనూ రిజిస్టర్ అయ్యాయి) భారీగా పెట్టుబడులు పెట్టాయి. వాస్తవానికి ఈ ఎఫ్‌పీఐలకు అదానీ గ్రూపు యాజమాన్యంతో సంబంధాలు ఉన్నాయని, అవి ఆ గ్రూపుకు ప్రాక్సీలుగా వ్యవహరించాయని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. ఒకవేళ ఎఫ్‌పీఐలు నిజంగానే ప్రాక్సీలుగా వ్యవహరిస్తే వారికి ఆ గ్రూపు కంపెనీలలో 75%కి పైగా వాటాలు ఉంటాయి. ఇది సెక్యూరిటీల చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. గ్రూపులోని ...2లో

పంచాయతీ సిబ్బంది

సమస్యలను పరిష్కరించాలి

సమ్మెను విరమింపజేయాలి : సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామపంచాయతీ సిబ్బందికి సంబంధించిన న్యాయమైన సమస్యలను పరిష్కరించాలనీ, తద్వారా వారి సమ్మెను విరమింపజేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు గురువారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది స్వీపర్లుగా, పారిశుధ్య కార్మికులుగా, పంప్ ఆపరేటర్లుగా, ఎలక్ట్రీషియన్లుగా, డ్రైవర్లుగా, కారోబార్లుగా, బిల్ కలెక్టర్లుగా వివిధ కేటగిరిల్లో పనిచేస్తున్నారని తెలిపారు. వారంతా ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన పేదలేనని పేర్కొన్నారు. వారి ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని వివరించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వారి సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులకు సమ్మె నోటీసును ఇచ్చారని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం ...9లో

విద్యుత్ సంక్షోభానికి బీఆర్ఎస్ సర్కారే కారణం

బండారం బయట పడకుండా ఉండేందుకే కరెంటు లెక్కలను దాస్తున్నారు



- ఉచిత కరెంట్ వద్దంటూ ఆనాడు కేసీఆరే చెప్పిండు
- బషీర్ బాగ్ కాల్పులకు కారణం ఆయనే...
- త్వరలో మోటార్లకు మీటర్లు పెట్టబోతున్నారు
- విద్యుత్‌పై విచారణ కోరిన బీజేపీ ఇప్పుడెందుకు మౌనంగా ఉందో?
- అధికారంలోకి రాగానే విద్యుత్ అవినీతిపై విచారణ : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి బీఆర్ఎస్ సర్కారే కారణమని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి విమర్శించారు. సీఎం కేసీఆర్ బండారం బయటపడకుండా రక్షించుకునేందుకే కరెంట్ లెక్కలు దాచి పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లూ మోటార్లకు మీటర్లను వ్యతిరేకించిన కేసీఆర్... త్వరలోనే మీటర్లు బిగించబోతున్నారని తెలిపారు. విద్యుత్ అవినీతిపై గతంలో సీబీఐ విచారణ కోరిన, బీజేపీ నేతలు ఇప్పుడేందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ విద్యుత్ అవినీతిపై విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని తన నివాసంలో...9లో

ధరలను తగ్గించకుంటే

కేంద్ర ప్రభుత్వం ఇంటికే : ఐద్వా



నవతెలంగాణ - మట్టెవాడ

కేంద్రప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించకుంటే మహిళలంతా బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని ఐద్వా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో కూరగాయల దండలతో నిరసన తెలుపుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిత్యవసర వస్తువుల ధరలు పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని అంటాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేటప్పుడు ధరల నియంత్రణ చట్టాన్ని అమలు చేస్తామని హామీనిచ్చి నేడు ఆ చట్టాన్ని కాలరాస్తోందన్నారు. దేశ వనరులు, సంపద, ఆర్థిక స్వావలంబనాన్ని, నిత్యవసర వస్తువులను సహితం అంబానీ, అదానీలకు ప్రధాని మోడీ కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి వచ్చేటప్పుడు వంట గ్యాస్ ధర రూ.450 ఉంటే నేడు రూ.1250 ఉందన్నారు. నిత్యం వాడుకునే టమాటా, మంచి నూనెలు, అల్లం, ఎల్లిగడ్డ.. తదితర కూరగాయల ధరలు పెరగడంతో ప్రజలు మూడు పూటలా తినే ఆహారాన్ని రెండు పూటలకే కుదించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రేషన్ షాపుల్లో నాలుగున్నర కేజీల బియ్యం ఇచ్చి చేతులు దులుపుకుంటూ పేదలు తింటున్న తిండిపై ధరలు పెంచి మధ్య దళారీలకు దోచిపెట్టడం సరి కాదన్నారు. రేషన్ షాపుల ద్వారా కేరళ రాష్ట్ర ప్రభుత్వం 14 రకాల నిత్యవసర సరుకులు ఇస్తుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళల ఆరోగ్యంపై అంతర్జాతీయ ఆహార సంస్థ ఆరోగ్య సంస్థలు వెంటనే సర్వేలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ...9లో

యూసీసీకి మేం వ్యతిరేకం

ఇది మత స్వేచ్ఛను బలహీనపరుస్తుంది : డీఎంకే



న్యూఢిల్లీ : తమిళనాడులోని అధికార డీఎంకే వివాదాస్పద ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని వ్యతిరేకించింది. ఒకే రకమైన వ్యక్తిగత చట్టం మత స్వేచ్ఛను, సమాఖ్యను బలహీనపరుస్తుందని ఆరోపించింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో యూసీసీ బిల్లును తీసుకురావటానికి కేంద్రంలోని మోడీ సర్కారు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 22వ లా కమిషన్ దేశ పౌరులు, మత సంస్థల నుంచి అభిప్రాయాలను తీసుకుంటున్నది. ఇందులో భాగంగా డీఎంకే యూసీసీని ...9లో

శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత

బీఎస్ రావు కన్నుమూత


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు (బీఎస్ రావు) (75) కన్నుమూశారు. గురువారం మధ్యాహ్నం 3.30గంటల సమయంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన మతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. బీఎస్ రావు భౌతికకాయాన్ని అపోలో ఆస్పత్రి నుంచి విజయవాడలోని తాడిగడపకు తరలించారు. విజయవాడలోనే అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు బంధువులు తెలిపారు. ఆయన కుమార్తె సీమ విదేశాల్లో ఉన్నారు. ఆమె వచ్చిన తర్వాతే అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఇంగ్లాండ్, ఇరాన్‌లో వైద్యులుగా సేవలందించిన బీఎస్‌రావు దంపతులు 1986లో శ్రీచైతన్య విద్యాసంస్థలను స్థాపించారు. తొలుత విజయవాడలో బాలికల జూనియర్ కళాశాల ప్రారంభించారు. అక్కడి నుంచి ...2లో

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 60,000	▲ 380
22 క్యారెట్లు	- 55,000	▲ 350
కిలో వెండి	- 79,500	▲ 2500

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 24న సంయుక్త సదస్సు

- ఎస్ కెఎం, కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉమ్మడి పోరాటాలకు కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చాల ఉమ్మడి వేదిక సిద్ధమైంది. ఆగస్టు 24న న్యూఢిల్లీలో జాయింట్ కన్వెన్షన్ నిర్వహించినున్న ట్లు తెలిపింది. ఈ మేరకు గురువారం కేంద్ర కార్మిక సంఘాల నేతలు, సంయుక్త కిసాన్ మోర్చా నేతలు సమావేశం అయ్యారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఉమ్మడిగా పోరాడాలన్న తమ నిర్ణయాన్ని సమావేశం పునరుద్ఘాటించింది. ఆయా సంఘాల పిలుపులకు బేషరతు మద్దతు, సంఘీభావంతో పాటు ఉమ్మడి పోరాటాల పరంపర చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా 24న జరిగే ఉమ్మడి సదస్సులో భవి ష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని నేతలు తెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్, ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ దావలే, విజూ కృష్ణన్, ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, కార్మిక సంఘం నేత హర్భజన్ సింగ్, రైతు నేత సత్యవాన్ పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేస్తాం : మల్లు లక్ష్మి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళా హక్కులు, వారి సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ నాయకులు ఎస్ పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి తెలిపారు. మంగళ, బుధవారాల్లో హైదరాబాద్‌లోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో సంఘం అధ్యక్షురాలు ఆర్ అరుణజ్యోతి అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరి స్తున్న విధానాల వల్ల మహిళలపై దాడులు, హింస పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల మధ్య అనైక్యతను సృష్టించేందుకే ఉమ్మడి పౌర స్మృతిని తీసుకొస్తున్నారని గుర్తు చేశారు. దీనిపై లా కమిషన్‌కు తమ అభిప్రాయాలు తెలియజేశామని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉపాధి హామీ కార్మికులు, స్వయం సహాయక గ్రూపులు, ఇండ్ల స్థలాల సమస్యలు, వేధింపులు, రేషన్ కార్డుల సమస్యలపై ఆందోళనలు చేశామనీ, సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న కలెక్టరేట్ల ముందు ధర్నాలు

- టీఎంకేఎంకేఎస్ పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం ఈ నెల 24న అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేపట్టాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) పిలుపునిచ్చింది. గురువారం ఆ సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆన్‌లైన్లో రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మ అధ్యక్షతన జరిగింది. పలు సమస్యలపై ఆందోళనా, పోరాటాలు నిర్వహించాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకష్ణ పేర్కొన్నారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ అడిషనల్ కమిషనర్ శంకర్‌రాథోడ్‌కు వినతిపత్రం సమర్పించారు. మత్స్యకారులకు 90శాతం సబ్సిడీతో అన్ని రకాల వాహనాలు, వృత్తి పరికరాలు ఇవ్వాలనీ, డీఎఫ్‌సీఎస్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌లో ఏర్పాటైన నూతన సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఉచిత చేపపిల్లలు తమ కొద్దనీ, మత్స్యసొసైటీ బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయాలని కోరారు. ప్రతి మత్స్యకారునికి వ్యక్తిగతంగా రూ.5లక్షలు, ప్రతి మత్స్యసొసైటీకి రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది మత్స్య సొసైటీలకు ఉచిత చేప,రొయ్య పిల్లల పంపిణీ కోసం రూ.110 కోట్లతో టెండర్లు పిలిచే ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చనమాని శంకర్, ముర విజయ్, రాష్ట్ర కార్యదర్శులు కర్రెల్లి లలిత, కొప్పు పద్మ గొడుగు వెంకట్, తెలు ఇస్తారి, బోడంకి చందు, మునిగేల రమేష్ తదితరులు ఉన్నారు.

శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత బీఎస్ రావు కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

విద్యాసంస్థలను అంచెలంచెలుగా విస్తరించారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 321 జూనియర్ కళాశాలలు, 322 టెక్నో స్కూల్స్, 107 సీబీఎస్ఈ స్కూల్స్ ఉన్నాయి. శ్రీచైతన్య విద్యాసంస్థల్లో దాదాపు 8.5లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

చైతన్య దీప్తి.. డాక్టర్ బీఎస్‌రావు..

వైద్యమనేది బీఎస్ రావు వృత్తి అయితే.. విద్యావేత్త కావడం ఆయన అభిరుచి. గుంటూరు వైద్య కళాశాలలో విద్యనభ్యసించిన ఆయన... ఇంగ్లాండ్, ఇరాన్‌లలో 15 ఏళ్ల పాటు వైద్యుడిగా సేవలందించారు. అనంతరం తన సతీమణి డా.ఝాన్సీ లక్ష్మీబాయితో కలిసి 1986 ఏప్రిల్‌లో భారత్‌కు తిరిగొచ్చి.. విజయవాడలోని పోరంకిలో బాలికల విద్యాసంస్థను స్థాపించారు. తొలుత 56మంది విద్యార్థులతో మొదలైన శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రస్థానం నేడు అంచెలంచెలుగా ఎదిగి దేశవ్యాప్తంగా లక్షలాది మందికి విద్యనందించే స్థాయికి చేరింది.

తాను ఇరాన్‌లో పనిచేస్తున్న సమయంలో భారత్‌కు వచ్చి తన కుమార్తెల విద్య కోసం ఓ మంచి స్కూల్ కోసం వెతికాననీ.. ఆ క్రమంలోనే బాలికల కోసం ప్రత్యేకించి కళాశాలలు తనకు కనిపించలేదని బీఎస్ రావు ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు ఇంటర్ విద్యకు వచ్చేసరికి సరైన ప్రతిభ కనబరచలేకపోవడం కూడా విద్యాసంస్థస ఏర్పాటుకు మరో ప్రేరణ కలిగించే అంశంగా పేర్కొన్నారు. అందుకే ఇంటర్ విద్యార్థుల కోసం పోటీ పరీక్షలకు శిక్షణా సంస్థను స్థాపించగా.. అనతికాలంలోనే తమ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు ఐఐటీ, నీట్‌లలో మంచి ర్యాంకులు సాధించారని ఓ సందర్భంలో ఆయన వివరించారు.

శ్రీచైతన్య విద్యా సంస్థల ప్రస్థానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటి ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకలకు చేరింది. 2006లో హిమాచల్‌ప్రదేశ్, చండీగఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్‌లో ఐఐటీ-జేఈఈ, ఏఐఈఈఈ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆ సమయంలోనే అమెరికాలో ఉన్న తన కుమార్తెలు సీమా, సుష్మా భారత్‌కు వచ్చి తండ్రికి చేదోడువాదోడుగా ఉంటూ చైతన్య విద్యాసంస్థలను దేశ వ్యాప్తంగా విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు.

తవ్వేకొద్దీ అక్రమాలు

వెలుగుజూస్తున్న మిల్లుల బాగోతం

- స్వయంగా రంగంలోకి దిగిన సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్ రవీందర్‌సింగ్
- రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి సోదాలు
- ప్రభుత్వమిచ్చే ధాన్యం, సీఎంఆర్ అమ్ముకుంటున్న మిల్లుల సీజ్
- తెల్లసంచుల్లో ధాన్యం, పీడీఎస్ బియ్యం నిల్వలు
- సీఎంఆర్ ఇవ్వని 81 మిల్లులకు నోటీసులు
- 'సీఎంఆర్‌తో మిల్లర్ల వ్యాపారం' శీర్షికన గత నెలలో 'నవతెలంగాణ' ప్రచురణ





నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ జిల్లాలో తవ్వినకొద్దీ మిల్లర్ల అక్రమాలు వెలుగుజూస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే ధాన్యం అమ్ముకుంటూ, ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన సీఎంఆర్‌ను పక్కదారిపట్టిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న వారి బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. స్వయంగా సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్ సర్దార్ రవీందర్‌సింగ్ రంగంలోకి దిగారు. రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ అధికారులతో కలిసి నాలుగు రోజులుగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఎలాంటి బ్యాంక్ గ్యారెంటీ లేకుండా ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి మిల్లింగ్ కోసం ఇస్తుండగా.. 'సొమ్ము ఒకరిది.. సోకొకరిది' అన్న చందంగా పలువురు మిల్లర్లు అక్రమాలకు తెరతీశారు. ఇదే విషయమై గత నెల 20న 'సీఎంఆర్‌తో మిల్లర్ల వ్యాపారం' శీర్షికన 'నవతెలంగాణ' కథనాన్ని ప్రచురించింది. అందులో చెప్పి నట్టుగానే మిల్లర్ల బాగోతాలు ఇప్పుడు వెలుగుజూస్తున్నా యి. ఈ క్రమంలో సీఎంఆర్ ఇవ్వని 81 రైస్ మిల్లర్లకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ నోటీసులు జారీ చేశారు. వారంలోగా సీఎంఆర్ ఇవ్వడంలో ఎలాంటి ప్రగతి కనిపించని మిల్లులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యానికి మించి వచ్చే లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొందరు మిల్లర్ల అక్రమ వ్యాపారానికి అవకాశంగా మారింది. ప్రతి సీజన్‌లోనూ గడువులోపు ఎఫ్‌సీఐకి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఇవ్వకుండా ప్రభుత్వ ధాన్యంతోనే వ్యాపారాన్ని సాగిస్తున్నారు. సర్కారు బియ్యాన్నే బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అందులోనూ బియ్యాన్ని నూకలుగా మార్చి మరీ అధికారులను ఏమార్చుతూ దర్జాగా లారీల్లో తరలిస్తున్నారు. గడువులోపు సీఎంఆర్ ఇవ్వకుండా జాప్యం చేసే మిల్లులకు అధికారులు నోటీసులు ఇస్తూ కొన్నింటిని బ్లాక్‌లిస్టులో పెడుతున్నారు. అయినప్పటికీ ఏటా రెండు సీజన్లలో భారీగా వచ్చే ధాన్యం దిగుబడులకు.. మిల్లింగ్ చేసే సామర్థ్యం సరిపోవడం లేదు. దాంతో మళ్లీ అవే మిల్లులకు మినహాయింపులు ఇస్తూ ధాన్యం కేటాయిస్తున్నారు. మిల్లుల్లో లెక్కకు రాని బియ్యంపై తేల్చాల్సిన అధికారులకు ప్రతి ఆర్నెళ్లకోమారు వచ్చే ధాన్యం దిగుబడులు, అవి మిల్లులకు కేటాయించడం, తిరిగి సీఎంఆర్ సేకరించడం వంటి పనుల మధ్య ఒత్తిడికి గురవుతున్నారు. తప్పని పరిస్థితుల్లో కొన్ని మిల్లులపై చర్యలు తీసుకున్నా.. మళ్లీ మినహాయింపులు ఇవ్వాల్సి వస్తూ తిరిగి ధాన్యం కేటాయింపులు చేస్తున్నారు. 2022-23 వానాకాలం సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ 25శాతం కూడా ఎఫ్‌సీఐకి ఇవ్వకపోవడమే ఇందుకు నిదర్శనం.

రంగంలోకి సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్

కార్పొరేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లయ్ అధికారులతో రవీందర్‌సింగ్ కలిసి బృందాలుగా ఏర్పడి.. ఈనెల 11 నుంచి హుజూరాబాద్ కేంద్రంగా మిల్లుల్లో తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీల్లో సీఎంఆర్ కోసం ప్రభుత్వం ఇచ్చిన ధాన్యం, నిల్వ ఉన్న బియ్యంతోపాటు రికార్డులనూ పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో మహాలక్ష్మి ఇండస్ట్రీస్‌లో సీఎంఆర్‌కు సంబంధించిన 4173 క్వింటాళ్ల ధాన్యం నింపిన 10,437 బ్యాగులు మాయమైనట్టు గుర్తించారు. దీనిపై సదరు మిల్లు యజమానిని ప్రశ్నిస్తే సరైన సమాధానం రాలేదు. లక్ష్మీ గణపతి రైస్‌మిల్లులోనూ 3,817 బస్తాలు ధాన్యం తక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించారు. మహాలక్ష్మి ఇండస్ట్రీస్ యజమానే వరుణ్ రైస్‌మిల్లునూ నిర్వహిస్తుండగా.. ఆ మిల్లులోనూ ఆరా తీసి సీజ్ చేశారు. లక్ష్మీ గణపతి, హనుమాన్ రైస్ మిల్లుల్లో పీడీఎస్ బియ్యం ఉన్న విషయాన్ని గుర్తించిన అధికారులు, శాంపిల్స్ సేకరించి స్థానిక అధికారులకు అప్పగించారు. ఇలా మరిన్ని మిల్లుల్లో కూడా గన్నీ బ్యాగులకు బదులుగా తెల్ల సంచుల్లో నింపిన ధాన్యాన్ని, పీడీఎస్ బియ్యాన్ని, లెక్కల్లో లెక్కకురాని రికార్డులను గుర్తించారు.

ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు



రాష్ట్రంలో పెద్దఎత్తున ధాన్యం దిగుబడులు వస్తున్నం దున ప్రభుత్వమే ఎలాంటి బ్యాంకు గ్యారెంటీ లేకుండా నేరుగా మిల్లులకు అందిస్తోంది. మిల్లులకు అండగా నిలుస్తోంది. సర్కారును మోసం చేస్తూ నష్టం కలిగించే విధంగా సీఎంఆర్ ఇవ్వకుండా కొందరు బియ్యంతోపాటు ధాన్యాన్నీ అమ్ముకుంటున్నట్టు మా దృష్టికి వచ్చింది. మా తనిఖీల్లోనూ తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మిల్లుల్లోనూ సోదాలు నిర్వహిస్తాం. ప్రభుత్వానికి నష్టం కలిగించేవారిలో ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించేది లేదు.

సర్దార్ రవీందర్‌సింగ్,
సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మెన్

కనీస వేతనాల పెంపుపై సర్కారుకు సోయి ఉందా?

జీవోలను వెంటనే సవరించండి

- కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాల్సిందే..
- ఇప్పటికైనా 5 జీవోలను గెజిట్ చేయాలి
- సంపద సృష్టికర్తలైన కార్మికుల పట్ల కేంద్రం నిర్లక్ష్యం
- కార్మికులు రాజకీయంగా చైతన్యం కావాలి :సీఐటీయూ జీపు జాతా ముగింపు సభలో రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- నేడు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రంలోని మోడీ సర్కారు విధానాలను వ్యతిరేకిస్తే సరిపోదని, కార్మికుల కనీస వేతనాల పెంపుపై సర్కారుకు సోయి వున్నదా అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ప్రశ్నించారు. దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా.. కార్మికులకు అండగా ఎర్రజెండా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు సవరించాలని ఈ నెల 4వ తేదీ నుంచి 13వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో జీపు జాతా చేపట్టింది. గురువారం ముగింపు సభ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా చర్లపల్లిలో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అశోక్ అధ్యక్షతన జరిగిన సభలో చుక్క రాములు మాట్లాడారు.

బీఆర్ఎస్ బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తేనే సరిపోదని, కనీస వేతనాల జీవోలను సవరించాలని డిమాండ్ చేశారు. వెంటనే కనీస వేతనాలు రూ.26వేలు ఉండే విధంగా నూతన జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాల జీవోలు సవరించే వరకు సీఐటీయూ పోరాటాలు కొనసాగిస్తుందని, కార్మికవర్గం పెద్దఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.కనీస వేతనాల కోసం శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చారు.

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని, సంపద సృష్టికర్తలైన కార్మికవర్గం పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏండ్లు పూర్తయినా విద్య వైద్యం, నివాసానికి కార్మికులు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలతో కార్మికుల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. పాలక వర్గాల విధానాలను కార్మికులు అర్థం చేసుకుని రాజకీయంగా చైతన్యం కావాల్సిన అవసరముందన్నారు. కేంద్ర ప్రభుత్వం మతం పేరిట, చైనా, పాకిస్థాన్ బూచీ చూపించి కార్మికుల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాన్ని అర్థం చేసుకుని కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల హక్కులపై దాడిచేయడమే లక్ష్యంగా పెట్టుకుందని విమర్శించారు. పెట్టుబడదారులకు అనుకూలంగా చట్టాలను చేసిందని, కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ వంటివి యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అనుసరించే సరళీకృత ఆర్థిక విధానాలే బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్నదని విమర్శించారు. పాలక వర్గాల దోపిడీ విధానాలను అర్థం చేసుకుని కార్మికవర్గం ఐక్యమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు (జీపుజాతా నాయకులు) భూపాల్, మల్లికార్జున్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో పని చేస్తున్న కార్మికులకు 15ఏండ్లుగా కనీస వేతనాలు సవరించలేదని చెప్పారు. ప్రయివేటు రంగంలో పనిచేస్తున్న కోటి మందికిపైగా కార్మికులు కోట్లాది రూపాయల జీతభత్యాలు నష్టపోయారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఐదేండ్లకోసారి చట్టబద్ధంగా వేతనాలు సవరించాలని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు సవరించలేదని ఆవే దన వ్యక్తం చేశారు. జీపు జాతా సందర్భంగా కార్మి కులకు సంబంధించి అనేక సమస్యలు విన్నామని, ఎంతో దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారని అన్నారు. వలస కార్మికుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని, చిన్న చిన్న గదుల్లో 10 నుంచి 15 మందిని ఉంచుతున్నారని చెప్పారు. కనీస సౌకర్యాలు లేకుండా బానిసల మాదిరి గొడ్డుచాకిరీ చేయిస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, బోనస్, గ్రాట్యూటీ ఇతర సౌకర్యాలు, చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదన్నారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన 5 రంగాల జీవోలను గెజిట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోజుకు 7గంటలు, వారానికి 5రోజుల పని దినం ఉండాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని, వలస కార్మికులకు 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మిక చట్టం ప్రకారం హక్కులు, సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ.అశోక్, ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు పి.గణేష్, సహాయ కార్యదర్శులు ఐపీ రాజశేఖర్, అధ్యక్షులు బి.వి. సత్యనారాయణ, జి.శ్రీనివాసులు, మహిళలు, కార్మికులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం : ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి



నవతెలంగాణ-మంచాల

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన ధర్నా శిబిరాన్ని గురువారం ఆమె సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులు ఎనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరన్నారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ కార్మికులు ఐక్యంగా ఉండి సమ్మెను కొనసాగించాలని, ఐద్వా వారికి పూర్తి మద్దతు నిస్తుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలకేంద్రంలో కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మెలో గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ పాల్గొని మాట్లాడారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీనిచ్చి అమలు చేయలేదన్నారు. కనీసం వేతనం రూ.26,000 ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని, 51 జీవోను రద్దు చేయాలని, ఏడాదికి రెండు జతలు బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోతే మండలకేంద్రంలో పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రాణాలను పణంగా పెట్టొద్దు

- డాక్టర్ ఎం.రాజీవ్ నాయక్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఎంపీ, ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వడమంటే పేదల ప్రాణాలను పణంగా పెట్టడమేనని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (టీ-జూడా) సలహాదారు డాక్టర్ ఎం.రాజీవ్ నాయక్ విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ప్రభుత్వం నెలకొల్పిన మెడికల్ కాలేజీలతో ప్రతి ఏడాది వేలాది మంది ఎంబీబీఎస్ చదివిన వారు అందుబాటులోకి వస్తారని తెలిపారు. డాక్టర్లతో పాటు నర్సులు, పారామెడికల్ సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కోరారు. శిక్షణ కోసం కమిటీ ఏర్పాటు తదితర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

డైలీ సీరియల్

(మొదటిపేజీ తరువాయి)

స్పందనను తెలియజేస్తూ తనను తాను గట్టిగా సమర్థించుకుంది. కమిటీ అభిప్రాయాలతో విభేదించింది. ఎఫ్‌పీఐల యాజమాన్యపు హక్కులపై విచారణ జరపడంలో తన సామర్థ్యాన్ని శంకించాల్సిన అవసరం లేదని సర్టిఫికెట్ ఇచ్చుకుంది. సుప్రీంకోర్టుకు నిపుణుల కమిటీ 170 పేజీల నివేదికను అందించగా, సెబీ 40 పేజీల స్పందనను తెలియజేసింది. ఇక్కడ ఓ విషయాన్ని మరచిపోకూడదు. అదానీ- హిండెన్‌బర్గ్ కుంభకోణం దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసింది. సెబీ తన విచారణను వేగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు బహిర్గతం చేసి ఉంటే అది బీజేపీ రాజకీయ ప్రత్యర్థులకు ఆయుధమై ఉండేది. ఒకవేళ విచారణ మరింత ఎక్కువ కాలం జరిగితే సెబీ పనితీరు పైన, దాని వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం పైన ప్రశ్నలు ఎదురవుతాయి.

కమిటీతో విభేదించిన సెబీ

తన విచారణలో పురోగతిని నిపుణుల కమిటీ సరిగా అర్థం చేసుకోలేదని సెబీ అంటోంది. కమిటీ చెబుతున్నట్లు తాను విచారణ ప్రక్రియను నీరుకార్చలేదని, వాస్తవానికి మరింత బలం చేకూర్చానని చెప్పుకుంది. ఎఫ్‌పీఐ పెట్టుబడులలో అసలైన యజమానులు ఎవరో వెల్లడించాల్సిన అవసరం లేదంటూ సెబీ నిబంధనావళిలో చేసిన సవరణ కారణంగానే ఈ ప్రక్రియ మొత్తం నీరుకారిందని నిపుణుల కమిటీ తెలిపింది. అయితే దీనితో సెబీ ఏకీభవించడం లేదు. సెబీ నిబంధనల్లో చేస్తున్న మార్పులు విచారణకు ప్రతిబంధకంగా మారాయని, వాటివల్ల వాస్తవాలు రాబట్టడం కష్టమవుతోందని కమిటీ తన నివేదికలో తెలిపింది. అయితే నిపుణుల కమిటీ వ్యక్తం చేసిన అభిప్రాయాలతో సెబీ ఏ దశలోనూ ఏకీభవించలేదు. అయితే సెబీ విశ్వసనీయతపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

వాటాదారుల అనుమానాలు

హిండెన్‌బర్గ్ నివేదిక ఆరోపించిన విధంగా అదానీ గ్రూపు ఉల్లంఘనలకు, అవకతవకలకు పాల్పడినట్లు నేరం మోపవచ్చా లేదా అనేది తేల్చాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశించింది. ఇందుకు రెండు నెలల గడువు విధించింది. ఈ గడువు మేతో ముగిసింది. అయితే గడువును మరో ఆరు నెలలు పొడిగించాలని సెబీ కోరింది. కోర్టు మాత్రం మూడు నెలలు అంటే ఆగస్ట్ 14వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. విచారణకు తీసుకుంటున్న సమయాన్ని కూడా నిపుణుల కమిటీ ప్రశ్నించింది. అయితే విచారణ సరిగా జరగాలంటే సమయం పడుతుందని సెబీ వాదించింది. సెబీ అభిప్రాయంపై వాటాదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విచారణకు కాలపరిమితి విధించకూడదని సెబీ భావిస్తున్నట్లుగా ఉన్నదని వారు అంటున్నారు. భారతీయ సెక్యూరిటీల మార్కెట్ ప్రయోజనాలను, పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యతను సెబీ విస్మరిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెబీ ఇప్పటికే రెండు సార్లు గడువు కోరిందని గుర్తు చేస్తున్నారు. ఇందులో ఏదో మతలబు ఉందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సెబీ తన విచారణను ముగించి, ఆ నివేదికను బహిర్గతం చేస్తే అది లోక్‌సభ ఎన్నికలపై తప్పనిసరిగా ప్రభావం చూపుతుందనడంలో సందేహం లేదు.

విచారణలో భాగస్వాములు కావాల్సిందిగా సెబీ చేసిన అభ్యర్థనను ఈడీ, ప్రత్యక్ష పన్నుల కేంద్ర బోర్డు తోసిపుచ్చాయని తెలుస్తోంది. అంతర్జాతీయంగా సమాచారాన్ని సేకరించేందుకు అది చేస్తున్న ప్రయత్నాలు కూడా విఫలమయ్యాయి. ఒకవేళ ఎఫ్‌పీఐలకు సంబంధించి సెబీ వద్ద తగినంత సమాచారం ఉంటే అది ఎలా స్పందిస్తుందన్నది కూడా ప్రశ్నార్థకంగా ఉంది. అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలను విచారించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలంటూ ప్రతిపక్షాలు చేసిన డిమాండ్‌ను మోడీ ప్రభుత్వం తోసిపుచ్చిన తర్వాత అనేక అనుమానాలు కలుగుతున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికపై సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణ చివరికి అదానీ గ్రూపుకు క్లీన్‌చిట్ ఇస్తుందా? ఏమో వేచి చూడాల్సిందే.

తెర వెనుక సూత్రధారులు ఎవరు?

కంపెనీలకు, ఎఫ్‌పీఐలకు మధ్య జరిగిన లావాదేవీలను అదానీ గ్రూపు బహిర్గతం చేయలేదు. ఇది కూడా చట్ట ఉల్లంఘనే. ఎఫ్‌పీఐలు ప్రాక్సీలు అయితే వారు అదానీ గ్రూపు వాటాలలో పెట్టుబడులు పెట్టడం షేర్ మార్కెట్‌ను మోసగించడమే అవుతుంది. పైన తెలిపిన సందర్భాలలో చట్ట ఉల్లంఘన జరిగిందా లేదా అనేది తేల్చాల్సిన బాధ్యత సెబీదే. ఎఫ్‌పీఐ పెట్టుబడులలో అసలైన లబ్దిదారులు, తెర వెనుక సూత్రధారులు ఎవరో అది తెలుసుకోవాలి. అయితే ఆ విషయాన్ని సెబీ నిగ్గు తేల్చలేకపోయిందని నిపుణుల కమిటీ తేల్చింది.




నకిలీ విత్తనాలతో 'రైతన్నకు నష్టం'

• కంపెనీలు.. ఆర్గనైజర్లదే ఆధిపత్యం ..? • జోగులాంబ గద్వాలలో నిండి మునిగిన రైతులు

ఎర్రతెగులు సోకిన 40 వేల ఎకరాల్లో పైరు ధ్వంసం

- ఎకరాకు 3 లక్షల పెట్టుబడి
- సీడ్ రైతులకు భరోసా కల్పించాలని రైతు సంఘం నాయకుల డిమాండ్

"నకిలీ విత్తనాలతో మమ్ములను నిండా ముంచారు. దీనికి కంపెనీలు, ఆర్గనైజర్లు, సబ్ ఆర్గనైజర్లు బాధ్యత వహించాలి. ఫౌండేషన్ సీడ్ వేసిన పంట పొలాల్లో ఐదు మొక్కలకు ఒక మొక్కనే బాగుంది. మిగతా నాలుగు మొక్కలు గిటుకబారి పోయాయి. ఎర్ర తెగులుతో పూత, కాత ఏదీ రావడం లేదు. ఎకరాకు రెండున్నర లక్షల వరకు పెట్టుబడి అయింది. ఎర్ర తెగులు వల్ల పంట రాదు.. మొలకలను మొత్తం పీకేస్తున్నాం.." అని సీడ్ పత్తి రైతులు లబోదిబోమంటున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో 50 వేల ఎకరాల్లో సీడ్ పత్తిని సాగు చేస్తున్నారు. కావేరి, రాశి, వేద, నూజివీడు, జెకే, పాలమూరు, ధనలక్ష్మి రాయల, శ్రీరామ, గంగా, తులసి వంటి విత్తనాలను కంపెనీలు ఆర్గనైజర్లు, సబ్‌ఆర్గనైజర్ల ద్వారా రైతులకు అందజేస్తాయి. ప్రతి ఏడాదీ మే నెలలో సబ్ ఆర్గనైజర్లు వచ్చి రైతులకు మొదట ఫౌండేషన్ విత్తనాలు ఇస్తారు. దాంతోపాటు రూ.లక్ష వరకు



ఎకరాకు రూ.3 లక్షల పెట్టుబడి అవుతుంది. ఆశించిన స్థాయిలో పంట వస్తే.. 6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలు విత్తనాలను రూ.40వేలకు అమ్ముకుంటారు. కంపెనీలు రైతుకు కిలో ప్యాకెట్ రూ.400 మాత్రమే ఇస్తాయి. ఫౌండేషన్ విత్తనాలను 400 గ్రాముల ప్యాకెట్‌ను రైతులకు రూ.1100కు అమ్ముతారు. ఇంత ధర పెట్టి విత్తనాలు వేస్తే.. నకిలీ విత్తనాలు కావడం చేత పంట పూర్తిగా దెబ్బతింటోంది. రైతులు వేసిన ఐదు రకాల విత్తనాల్లో ఒకటి మాత్రమే పైరు ఏపుగా పెరుగుతోంది. ఎర్రతెగులు వచ్చి 40 వేల ఎకరాల్లో సీడ్ దిగుబడి ప్రశ్నార్థకంగా మారింది. పంట చేతికి రావాలంటే 8 నెలలు కష్టపడాలి. భార్యాభర్త, పిల్లలు మొత్తం పొలంలో పని చేస్తేనే పెట్టుబడి తగ్గి రైతుకు ఏమైనా గిట్టుబాటు అవుతుంది. రైతులకు కిలో విత్తన ప్యాకెట్‌కు రూ.400 నుంచి 700 ఇస్తేనే గిట్టుబాటు అవుతుంది. జిన్నింగ్ ఖర్చులు సైతం రైతులు గాకుండా కంపెనీలే భరించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

పంట రుణం అందజేస్తారు. ఆహార పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల 30 ఏండ్ల నుంచి వాణిజ్యపంట అయిన సీడ్ పంటలను ఈ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్నారు. అయితే, రైతులు, కంపెనీల మధ్య ఒప్పందం చేసుకోకపోవడం వల్ల పంట నష్టం జరిగితే కంపెనీలను అడిగే వీలు లేకుండా పోయింది. ఎకరాకు రూ.3 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టే ఈ సీడ్ పంటలకు బీమా లేకపోవడం వల్ల రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. పెట్టుబడి కింద ఇచ్చే అప్పుకు కంపెనీలు రెండు రూపాయలు మిత్తి వసూలు చేస్తున్నాయి. మేలో అప్పు ఇస్తే.. తిరిగి జూన్‌లో వడ్డీతో చెల్లించాల్సి ఉంది. ఈ ఏడాది నష్టపోతే వచ్చే ఏడాది అప్పులు తీర్చాల్సి ఉంది. కంపెనీలు మాత్రం ఎటువంటి బాధ్యతా వహించడం లేదు.

నిలువునా మునిగాం.. రైతులు
మేలో వేయాల్సిన విత్తనాలను కంపెనీల మాటలు నమ్మి ఏప్రిల్‌లోనే వేశాం. అధిక ఉష్ణోగ్రతలతో పాటు నకిలీ విత్తనాల వల్ల నిలువునా మునిగాం. కంపెనీలు ఆదుకోకపోతే మా బతుకులు ఆగమే. ఎకరాకు రెండున్నర లక్షల ఖర్చు అయింది. అప్పులు మొత్తం మాపీ చేయాలి. లేదంటే బతికే పరిస్థితి లేదు.

మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో రైతు శివన్న సీడ్ పత్తిని సాగు చేస్తున్నాడు. నకిలీ విత్తనాలు ఇవ్వడం పైరు పంట పూర్తిగా దెబ్బతిన్నది. పంట చేతికి వచ్చే అవకాశం లేకపోవడం చేత మొక్కలను పీకేసి మరో పంట సాగు చేయడానికి సిద్ధమవుతున్నాడు. సీడ్ పత్తి సాగుకు రూ.10 లక్షలకుపైగా పెట్టుబడి అయింది. అదే గ్రామానికి చెందిన ఆంజనేయులు రెండెకరాల్లో సీడ్ పత్తిని సాగు చేశాడు. మంతకల్ మండలం హిందూవాసి గ్రామానికి చెందిన రైతు మల్దకల్ ఎకరం సాగు చేశాడు. గట్టు మండలం బోయలగూడెంలో పుల్లయ్య రెండెకరాలు, రాజు, యువరాజు రెండెకరాల చొప్పున సాగు చేశారు. నకిలీ విత్తనాలు కావడంతో పైరును మేకలు, గొర్రెలకు వదిలేశారు. కొంతమంది రైతులు పైరును ధ్వంసం చేసి ఇతర పంటలు సాగు చేయడానికి సమాయత్తం అవుతున్నారు. గద్వాల జిల్లా ఉండవల్లి అలంపూర్, మల్దకల్, గట్టు, గద్వాల తదితర మండలాల పరిధిలోని సీడ్ పంటలు మొత్తం తొలగిస్తున్నారు. 30 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న తమకు ప్రభుత్వం భరోసా కల్పించి బీమాతో పాటు వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకోవాలని సీడ్ రైతులు కోరుతున్నారు.

సీడ్ విత్తన రైతులను ఆదుకోవాలి



గద్వాల ప్రాంతంలో సీడ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇటు ఆర్గనైజర్లు, అటు కంపెనీల మధ్య నలిగిపోతున్నారు. ప్రభుత్వం వీరికి బీమా కల్పించడం లేదు. కంపెనీలు ఉచిత విత్తనాలు, వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. నష్టం జరిగితే బీమా సౌకర్యం కల్పించాలి. ఈ ఏడాది జరిగిన నష్టాన్ని కంపెనీ యజమానులే భరించాలి. లేనిచో ఆందోళన చేపడతాం

- నర్సింహా, రైతు సంఘం జిల్లా కార్యదర్శి, గద్వాల

హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

- ఆధునిక సమాజంలో అనాగరిక పాలన
- ప్రమాదంలో మహిళలు : ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు హైమావతి
- ఘనంగా అరుణ మూడో వర్ధంతి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం హక్కులను కాలరాస్తోందని, ఆధునిక సమాజంలోనూ అనాగరిక పాలన కొనసాగుతోందని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు హైమావతి అన్నారు. వంద ఏండ్ల కిందట ఉద్యమాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా మిడ్జిల్ మండలం వాడియాల గేటు దగ్గర టీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఐద్వా జిల్లా మాజీ కార్యదర్శి అరుణ 3వ వర్ధంతి సభ, 'పెరుగుతున్న నిత్యావసర ధరలు- ప్రజలపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా హైమావతి మాట్లాడుతూ.. కొంతకాలం కలిసి జీవించిన వారిని, ఉద్యమాల ద్వారా ప్రజలకు దగ్గరైన వారిని మరిచిపోవడం అంత సులభం కాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే అరుణ మరణం కుటుంబానికే కాక సీపీఐ(ఎం)కు, ఐద్వాకు తీరని లోటన్నారు. నిత్యావసర సరుకులు నింగిని అంటుతున్న సమయంలో మహిళలను సమీకరించి ఉద్యమాలు చేసే అరుణలాంటి వ్యక్తులు సమాజానికి దూరం కావడం బాధాకరమన్నారు. మహిళల హక్కులను హరించి సమాజాన్ని వెనక్కి నెట్టేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో మహిళలు అత్యంత ప్రమాదంలో ఉన్నారని, వీరి రక్షణకు, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి మహిళా హక్కుల కోసం పరితపించిన అరుణ బాటలో ఐక్య ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మనుషులను మనుషులుగా చూడకుండా ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తూ.. మనుధర్మ శాస్త్రం ఆధారంగా పరిపాలన చేస్తామనడం మూర్ఖత్వమన్నారు. బీజేపీ అధికారంలోకొచ్చాక గ్యాస్ బండ ధర రూ.1200కు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడమే గుజరాత్ మోడలా అని ప్రశ్నించారు. భారతదేశంలో అదానీ, అంబానీ రిలయన్స్ కంపెనీలు నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెట్లోకి తరలించడం వల్లే ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. కార్పొరేట్ వ్యాపారులు నిత్యావసర సరుకులను దాచిపెట్టడం వల్లే స్థానిక చిరు వ్యాపారులతోపాటు వినియోగదారులు నష్టపోతున్నారని చెప్పారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ.. అనేక ప్రజా ఉద్యమాలను నడిపిన అరుణ జీవితం సంపూర్ణమైనదన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకపోతే టమాట ధర కిలో 120 రూపాయలకు చేరేది కాదన్నారు. ఇటు రైతులకు అటు వినియోగదారులకు మధ్యలో ఉండే దళారులే రైతు మార్కెట్‌ను శాసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణ సమీప ప్రాంతాల్లో వినియోగానికి సరిపడే కూరగాయలు సాగు చేస్తే ఈ స్థాయిలో ధరలు పెరిగేవి కావన్నారు. సాగుబడి తగ్గడం వల్ల దిగుబడి చేస్తున్న కూరగాయలు, ఆహార వస్తువులపై దళారుల ప్రమేయం పెరిగిందన్నారు. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తాజాగా ఉమ్మడి పౌరస్మృతి పేరుతో ప్రకటనలు చేస్తోందని విమర్శించారు. ముందుగా అరుణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు, కేవీపీఎస్ రాష్ట్ర నాయకులు కురుమయ్య, వెంకటేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణలో చూసి రాతలు.. కుంభకోణాలు

- ఉపాధ్యాయులను బదిలీ చేసుకోలేని దుస్థితి..
- మన విద్యా విధానం మనది.మన ఆలోచనలు మనవి : ఏపీ మంత్రి బొత్స



అమరావతి: తెలంగాణ విద్యా వ్యవస్థపై ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాలు విడుదల సందర్భంగా మంత్రి మాట్లాడారు."ఏపీ విద్యా విధానాన్ని ఆఫ్ట్రాల్ తెలంగాణతో పోల్చి చూడటం సరికాదు. అక్కడంతా చూసి రాతలు, కుంభకోణాలు రోజూ చూస్తున్నాం. ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేసుకోలేని దుస్థితి తెలంగాణది. మన విధానం మనది.. మన ఆలోచనలు మనవి" అని బొత్స చెప్పారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూటీ)లోని ట్రిబుల్ ఐటీ కోర్సుల ప్రవేశానికి సంబంధించిన ఫలితాలు విడుదల చేసిన సందర్భంగా బొత్స పై విధంగా వ్యాఖ్యానించారు.

పవన్ మాటలు పట్టించుకోవద్దు: బొత్స

పవన్ కళ్యాన్ మాటలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి బొత్స అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ఎలా పుట్టిందో పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని చెప్పారు. వాలంటీర్లు ఆడపిల్లల్ని లోబరుచుకుంటారంటూ కించపరిచే వ్యాఖ్యలు సరికాదన్నారు. మహిళల అదృశ్యంపై ఏ నిఘా వర్గాలు సమాచారం ఇచ్చాయో పవన్ చెప్పాలని అన్నారు. ప్రజల సమాచారాన్ని హైదరాబాద్‌లో ఉంచాల్సిన అవసరం లేదన్నారు. రాజధాని విషయంలో రాష్ట్రప్రభుత్వం సింగపూర్ ప్రభుత్వంతో ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని చెప్పారు. మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సన్నిహిత సింగపూర్ మంత్రితో ప్రచారం చేశారని విమర్శించారు.

విజయవాడకైనా..విశాఖకైనారెడీ

- నువ్వు వస్తావా?..మమ్మల్ని రమ్మంటావా? : ఏపీ మంత్రి బొత్సకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సవాల్
- విద్యా వ్యవస్థను, విద్యార్థులను అవమానించారంటూ ఆగ్రహం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'తెలంగాణలోని విద్యావ్యవస్థ, పరీక్షల విధానం, అభివృద్ధిపై చర్చకు మా ప్రభుత్వం సిద్ధం. నువ్వొస్తావా? నన్ను రమ్మంటావా?. విజయవాడకైనా, విశాఖకైనా.. ఎక్కడికైనా రెడీ. హైదరాబాద్‌లో ఉన్న నీ ఇంటికైనా సరే' అంటూ ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణకు తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సవాల్ విసిరారు. 'అక్కడ చూసిరాతలు, కుంభకోణాలు, ఉపాధ్యాయులను బదిలీ చేయలేని పరిస్థితి' అంటూ తెలంగాణ విద్యావ్యవస్థపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బొత్సకు కౌంటర్‌గా హైదరాబాద్ సచివాలయంలోని మీడియా సెంటర్‌లో గురువారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ఆయన పరీక్షలన్నీ చూసి రాశాడేమో అందుకే అలా మాట్లాడిండు. తెలంగాణపై అక్కసు, అభివృద్ధిని చూసి ఓర్వలేనితనం. ఏపీ రాజధాని ఏదంటే చెప్పకోలేని దుస్థితి వాళ్లది. అక్కడ సముద్రం, ఓడరేవు ఉన్నాయి. వాటిపై దృష్టి పెట్టండి. మా విద్యార్థులు, మీ విద్యార్థులకు పోటీ పెడదాం. ఇక్కడ పరీక్షలు చూసి రాస్తుంటే...తెలంగాణలోనూ మెడికల్ సీట్లు కావాలని ఏపీ విద్యార్థులు కోర్టుకెందుకెళ్లారు? ఉమ్మడి రాష్ట్రంలో ఏపీపీఎస్సీ పరీక్షల్లో పేర్లు, భాష చూసి మార్కులేసిన చరిత్ర మీది. మరచిపోయారా? ఆయా పరీక్షల పేరుతో దందాలు చేశారు. హైదరాబాద్‌లోని లాడ్జిలు ఎప్పుడు చూసినా ఫుల్‌గా ఉండేవి. సూట్‌కేసులతో వచ్చి దందాలు, పైరవీలతో కుట్రలు చేశారు. తెలంగాణ వచ్చాక ఆ దరిద్రం పోయింది. అంతా పారదర్శకంగా నడుస్తున్నది. ఏపీపీఎస్సీలో చేసిన తప్పులన్నీ గుర్తున్నాయి. ఆర్‌టీఐ సమాచారంతో విస్తుపోయే నిజాలు బయటికొచ్చాయని మంత్రి చెప్పారు.

విద్యాభివృద్ధి గురించి తెలుసుకోకుండా మాట్లాడుతారా?

విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు



తెలంగాణ విద్యా వ్యవస్థను ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ కించపరిచినట్టుగా మాట్లాడటం దారుణమని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థపై ఏపీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలోని సామ నరసింహారెడ్డి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వెయ్యి గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అమలు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల మంది విద్యార్థుల కొత్త అడ్మిషన్లు జరిగాయన్నారు. విదేశాల్లో చదువుకోవడానికి ఒక్కొక్క విద్యార్థికి రూ.20 లక్షలు అందజేస్తున్నామని తెలిపారు. గురుకులాల్లో ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి రూ.1.20 లక్షలు ఖర్చు చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యాభివృద్ధి గురించి తెలుసుకోకుండా మాట్లాడటం సరైంది కాదని హితవు పలికారు. ఏపీలో విద్యావ్యవస్థ గురించి తాము ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. తెలుగు రాష్ట్రాలు కలిసిమెలిసి ఉండాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టంచేశారు. ఇప్పటికైనా ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, స్థానిక జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మెన్ సురసాని సురేందర్ రెడ్డి, కందుకూరు సింగల్ విండో చైర్మెన్ దేవరశెట్టి చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్, సీనియర్ నాయకులు సామా మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

156 మెడికల్ ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖ లో ఆయుష్ విభాగంలో 156 డాక్టర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. ఇందులో ఆయుర్వేదంలో 54, హోమియోపతి 33, యునానిలో 69 పోస్టులున్నాయి. ఆగస్టు 07 నుంచి 22 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కోసం **mhsrb.telangana.gov.in** వెబ్‌సైట్ సందర్శించాలని సూచించింది.

10, 11గంటలు కూడా కరెంట్ ఇవ్వడం లేదు

- రేవంత్ ఏం అన్నారో తెలుసుకోకుండా ధర్నాలా?ఇకనైనా నాటకాలు కట్టిపెట్టండి : ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

మంత్రి కేటీఆర్ 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నామంటున్నారని, కానీ 10, 11 గంటలకు మించి రైతులకు కరెంట్ ఇవ్వడం లేదని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం యాదాద్రిభువనగిరి మండలంలోని బండసోమారం సబ్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. సబ్ స్టేషన్ లాగ్‌బుక్ వివరాలను పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఇంకా జీతాలు రాలేదని, బండ సోమవారం సబ్ స్టేషన్‌లో పని చేస్తున్న బాల నర్సయ్యను ఎలా బతుకుతున్నారని అడిగితే అప్పు చేసి బతుకుతున్నామని చెప్పాడని అన్నారు. కేసీఆర్, కేటీఆర్.. ఒకసారి బాల నర్సయ్య లాంటి వారి బాధలు వినాలన్నారు. రైతులకు 24 కరెంట్ అందడం లేదని, బండ సోమవారం సబ్ స్టేషన్ బుక్‌లో అన్ని వివరాలూ ఉన్నాయని, బీఆర్ఎస్ వాళ్లు పని లేక ధర్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియాతో బీఆర్ఎస్ వాళ్లు కోట్లు సంపాదించారని, డబ్బులు ఇచ్చి ధర్నాలు చేయించారని ఆరోపించారు.

కనీస వేతనం కంటే చాలా తక్కువే..

- దోపిడీకి గురవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు : అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం అధ్యక్షులు డా. బి.వి. విజయలక్ష్మి



నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం కంటే మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే వేతనం చాలా తక్కువ అని అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం అధ్యక్షులు డా.బి.వి.విజయలక్ష్మి అన్నారు. సకాలంలో వంట బిల్లులు, వేతనాలు చెల్లించక ప్రభుత్వం నిరంతరం వారిని దోపిడీకి గురిచేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పి.ప్రేమ్ పావని అధ్యక్షత గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 54,201 మందికిపైగా మధ్యాహ్న భోజన వంట కార్మికులు, 28 లక్షల మందికిపైగా విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి విద్యార్థులకు సకాలంలో ఆహారాన్ని వండి పెడుతున్న కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం మాత్రం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి కూరగాయలు, కిరాణం సామాన్లు, కోడి గుడ్లు కొనుగోలు చేసి వంటలు చేస్తే, దానికి బిల్లులతోపాటు వేతనాలు కూడా ఐదారు నెలల వరకు ఇవ్వకపోతే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులు తీరక, కొత్త అప్పులు దొరక్క కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వంటలు చేస్తున్న సమయాల్లో గ్యాస్ లేకపోతే కట్టెల పొయ్యిల పొగతో కార్మికుల కంటి చూపు దెబ్బతింటోందని, కొన్ని సందర్భాల్లో వేడి గంజి మీదపడి కాళ్లు, చేతులు కాలిన ఘటనలు ఉన్నాయని చెప్పారు. అయినా ప్రభుత్వం వీరి సమస్యలపై స్పందించకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ.. సంవత్సరన్నర కిందట మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రూ.1000 గౌరవ వేతనాన్ని రూ.3000కు పెంచుతున్నట్టు ప్రకటించారని, ఇప్పటివరకు కార్మికుల ఖాతాలో జమకాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన డిమాండ్‌ల సాధనకు సమ్మెను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ.. వేతనాలతోపాటు బిల్లులు 9 నెలలుగా పెండింగ్ ఉన్నాయని, పదే పదే అధికారులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం దక్కడం లేదని అన్నారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, కార్యదర్శి నండూరి కరుణకుమారి, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు డి. కమల రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు పూసల రమేష్, ఉపాధ్యక్షులు కోరిమి సుగుణ, కుంటల రాములు, దండు లక్ష్మణ్, చెన్నం దశరథం, కార్యదర్శులు బి.రాజేశ్వరి, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

ధైర్యం అన్నదే అసలైన సంపద,
ధైర్యం కోల్పోయినట్టయితే అన్నీ కోల్పోతాం - జేమ్స్ చెర్రీ

ప్రపంచాధిపత్య దిశగా నాటో కూటమి!

సంపాదకీయం

లిథువేనియా రాజధాని విలినస్ నగరంలో జూలై 11, 12 తేదీల్లో జరిగిన వార్షిక నాటో శిఖరాగ్రసభ ఆమోదించిన తీర్మానం, పత్రాలను చూస్తే ప్రపంచ ఆధిపత్యాన్ని సాధించేందుకు మరొక అడుగు ముందుకు వేసినట్లు స్పష్టం అవుతోంది. సామ్రాజ్యవాదుల నేతగా ఉన్న అమెరికా, దాన్ని ఆశ్రయించుకొని లబ్ధిపొందాలని చూస్తున్న జూనియర్ భాగస్వాముల మధ్య కొన్ని విబేధాలు ఉన్నప్పటికీ ప్రపంచాధిపత్యం దగ్గరకు వచ్చేసరికి ఒకే మాట మీద ఉన్నట్లు తేటతెల్లమైంది. ఉక్రెయిన్‌కు నాటో సభ్యత్వం గురించి ధనిక దేశాల మీడియాలో పెద్దచర్చ నడపటం జనం దృష్టిని మళ్లించే ఎత్తుగడలో ఒక భాగం తప్ప తాజా సమావేశాల ప్రధాన అజెండా అది కాదు. ఇప్పటికైతే దాని గురించి అడగొద్దు, పుతిన్ సేనలతో పోరాడేందుకు మీక కావాల్సి అస్త్రాలన్నింటినీ అందిస్తామంటూ నాటో కూటమి దానిలో లేని జపాన్ వంటి దేశాలు కూడా వాగ్దానాలు చేశాయి. అంటే ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించే ఉద్దేశ్యం వాటికి ఏ కోశానా లేదని, ఎలాగైనా సరే రష్యాను ఓడిస్తే తమకు ఎదురులేదని ప్రపంచాన్ని భయపెట్టి పెత్తనాన్ని నెలకొల్పటం సులభమనే వైఖరి కనిపించింది. ఇస్తామన్న అస్త్రాలతోనే జెలెన్‌స్కీ సంతృప్తి ప్రకటించాడు.

> ఉక్రెయిన్‌కు అపరిమితంగా ఆయుధాలు అందించటం నాటో హక్కని చెబుతున్న దేశాలు తన భద్రత కోసం ఒప్పందాలు, ఆయుధ సేకరణ చేస్తున్న రష్యాది తప్పంటున్నాయి. ఈ క్రమంలోనే మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా ప్రాంతాలు, ఇండో-పసిఫిక్ ప్రాంతం నాటోకు ఎంతో ముఖ్యమని చెప్పాయి. ఈ క్రమంలోనే జపాన్‌లో నాటో కార్యాలయ ప్రారంభం గురించిన ప్రతిపాదలనలకు విలినస్‌లో ఆమోదముద్ర వేయాలని చూసినా పర్యవసానాలనూ ఊహించి తాత్కాలికంగా వెనక్కు తగ్గారు.

విలినస్ సమావేశం విడుదల చేసిన 24పేజీల ప్రకటన, సమావేశాల్లో ఆమోదించిన దాదాపు నాలుగువేల పేజీల పత్రాలలో ఉక్రెయిన్ సంక్షోభం ఒక పేజీ వంటిదే. శాంతి చర్చలు జరగాలంటే బేషరతుగా పుతిన్ సేనలు అక్కడి నుంచి వైదొలగాలని మరోసారి పునరుద్ఘాటించారు. మరోవైపు ఇప్పటికిప్పుడు కాకున్నా భవిష్యత్‌లో నాటోలో చేర్చుకుంటామని కూడా పేర్కొన్నారు. ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకొని ఆయుధాలతో తమ గుమ్మం ముందు దిగి ముప్పు తెస్తారనే భయంతోనే రష్యా ప్రత్యేక సైనిక చర్యకు దిగిన సంగతి తెలిసిందే. గతేడాది ఆమోదించిన ఫిన్లండ్, తాజాగా ఓకే చెప్పిన స్వీడన్‌తో మరోవైపు నుంచి రష్యా ముంగిటకు నాటో సరిహద్దులు ఇప్పటికే విస్తరించాయి. చక్రబంధంలో ఇది భాగమే. మాస్కోకు ముందు పూర్వపు రాజధాని నగరమైన సెంట్ పీటర్స్ బర్గ్‌కు 150 కిలోమీటర్ల దూరంలో ఇప్పుడు నాటో సేనలను మోహరించవచ్చు. బాల్టిక్ ఇప్పుడు నాటో సముద్రంగా మారింది. ఫిన్లండ్‌కు మోకాలడ్డుతామని చెప్పిన టర్కీని దారికి తెచ్చుకున్నారు. దాన్ని పుతిన్ నుంచి దూరం చేసేందుకు చివరకు ఎఫ్16 యుద్ధ విమానాలను ఇచ్చేందుకు అమెరికా అంగీకరించింది. చాపకింద నీరులా తూర్పు ఐరోపాలో సేనలు, ఆయుధాల మోహరింపు పథకాలను విలినస్‌లో ఆమోదించారు. దానిలో భాగంగా తక్షణమే స్పందించే నాటో దళాలను ఇప్పుడున్న 40వేల నుంచి మూడులక్షలకు పెంచుతారు. ఉక్రెయిన్‌కు సభ్యత్వం ఇవ్వటమంటే తక్షణమే రష్యాతో పోరుకు దిగినట్లే. అందుకు ఇప్పుడున్న సన్నద్ధత చాలదు గనుక ఇలాంటి ఏర్పాట్లన్నీ చేసుకుంటున్నారు.



మరోవైపున పోలాండ్ లేదా ఇతర నాటో సభ్యదేశాలు ఏదో ఒకసాకుతో ఉక్రెయిన్‌లో దళాలను మోహరించేందుకు అమెరికా అనుమతితో తలుపులు తెరిచినట్లు చెబుతున్నారు. అంటే నాటో సభ్యత్వం, ఇతర సాంకేతిక అంశాలను పక్కన పెడితే రష్యాతో అమీతుమీ తేల్చుకొనేందుకు సిద్ధం అవుతున్నారు, ఇది ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తుంది.

తాజా నాటో సమావేశాల తీర్మానంలో మరొక ముఖ్య అంశం చైనా మీద కేంద్రీకరణ. గతేడాది మాడ్రిడ్ సమావేశాల్లో చైనా నుంచి సవాలు ఎదురవుతున్నదన్న ఒక్క ముక్కతో నాంది పలికారు. ఈ సారి పదిహేను సందర్భాలలో చైనా ప్రస్తావనలు తెచ్చి ఆరోపణలు, దాడి తీవ్రతను పెంచారు. బీజింగ్ నుంచి వ్యవస్థాపూర్వకమైన సవాలు ఎదురవుతున్నదనే పల్లవి అందుకున్నారు. తన రాజకీయ, ఆర్థిక, మిలిటరీతో ప్రపంచంలో తన ముద్ర వేస్తున్నదని, ఇది నాటో, ఇతర దేశాల భద్రతకు, చట్టబద్ధమైన పాలనకు ముప్పు తెస్తున్నదని ఆరోపించారు. రష్యాతో వ్యూహాత్మక ఒప్పందం చేసుకోవటం తీవ్రత మరింత పెరిగిందని ప్రపంచాన్ని భయపెట్టేందుకు ఒక మైండ్ గేమ్‌ను ప్రారంభించారు. ఉక్రెయిన్‌కు అపరిమితంగా ఆయుధాలు అందించటం నాటో హక్కని చెబుతున్న దేశాలు తన భద్రత కోసం ఒప్పందాలు, ఆయుధ సేకరణ చేస్తున్న రష్యాది తప్పంటున్నాయి. ఈ క్రమంలోనే మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా ప్రాంతాలు, ఇండో-పసిఫిక్ ప్రాంతం నాటోకు ఎంతో ముఖ్యమని చెప్పాయి. ఈ క్రమంలోనే జపాన్‌లో నాటో కార్యాలయ ప్రారంభం గురించిన ప్రతిపాదలనలకు విలినస్‌లో ఆమోదముద్ర వేయాలని చూసినా పర్యవసానాలనూ ఊహించి తాత్కాలికంగా వెనక్కు తగ్గారు. మొత్తం మీద చూసినప్పుడు ప్రపంచీకరణ వైఫల్యంతో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ప్రపంచానికే ముప్పు తెస్తున్నారని శాంతి శక్తులు గ్రహించాలి.

రాళ్లలో రతనాలు... అబద్ధాలలో వాస్తవాలు!



డాక్టర్ దేవరాజు మహారాజు

కొన్ని విషయాలకు ఉపోద్ఘాతం అక్కరలేదు - నేరుగా విషయంలోకి వెళ్లొచ్చు...

16 మే 2014న బీజేపీ పూర్తి మెజారిటీతో ఎన్నికల్లో గెలిచింది. అది ఊహించని ఆ పార్టీ కార్యకర్త, మోడీ వీరాభిమాని సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు. తట్టుకోలేక మూర్ఛపోయాడు. కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చారు. తర్వాత అతను కోమాలోకి వెళ్ళాడు. కొంత కాలం తర్వాత కోమాలోంచి బయటపడి, బాహ్య పరిస్థితుల్ని అర్థం చేసుకున్నాడు. అందరినీ గుర్తుపట్టసాగాడు. ఇంతలో రౌండ్స్‌లో ఉన్న డాక్టరుగారు అక్కడికి వచ్చారు.

భారతదేశంలో పరిస్థితులన్నీ మారిపోయి ఉంటాయని, తమ ప్రియతమ నాయకుడు మోడీజీ అన్నీ చక్కదిద్ది ఉంటాడు - అని అనుకుని, ఆ పేషంట్ కొన్ని ప్రశ్నలడిగాడు. అవి ఈ విధంగా ఉన్నాయి...

డాక్టర్ గారూ! అవినీతి లేని ఈ స్వేచ్ఛా భారతం మీకు ఎలా అనిపిస్తోందీ?

రాహుల్ గాంధీ, సోనియా గాంధీ అందరూ జైల్లో పడ్డారా? లేక ఇటలీ పారిపోయారా? గాలి సోదరులు, రాబర్ట్ వాద్రాలంతా ఏ జైల్లో ఉన్నారూ?

> "పాత మొబైల్ ఇచ్చేసి కొత్త మొబైల్ తీస్కోండి!" అన్న ప్రకటన చూసి ఓ అమాయక ప్రాణి ఎగిరి గంతేశాడు. మోడీ చెప్పిన 'అచ్ఛేదిన్' అంటే ఇదేనేమో అనుకుని, ఎప్పటినుండో వాడుతున్న తన పాత ఆండ్రాయిడ్ ఫోన్ జేబులోంచి తీసి చూసుకున్నాడు. 'ఇది ఇచ్చేసి కొత్త ఫోన్ తెచ్చుకుందాం!' అనుకుని ప్రకటన కింద ఉన్న అడ్రసు వెతుక్కుంటూ వెళ్ళాడు. అక్కడ అద్భుతమైన భవనమైతే ఉంది. కానీ, దుకాణమేదీ లేదు. ఆ భవనం ముందు ఇద్దరు మనుషులు కర్రలు పట్టుకుని ఉన్నారు. వాళ్ళేదో మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు.

సరే డాక్టర్ సాబ్, నేను లక్నోకు బుల్లెట్ ట్రెయిన్‌లో వెళ్ళొచ్చా?

మోడీజీ ప్రారంభించి ఉంటారుకదా?

పెద్దనోట్ల రద్దుతో దేశంలోని నల్లడబ్బంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఉంటుంది. స్విస్ బ్యాంక్ నుండి బోలెడంత డబ్బు మోడీజీ వెనక్కి తెప్పించి ఉంటారు కదా? ఈ దేశానికి పట్టిన దరిద్రం అంతా వదిలిపోయి ఉంటుంది!

మాట్లాడే అవకాశం ఇవ్వకుండా పేషంట్ ప్రశ్నలు అడుగుతూ ఉంటే, డాక్టరు గుడ్లు మిటకరించి చూడటం తప్ప ఏమీ చేయలేకపోయాడు. అసలు దేశానికి పట్టిన దరిద్రమే ఆ పార్టీ అనీ, ఆ నాయకుడూ అనీ - ఆ కుర్ర డాక్టరు పేషంట్‌కు చెప్పలేకపోయాడు.

నాకు గొప్ప సంతోషంగా ఉంది డాక్టర్ గారూ! మోడీజీ ఒక్కొక్క భారతీయుడి ఖాతాల్లో పదిహేను లక్షలు వేసేసి ఉంటారు. నా అక్కౌంట్‌లో కూడా పడే ఉంటాయి. ఆ డబ్బు మా ఆవిడ ఏం చేసిందో - ఇంటికి వెళ్ళాక అడగాలి!

ఈ దెబ్బతో అమెరికన్ డాలర్ విలువ కిందపడి, గిలగిల కొట్టుకుని, 30కి చేరుకుంది కదా? నాకు తెలుసు - అంత పనీ జరిగే ఉంటుంది. ఇక నేం? ప్రతి భారతీయుడు మోడీజీయే తమకు జీవితకాలం ప్రధానిగా ఉండాలని కోరుకుని ఉంటాడు.

వంట గ్యాసు ఉచితం. కూరగాయలు, ఉల్లిగడ్డలు, ఆలుగడ్డలు అన్నీ ఉచితం... జీవితం ఎంత ఆనందకరంగా మారిందోకదా?

మోడీజీ దెబ్బకు పాకిస్థాన్‌వాడు హడలెత్తి పోయి ఉంటాడు. డాన్ దావూద్ ఇబ్రహీంను అప్పగించి 'జీ హుజూర్' అని ఉంటాడు - కదా? కాంగ్రెస్ హయాంలో లాక్కున్న భూములన్నీ మోడీజీ ప్రభుత్వం మళ్ళీ రైతులకు తిరిగి అప్పగించి ఉంటుంది. ఎంతైనా నడుస్తున్నది మన ప్రభుత్వం కదా? ప్రతి భారతీయ పౌరుడికీ మేలు జరిగే ఉంటుంది!

ఇక నా గురించి నాకు ఏమాత్రం బెంగలేదు డాక్టర్ సాబ్! అన్నీ మా మోడీజీ చూసుకుంటాడు. ఇంత పెద్ద దేశాన్ని చూసుకునేవాడు నన్ను చూస్కోలేడా?

గుక్క తిప్పకోకుండా, పట్టలేని ఆనందంతో మాట్లాడుతున్న పేషంట్ మాటలు నిలబడి వింటున్న ఆ అమాయక డాక్టరు మీద బాగా పనిచేశాయి. ఆయన సున్నిత మనస్కుడు. అందుకే తలదిమ్మెక్కి, కళ్ళు తిరిగి కింద పడిపోయాడు. దేశంలోని సగటు మనిషి పరిస్థితి లాగా, ఈ కుర్ర డాక్టరు పని అయిపోయింది - నర్సులు పరిగెత్తుకుంటూ వచ్చి లేపారు, స్పృహ తప్పాడని అనిపించి తీసుకెళ్ళి మరో బెడ్ మీద పడుకోబెట్టారు. విషయం తెలుసుకుని సీనియర్ డాక్టర్ పరుగు పరుగున అక్కడికి వచ్చాడు. పడిపోయిన కుర్ర డాక్టరుకు ట్రీట్‌మెంట్ ప్రారంభించాడు.

పేషంట్ ఏం మాట్లాడాడు? డాక్టరు ఎందుకు పడిపోయాడూ? అన్న విషయం ఆసుపత్రి సూపరింటెండెంట్ క్షుణ్ణంగా తెలుసుకున్నాడు. మోడీజీ వీరాభిమాని అయిన పేషంట్‌ను మెడికల్ టీం పరీక్షించింది. చికిత్స చేయడం తమ ఆసుపత్రిలో కుదరదని, వెంటనే 'మెంటల్ ఎసైలమ్'కు పంపించారు.

కుర్ర డాక్టర్ సంతోషంగా లేచి కూర్చుని, ధైర్యంగా విధులు నిర్వహించుకోసాగాడు.

❁❁❁ ❁❁❁ ❁❁❁

పెళ్ళంటూ చేసుకుంటే ప్రధాని నరేంద్రమోడీనే చేసుకుంటానని ఒక మహిళ నెల రోజులు ఢిల్లీ - జంతర్ మంతర్ వద్ద నిరాహారదీక్ష చేసిందంటే, మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ప్రతిరోజూ ధర్నాలతో, నిరసనలతో దద్దరిల్లిపోయే ఢిల్లీ - జంతర్ మంతర్ వద్ద, రాజస్థాన్ - జైపూర్‌కు చెందిన జయంతి (45) అనే మహిళ - నిరాహార దీక్ష చేపట్టింది. అప్పుడు మీడియా అంతా ఆమె చుట్టూ తిరిగింది. తను ప్రధాని నరేంద్రమోడీని వివాహం చేసుకోవాలని అనుకుంటున్నట్టు - ఆమె మీడియాకు చెప్పింది. తనకు ఉన్న ఆస్తులన్నీ అమ్మి రెండు కోట్ల రూపాయల వరకట్నం కూడా ఇస్తానని అంది. తనకు 1989లో పెళ్ళయ్యిందనీ, అయితే తన భర్త తనను వదిలేసి ఎక్కడికో వెళ్ళిపోయాడనీ - 28ఏండ్లుగా ఎదురు చూస్తున్నా ఆయన తిరిగి రాలేదని ఆమె మీడియాకు తెలిపింది. వెంటనే ఒప్పుకోవాలని ఆ మహిళ, మీడియా ద్వారా మోడీజీకి విన్నవించుకుంది. జంతర్ మంతర్ నుండి గనుక తనను ఖాళీ చేయిస్తే... పరిణామాలు తీవ్రంగా ఉంటాయనీ... అప్పుడు తను నేరుగా ప్రధాని నివాసం ముందే ఆందోళన కొనసాగిస్తానని హెచ్చరించింది. ఇది కల్పితం కాదు. 2016-2017 కాలంలో యదార్థంగా జరిగిందే! జైపూర్ వుమెన్ ఆన్ హంగర్ స్ట్రైక్ / పి.యం. మోడి మ్యారీమీ - వంటి శీర్షికలతో యుట్యూబ్ వీడియోలున్నాయి. తనకు పెళ్ళి అయ్యిందన్న నిజాన్ని మోడీతో చెప్పించడానికి ఈ విధంగా ఎవరో పథకం ప్రకారం నాటకం ఆడించి ఉంటారు. అబద్ధాలు చెప్పే నోటితో నిజాలు పలికించడమంటే మాటలా?

❁❁❁ ❁❁❁ ❁❁❁

"పాత మొబైల్ ఇచ్చేసి కొత్త మొబైల్ తీస్కోండి!" అన్న ప్రకటన చూసి ఓ అమాయక ప్రాణి ఎగిరి గంతేశాడు. మోడీ చెప్పిన 'అచ్ఛేదిన్' అంటే ఇదేనేమో అనుకుని, ఎప్పటినుండో వాడుతున్న తన పాత ఆండ్రాయిడ్ ఫోన్ జేబులోంచి తీసి చూసుకున్నాడు. 'ఇది ఇచ్చేసి కొత్త ఫోన్ తెచ్చుకుందాం!' అనుకుని ప్రకటన కింద ఉన్న అడ్రసు వెతుక్కుంటూ వెళ్ళాడు. అక్కడ అద్భుతమైన భవనమైతే ఉంది. కానీ, దుకాణమేదీ లేదు. ఆ భవనం ముందు ఇద్దరు మనుషులు కర్రలు పట్టుకుని ఉన్నారు. వాళ్ళేదో మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు. వాళ్ళని అడిగితే విషయం తెలుస్తుంది కదా అనుకుని వాళ్ళ దగ్గరికి వెళ్ళాడు. ఆ ప్రకటన గురించి అడిగాడు.



"అవును! ఆ ప్రకటన ఇచ్చింది మేమే! జై శ్రీరామ్" అన్నాడొకడు.

"తియ్! నీ పాత ఫోను మాకు ఇచ్చెళ్ళు, పక్కవీధిలో మాదే మొబైల్ షాపుంది. అక్కడ కొత్తది కొను" అని ఆర్డరు వేశాడు మరొకడు.

"నేను కొనుక్కోవడమేమిటీ? పాతది ఇస్తే కొత్తది ఇస్తామన్నారు కదా?" అన్నాడు అమాయక ప్రాణి.

"అలా అని ప్రకటనలో ఉందా." అని మరొకడు గుడ్లురిమి చూశాడు. కర్రపైకెత్తాడు కూడా!

"నీలాగా బాగా చదువుకున్నోళ్ళకు విషయం అర్థం కాదు. పాతది ఇచ్చేసి కొత్త మొబైల్ తీస్కోండి" అని అన్నాం. అందులో తప్పులేదు. వెళ్ళి కొనుక్కోరాదా? ఎవరు వద్దన్నారూ?" అని దబాయించాడు ఒకడు.

"గప్ చిప్‌గా ఇచ్చేసి వెళ్ళు, లేదంటావా తలపగులుతుంది జాగ్రత్త!" అన్నాడు మరొకడు. దేశాన్ని నడుపుతున్న ఇద్దరు గుండాల్లాగానే ఉన్నారే వీళ్ళు - అనుకుని, మరో మార్గం లేక పాత మొబైల్ వారికి ఇచ్చేసి, భయం భయంగా వెనుదిరిగాడు అమాయక ప్రాణి. 'అమ్మబాబోయ్ డబుల్ ఇంజన్ అంటే ఇదా?' అనుకున్న అమాయక ప్రాణికి జ్ఞానోదయమైంది.


> పెళ్ళంటూ చేసుకుంటే ప్రధాని నరేంద్రమోడీనే చేసుకుంటానని ఒక మహిళ నెల రోజులు ఢిల్లీ - జంతర్ మంతర్ వద్ద నిరాహారదీక్ష చేసిందంటే, మనకు ఆశ్చర్యం కలుగుతుంది. ప్రతిరోజూ ధర్నాలతో, నిరసనలతో దద్దరిల్లిపోయే ఢిల్లీ - జంతర్ మంతర్ వద్ద, రాజస్థాన్ - జైపూర్‌కు చెందిన జయంతి (45) అనే మహిళ - నిరాహార దీక్ష చేపట్టింది. అప్పుడు మీడియా అంతా ఆమె చుట్టూ తిరిగింది. తను ప్రధాని నరేంద్రమోడీని వివాహం చేసుకోవాలని అనుకుంటున్నట్టు - ఆమె మీడియాకు చెప్పింది. తనకు ఉన్న ఆస్తులన్నీ అమ్మి రెండు కోట్ల రూపాయల వరకట్నం కూడా ఇస్తానని అంది.

❁❁❁ ❁❁❁ ❁❁❁

హిట్లర్ కాలంలో జర్మనీ ఎంతో వెలిగిపోయింది. ఉదాహరణకు కొన్ని విషయాలు చూద్దాం! ఆయన విశ్వాసాలు చాలా బలమైనవి. ఒక మతమంటే, ఒక వర్గమంటే ఆయనకు గిట్టదు. వారిని శత్రువులుగా చూసేవాడు. హిట్లర్‌ను ఎవరైనా విమర్శిస్తే ఆయన అనుచరగణం తట్టుకునేది కాదు. ఆ కాలంలో ఉన్న మీడియా సంస్థలన్నీ విధిగా ఆయన పాటే పాడాల్సి వచ్చేది. ప్రత్యర్థుల్ని అన్ని రకాలుగా నిర్దాక్షిణ్యంగా తొక్కేసేవాడు. వాళ్ళని దేశద్రోహులని పిలిచేవాడు. దేశ ప్రజల సమస్యలన్నీ కేవలం తను మాత్రమే తీర్చగలనని చెప్పుకునేవాడు. ఆయన ప్రవేశపెట్టిన గొప్ప నినాదం 'గుటే టాగే కొమ్మెన్' - అంటే అచ్ఛేదిన్ - మంచిరోజులొస్తాయని ఆశ కల్పించేవాడు. రేడియోలో ప్రసంగించడానికి తెగ ఉత్సాహపడేవాడు. ప్రసంగించే ముందు ఫ్రెండ్స్ - బ్రదర్స్ అండ్ సిస్టర్స్ - అంటే మిత్రోఁ - భాయియో! అవుర్ బహెనోఁ - అని సంబోధించేవాడు. ఫొటోలు దిగడానికి హిట్లర్ భలేగా ముచ్చటపడేవాడు. అడ్డంగా ఉన్న ఇతర దేశాధినేతల్ని పక్కకు లాగి కెమెరాకు ఫోజులిచ్చేవాడు కాదు లెండి! అబద్ధాల్ని పచ్చి నిజాలన్నట్టు నమ్మించే ప్రయత్నం నిరంతరం చేస్తుండేవాడు. తను మాట్లాడటమే కాని, ఎదుటి వాడు చెపుతున్నదేమిటో అస్సలు వినిపించుకునేవాడు కాదు.

గమనిక: ఇవన్నీ నియంత హిట్లర్‌కు సంబంధించిన విషయాలే. వీటితో ఎవరికైనా, మరెవరైనా గుర్తుకొస్తే, తప్పువారి విజ్ఞతదే, పరిజ్ఞానానిదే అవుతుంది! ఇది కేవలం హిట్లర్ వ్యక్తిత్వ చిత్రణే!

-వ్యాసకర్త: సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త.



వరదలు కావాలి... ఓ గుణపాఠం

ప్రకృతి నుండి ఆశించాలే తప్ప దానిని శాసించ కూడదనేది అక్షర సత్యం. న్యూటన్ శాస్త్రవేత్త చెప్పిన చర్యకి ప్రతిచర్య ఉంటుందనే సూత్రం పర్యావరణానికి కూడా వర్తిస్తుందేమో అన్న సందేహం నిన్నటి ఉత్తర భారత రాష్ట్రాల్లో భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల విలయాన్ని చూశాక కలుగకమానదు. విపత్తులు రావడానికి మానవుడు ఆవరణానికి చేస్తున్న ద్రోహమే అని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. ఈ నెల 9 నుండి హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్‌లలో కురుస్తున్న భారీవర్షాల కారణంగా నదులు పొంగి పొర్లుతున్నాయి. వరదలతో పాటుగా అక్కడక్కడ కొండచరియలు విరిగిపడడం వలన ఉత్తరాది రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. ఈ రాష్ట్రాలలో భారీ వర్షానికి కారణం రుతుపవనాలు, వీటికి తోడైన పశ్చిమ దిశ గాలులని భారత వాతావరణశాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ గాలులనేవి మధ్యధరా సముద్రంలో ఉద్భవించి మధ్య ఆసియా తూర్పు ప్రాంతం వైపు కదిలే అల్పపీడనం. దీని కారణాన ఉత్తర భారతదేశ వాతావరణంలో మార్పులు వస్తాయి. జూలైలో దేశం మొత్తం మీద కంటే 30శాతం ఎక్కువ, వాయువ్యంలో సాధారణం కంటే 52శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. హిమాచలప్రదేశ్‌లో సాధారణ వర్షపాతం 8మిల్లీ మీటర్లు, కానీ ఈ ఆదివారం 103.4మిల్లీ మీటర్ల వర్షం పడింది. అదే రోజు రాత్రి ఎనిమిదిన్నర వరకు 36గంటల వ్యవధిలో ఢిల్లీలో రికార్డ్ స్థాయిలో 260మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నెల మొత్తంగా 195.8మిల్లీ మీటర్ల వర్షం కురియాల్సి ఉండగా రోజున్నరలోనే 30శాతం ఎక్కువ కురిసింది. ఈ 40ఏండ్లలో జులై నెలలో ఒకేరోజు అత్యధిక వర్షం నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. 1958 తరువాత ఈ నెలలోనే జరగడం ఇది మూడోసారి. హిమాచల్‌ప్రదేశ్‌లో ఈసారి సగటు వర్షపాతం కంటే 10 రెట్లు ఎక్కువ కురిసింది.

గత యాభైఏండ్లలో తమ రాష్ట్రం ఇంత భారీ వర్షాలు చూడలేదని సాక్షాత్తూ హిమాచల్‌ప్రదేశ్ ముఖ్య మంత్రి చెప్పడం అక్కడి ఘోర పరిస్థితికి నిలువుటద్దం. ఈ రాష్ట్రంలో చాలా వంతెనలు తెగిపడ్డాయి. కార్లు, జీపులు, లారీలు వరదలో కొట్టుకుపోయాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని భుంతర్ వ్యాలీ వంతెన బియాస్‌నది వరదధాటికి కొట్టుకు పోయింది. ఎన్నో భవనాలు నేలమట్టమయ్యాయి. జల విద్యుత్ కేంద్రాలు మూతపడ్డ కారణంగా కొన్ని గ్రామాలు చీకట్లో కొట్టుమిట్టాడు తున్నాయి. చాలా గ్రామాల ప్రజలకు తాగునీరు, ఆహారం లేదు. అత్యవసర రోగులకు వైద్య సదుపాయం లేదు. పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి, వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. కోట్ల రూపాయల విలువైన ఆస్తి నష్టం జరిగింది. ఉత్తరాఖండ్‌లోనూ అదే పరిస్థితి. జుమ్మగడ్ నదిపై వంతెన కూలిపోవడం వలన చాలా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గులార్ వద్ద కొండచరియలు విరిగిపడి గంగానదిలో జీపు పడి అందులో ప్రయాణిస్తున్న వారిలో ముగ్గురు చనిపోయారు. పోంచ్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఆర్మీ జవానులు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. ఎంతో మంది వరదల్లో చిక్కుకున్నారు. జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటంతో ఎంతో మంది అమర్నాథ్ యాత్రికులు మార్గమధ్యంలో చిక్కుకున్నారు. ఢిల్లీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. యమునా, బియాస్ నదులతో చాలా నదులు పొంగిపొర్లు తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు వీధుల నుండి నీటిని పారదోలేందుకు అనేక ప్రాంతాల్లో పంపులను ఉపయోగించారు, ప్రజలు మోకాళ్లలోతు నీటిలో కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులిచ్చారు.

మన దేశ భూభాగంలో సుమారు 30శాతం వరదలకు గురవుతుంది. దేశంలో వరద ముప్పున్న 50మిలియన్ హెక్టార్ల భూమిలో 24.9శాతం ఉత్తరప్రదేశ్, 15శాతం బీహార్ రాష్ట్రాల్లోనే ఉంది. గంగా, బ్రహ్మపుత్ర, సింధు, ద్వీపకల్ప నదీ పరివాహక ప్రాంతాలలో ఎక్కువ వరదలొస్తాయి. ఈ వరదల వలన ప్రతీ ఏటా సుమారు 1464 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు 86,288 పశువులు మరణిస్తున్నాయి. అయితే ఈ వరదలు రావడానికి కారణం వాతావరణ మార్పులు, అటవీ నిర్మూలన. పట్టణీకరణలో భాగంగా లోతట్టు పంటభూములను నివాస స్థలాలుగా మార్చడం, మైనింగ్ మొదలగు మానవ కార్యకలాపాలు ముఖ్య భూమికను పోషిస్తాయి. ఇంకా రోడ్లు, కరకట్టలు, రైల్వే మార్గాలు, కాలువలు మొదలైనవి. నదుల స్వేచ్ఛా ప్రవాహాన్ని అడ్డుకోవడం వరదలకు కారణమవుతున్నాయి. ప్రకృతి విపత్తులను అడ్డుకోవడం మానవతరమా? అనుకోవడం కంటే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే అవాంతరాలను అరికట్టే అవకాశముందని నిపుణుల సూచన. ప్రధానంగా పర్యావరణ కాలుష్యం లేకుండా చూడటం, అడవులను కాపాడుకోవడం. పట్టణాల్లో వర్షం నీరు సాఫీగా పోయేటట్లు ప్రణాళికలు రూపొందించడం, ముందస్తు ప్రణాళికల సిద్ధం చేసుకోవడం, పర్యావరణానికి హానికలగకుండా చూడటం ద్వారా వరద ముప్పును అడ్డుకోవచ్చు.

- డి.జె మోహనరావు, 9440485824

జీఎస్టీ ప్రస్థానంలో సామాన్యులే సమిధలు



జి. కిషోర్‌కుమార్

దేశ పరోక్ష పన్నుల చారిత్రాత్మక గమనంలో అతిపెద్ద పన్నుల సంస్కరణగా రూపొందించి 'ఒకే దేశం-ఒకే పన్ను' నినాదంతో కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చినదే 'గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్' (జీఎస్టీ). ఈ విధాన రూపకల్పన ప్రస్థానం 2023 జూన్‌కు ఆరేండ్ల కాలాన్ని, జులై 11వ తేదీతో 50 జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలను పూర్తిచేసు కుంది. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖామంత్రి "జీఎస్టీ కౌన్సిల్ - ప్రయాణం దిశలో 50 అడుగులు" అనే లఘు చిత్రాన్ని విడుదల చేశారు. వినడానికి ఎంతో వినసొంపుగా అనిపించినప్పటికీ దీని ప్రవేశిక మొదలు నుంచి నేటివరకు కూడా జీఎస్టీ మొత్తంలో సామాన్యులే సమిధలని చెప్పక తప్పదు. 122వ రాజ్యాంగ సవరణ బిల్లు (101వ సవరణ చట్టం) ద్వారా 2016లో జీఎస్టీ చట్టాన్ని ఆమోదించి, అమలుకు అంకురార్పణ చేశారు. రాష్ట్రంలో ఏదైనా వస్తువుల సరఫరా లేదా సేవలు పొందినప్పుడు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించేందుకు నిర్దేశించిన సెంట్రల్ జీఎస్టీ (సీజీఎస్టీ), రాష్ట్రంలో ఏదైనా వస్తువులు సరఫరా చేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్ళే పన్నుకు సంబంధించిన రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ), అంతర్రాష్ట్ర వ్యాపారం లేదా వాణిజ్యంలో భాగంగా వస్తువులు, సేవల సరఫరాపై విధించే సమగ్ర వస్తుసేవల పన్ను (ఐజీఎస్టీ)గా, జీఎస్టీ విధాన ప్రక్రియను వర్గీకరించారు. ఈ విధాన ప్రక్రియలో ఇప్పటివరకు 60 వేల రిజిస్ట్రేషన్లు నకిలీవిగా భావించి 43వేల రిజిస్ట్రేషన్ల ప్రాంతాలలో సోదాలు జరిపి 11,140 నకిలీవిగా తేల్చారు.

ఇటీవల జరిగిన 50వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఆన్‌లైన్ గేమింగ్ ముఖవిలువలో 28శాతం టాక్స్ విధింపునకు నిర్ణయం తీసుకుంది. హార్స్‌రేసింగ్, క్యాసినోలకు కూడా ఈ రేటు వర్తించనుంది. క్యాన్సర్ సంబంధిత ఔషధాలు, అరుదైన వ్యాధులకు వినియోగించే కొన్ని మందులు, ప్రత్యేక వైద్యపరిస్థితులలో అవసరమయ్యే కొన్ని ఆహార ఉత్పత్తులను జీఎస్టీ నుంచి మినహాయిస్తూ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగ్గ పరిణామం. ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే.

మరోవైపు జీఎస్టీ వల్ల పెద్ద ఎత్తున నష్టపోయింది బడుగు, బలహీన వర్గాల ప్రజలు. జీఎస్టీ రూపకల్పనతో ధరలు తగ్గేందుకు వీలు కలిగి పేద రాష్ట్రాలు లాభపడతాయని, సులభమైన, సమ్మిళిత పన్నురేట్లతో ఏకరూపత, మెరుగైన పోటీతత్వం, సులభ నిర్వాహణా సౌలభ్యం, అధిక రాబడి సామర్థ్యం, మొత్తం పన్ను రాబడి నుంచి ఉపశమనం వంటి ప్రయోజనాలు చేకూరతాయని ఉద్దేశించిన లక్ష్యం సాకారం కాలేదు. వివిధ రకాల వస్తు సేవలను 1శాతం, 5, 12, 18, 28 శాతం జీఎస్టీ పన్ను శ్లాబుల పరిధిలోకి వచ్చేలా చూసింది. అయితే అది సామాన్యుడి ఆదాయమే ప్రాతిపదికగా పన్నుల పరిధి విస్తృతమవున్న నేపథ్యంలో పన్నుల వ్యవస్థ అసమానతలకు జీఎస్టీ ప్రక్రియ పరిష్కారం చూపలేదు. జీఎస్టీ అమలు ప్రారంభం నుంచి 50వ కౌన్సిల్ సమావేశం వరకు సుమారు 1500 నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొంటున్నప్పటికీ వీటిలో సామాన్యుడికి స్వాంతన చేకూర్చినవి అతి తక్కువ. కానీ ప్రభుత్వానికి ఉపయోగపడింది ఎక్కువే. ఈ ఆరేండ్ల జీఎస్టీ అమలు ప్రస్థానంలో, దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం పన్ను ఆదాయంలో సగానికి పైగా జీఎస్టీ ద్వారానే సమకూరింది. తాజాగా ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.18.10లక్షల కోట్లు మేరకు జీఎస్టీ రూపంలో దేశ ఆర్థిక వ్యవస్థ పన్ను ఆదాయాన్ని ఆర్జించింది. అశేష ప్రజానీకం వినియోగించే అత్యవసర, నిత్యావసర వస్తుసేవలపై జీఎస్టీ భారాన్ని మినహాయిం చాలనే డిమాండ్స్ ఉన్నా వాటిని కేంద్రం పట్టించుకోవడం



లేదు. ధరల నియంత్రణ యంత్రాంగంపై మార్కెట్ శక్తులు ఆధిపత్యం చెలాయిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆకాశాన్నంటుతున్న నిత్యావసర, అత్యవసర వస్తుసేవల శ్లాబురేట్లను హేతుబద్ధీకరించి, ఉపశమనం కలిగించటం అత్యంత ఆవశ్యకం.

గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ నెట్‌వర్క్‌ను, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ పరిధిలోనికి తీసుకువస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిర్ణయంతో జీఎస్టీ నెట్‌వర్క్ కూడా ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్ఐయూ)లతో సమాచారాన్ని పంచుకోవాల్సిన సంస్థల జాబితాలోకి చేరింది. దీని ప్రకారం ఎవరైనా జీఎస్టీ మదింపుదారులు అనుమానాస్పద విదేశీ కరెన్సీ లావాదేవీలు చేసినట్లయితే వారి వివరాలను సదరు సంస్థలు జీఎస్టీ నెట్‌వర్క్‌కు షేర్ చేయడం జరుగుతుంది. వీటితో పాటు వివిధ నియంత్రణా సంస్థలు కూడా సమాచారాన్ని జీఎస్టీ నెట్‌వర్క్‌తో పంచుకోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంపట్ల ప్రతిపక్ష ప్రభుత్వాలు ఉన్న వివిధ రాష్ట్రాలు ఆందోళనను వెలిబుచ్చాయి. 50వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో సినిమా హాళ్ళలో అందించే తినుబండారాలపై, వండని, వేగించని తినుబండారాలపై, ఫిష్ సోలుబుల్ పేస్ట్‌పై, ఎల్‌డీ స్లాగ్‌పై జీఎస్టీని 18శాతం నుంచి 5కు, నూలుపై 12శాతం నుంచి ఐదుకు తగ్గించారు. ప్రయివేటు కంపెనీలు అందించే ఉపగ్రహ ప్రయోగసేవలను జీఎస్టీ నుంచి మినహాయించారు. ఎస్‌యువిల నిర్వచనంలో నాలుగు ప్రమాణాలుగా మార్పులను ప్రతిపాదించారు. పన్ను రిటర్న్ దాఖలులో గందరగోళ, అనిశ్చితి పరిస్థితులను సరిదిద్ది, జీఎస్టీ వ్యవస్థను సరళీకరించి పన్ను పరిధిని విస్తృత పరిచే దిశగా, వ్యవస్థాగత సంస్కరణలలో భాగంగా ఫిజికల్ వెరిఫికేషన్, బయోమెట్రిక్, జియోట్యాగింగ్, ఎలక్ట్రానిక్ వేబిల్స్, బ్యాంక్ అకౌంట్‌లకు సంబంధించి ఎలక్ట్రానిక్ డేటాను, కృత్రిమ మేధను వినియోగించటం, జీఎస్టీ ఆడిట్ వంటి విధానాలకు రూపకల్పన జరుగుతోంది. జీఎస్‌టీఆర్-9, జీఎస్‌టీఆర్-9సి వంటి అంశాలలో గత ఆర్థిక సంవత్సరంలో కల్పించిన రాయితీలను ఈ ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగిస్తామన్నారు.

సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ సుంకం, సేవా పన్ను, అదనపు కస్టమ్స్ డ్యూటీ, రాష్ట్రాలు విధించే విలువ ఆధారిత పన్ను, అమ్మకపు పన్ను, వినోదపు పన్ను, విలాస పన్ను, ఆక్ట్రాయ్ పన్ను, ప్రవేశ పన్ను, కొనుగోలు, ప్రకటనల పన్ను వంటి 17రకాల పెద్ద పన్నులను, 13రకాల సెస్‌లను విలీనం చేసి జీఎస్టీని అమలులోకి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల రెవెన్యూ షేరింగ్ ఫార్ములాకు మార్పులు చేయాలని వివిధ రాష్ట్రాల నుంచి డిమాండ్ కొనసాగుతోంది. జీఎస్టీ పాలనా కాలంలో అతికొద్ది రాష్ట్రాలు మాత్రమే వృద్ధిరేటును సాధించాయి. రాష్ట్రాల అధికారాలకు, హక్కులకు తీవ్ర భంగం వాటిల్లుతోందనే భావన, రాజ్యాంగం కల్పించిన సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా జీఎస్టీ పయనిస్తోందనే విమర్శలతోపాటు, ఆరు సంవత్సరాల గమనంలో అనేక సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయి. 'ఒకే దేశం-ఒకే పన్ను' నినాదంతో రూపొందిన జీఎస్టీ విధానం, పెట్రోల్, డీజిల్ వంటి అధిక పన్ను భారాల వస్తూత్పత్తులను సమ్మిళితం చేసుకోకపోవడంపై వివాదం కొనసాగు తూనే ఉన్నది. ఆరోగ్య సంరక్షణ, ఆతిథ్యం, విద్యుత్, ఇన్సూరెన్స్ వంటి వివిధ కీలక రంగాలను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించటం, శ్లాబులను హేతుబద్ధీకరించటం తక్షణ అవసరం.

> జీఎస్టీ రూపకల్పనతో ధరలు తగ్గేందుకు వీలు కలిగి పేద రాష్ట్రాలు లాభపడతాయని, సులభమైన, సమ్మిళిత పన్నురేట్లతో ఏకరూపత, మెరుగైన పోటీతత్వం, సులభ నిర్వాహణా సౌలభ్యం, అధిక రాబడి సామర్థ్యం, మొత్తం పన్ను రాబడి నుంచి ఉపశమనం వంటి ప్రయోజనాలు చేకూరతాయని ఉద్దేశించిన లక్ష్యం సాకారం కాలేదు. వివిధ రకాల వస్తు సేవలను 1శాతం, 5, 12, 18, 28 శాతం జీఎస్టీ పన్ను శ్లాబుల పరిధిలోకి వచ్చేలా చూసింది. అయితే అది సామాన్యుడి ఆదాయమే ప్రాతిపదికగా పన్నుల పరిధి విస్తృతమవున్న నేపథ్యంలో పన్నుల వ్యవస్థ అసమానతలకు జీఎస్టీ ప్రక్రియ పరిష్కారం చూపలేదు.

సెల్: 9440905501

కస్టమ్ మిల్లింగ్ ఇవ్వాలి : కరీంనగర్ కలెక్టర్ ఆర్వీ కర్ణన్

81 రైస్ మిల్లర్లకు నోటీసులు



మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్వీ కర్ణన్

నవతెలంగాణ-కరీంనగర్ : 2022-23 ఖరీఫ్ ధాన్యం దిగుమతి చేసుకొని కస్టమ్ మిల్లింగ్ ఇవ్వాలని లేకుంటే చర్యలు తప్పవని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్వీ.కర్ణన్ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ధాన్యం దిగుమతి, సీఎంఆర్ చెల్లింపులపై రైస్ మిల్లర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఖరీఫ్ 2022-23 ధాన్యం దిగుమతి చేసుకొని కష్టమ్ మిల్లింగ్ ఇవ్వాలని రా రైస్ మిల్లర్లను ఆదేశించారు. ఇప్పటి వరకు కస్టం మిల్లింగ్ బియ్యం ఇవ్వని 81 రా రైస్ మిల్లులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వారం లోపల ఎలాంటి ప్రగతి కనిపించని మిల్లులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్‌సీఐలో బియ్యం దిగుమతికై గోదాములను కేటాయించి ఎలాంటి సమస్యలు రాకుండా దిగుమతులు వేగంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్‌లాల్, శిక్షణ సంయుక్త కలెక్టర్ నవీన్ నికోలస్, జిల్లా పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మిల్లర్లు పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

పాతపెన్షన్ పునరుద్ధరణ ఐక్యవేదిక రాష్ట్ర బాధ్యులు కటకం రమేష్



నవతెలంగాణ - కరీంనగర్

కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్దరించాలని పాత పెన్సన్ పునరుద్ధరణ ఐక్యవేదిక రాష్ట్ర బాధ్యులు కటకం రమేష్ డిమాండ్ చేశారు. సదరు ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా శాఖ సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో గురువారం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ ఉపాధ్యక్షుడు రామ్మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు. నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు లాభదాయకంగా ఉంటుందని నమ్మబలికి ఆర్డినెన్స్ రూపేనా కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిందని తెలిపారు. ఇది ఉద్యోగికి జీవిత భద్రతను లేకుండా చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని మరింతగా విస్తృత పరుస్తూ ఎల్ఐసి జీఐసిలో కూడా వర్తింపజేసి భవిష్యత్తులో ఇప్పుడున్న ఓపిస్ వారికి కూడా పెన్షన్ లభిస్తుందా? లేదా? అనే ఒక అయోమయ వాతావరణం లోనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులను నెట్టివేస్తున్నాయని అన్నారు. పెన్షన్ ఉద్యోగుల హక్కుగా భావిస్తున్న తాము ఎన్నికల సంవత్సరం మరింత ఉధృతమైన ఉద్యమాలు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ సాధించలేమన్న రీతిలో పెద్ద ఎత్తున కలిసి ఉద్యమించాలని ఈ ఐక్యవేదిక ఏర్పాటు చేసినట్లు వారు చెప్పారు. జిల్లాల సమావేశాల ద్వారా ఉద్యోగులను ఏకీకతం చేసి ఈ నెల 23న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఎస్ వ్యతిరేక సదస్సు, ఢిల్లీలో ఆగస్టు 10న ధర్నాకు ఐక్యవేదిక నిర్ణయించిందని తెలిపారు. కరీంనగర్ జిల్లా నుండి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు అనంతరం సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో ఎల్ఐసి ఉద్యోగుల సంఘం బాధ్యులు రవీంద్రనాథ్, ఆర్.వి.రమణ, వామన్‌రావు, సూర్యకళ, బసవేశ్వర్, బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకుడు దామోదర్, బీఎస్ఎన్ఎల్ నాయకులు సత్యం, ప్రసాద్, టీపీటీఎఫ్ నాయకుడు దామోదర్‌రెడ్డి, పోస్టల్ ఉద్యోగుల బాధ్యుడు రామచందర్, డీటీఎఫ్ బాధ్యుడు తిరుపతి, టీఆర్‌టీఎఫ్ బాధ్యులు విద్యాసాగర్, అశోక్ రావు, యూటీఎఫ్ బాధ్యుడు కుమార్ పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన జర్నలిస్టుల దీక్ష

సీపీఐ(ఎం), బీజేపీ సంఘీభావం



సంఘీభావం తెలుపుతున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ - జమ్మికుంట

న్యాయమైన హక్కుల కోసం జమ్మికుంట పట్టణంలో జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం రెండవ రోజు కొనసాగాయి. ఈ దీక్షలో సీపీఐ(ఎం), బీజేపీ నాయకులు పాల్గొని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన మీడియా మిత్రులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి జర్నలిస్టుల పట్ల నిరంకుశ వైఖరితో వ్యవహరించడం ఆయన పతనానికి ఆయనే పునాది వేసుకుంటున్నాడని విమర్శించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేసే జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పథకాలు తెచ్చి సంక్షేమానికి కృషిచేస్తానని సీఎం కేసీఆర్ మాటలు చెప్పి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు న్యాయమైన హక్కుల కోసం పోరాడుతూ ఉంటే ఇప్పటివరకు అధికార పార్టీకి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా వారి సమస్యలను వినడానికి రాకుండా ముఖం చాటేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు దోచుకోవడానికి వందల ఎకరాలు అందుబాటులో ఉంటుంది కానీ జర్నలిస్టులకు ఇవ్వడానికి సెంటు జాగా కూడా లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు నివేశన స్థలాలను కేటాయించి శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కులను సాధించుకునే వరకు వారితో కలిసి తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై పోరాడుతామని హెచ్చరించారు. ఆయనవెంట సీపీఐ(ఎం) నాయకులు కొప్పుల శంకర్, రాములు ఉన్నారు. అలాగే బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఎగ్గని చందు, మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాలేశ్వరం సాల్మన్, వడ్డేపల్లి శ్రీనివాస్ దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు పంతాటి రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరకిల్ల భానుచందర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నేదురు సమ్మయ్య, సౌడమల్ల యోహాన్, ఉపాధ్యక్షులు వాలిరెడ్డి శ్రీనివాస్, ఖాజా ఖాన్, నాయకులు దయ్యాల సుధాకర్, నీల నాగరాజు, దొడ్డే రాజేందర్ ప్రసాద్, అంబాల శ్రీరామ్, రామంచ రాజేందర్, ఎంఏ.రషీద్, ఏబూసి సంపత్, కొక్కుల శ్రీరాములు, కందుకూరి రాజు, తోడేటి ఎల్లా స్వామి, సతీష్, రవికృష్ణ, ఎండీ.రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మండల సమావేశం గురువారం చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనాన్ని అమలు చేయాలని అన్నారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలన్నారు. కళాశాల ముందు సరిపడ భూమి ఉందని, దానిని క్రీడా స్థలంగా రూపుదిద్దితే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉంటుందన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల నుండి చొప్పదండి వచ్చి చదువుకునే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల సమయానికి కళాశాలకు రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామం నుండి ఎనిమిది గంటలకు వచ్చే బస్సు 10 గంటలకు రావడం వల్ల విద్యార్థులు సమయానికి కళాశాలకు చేరుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమయానికి ఆర్టీసీ బస్సు వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీని నియమించారు. మండల అధ్యక్షుడిగా శివసాయిచంద్, కార్యదర్శిగా చందు, ఉపాధ్యక్షులుగా శివ చరణ్, శశికుమార్, అక్షితతో పాటు 11 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రత్నం, సురేష్, సందేశ్, పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ - తిమ్మాపూర్ : కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ 8వ డివిజన్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రంలో 2023 - 24 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం ఇంటర్మీడియట్ సిలబస్‌తో పాటు జేఈఈ, ఐఐటి, ఎన్ఈఈటీ శిక్షణ ఇచ్చేందుకు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు కావలెను అని ప్రిన్సిపాల్ దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఒరిజినల్ విద్య సంబంధిత ధ్రువీకరణ పత్రములతో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కేంద్రం, అలుగునూర్‌లో ఈ నెల 15న ఉదయం 10గంటలకు హాజరు కావాలని సూచించారు. ఇంటర్వ్యూలు, డెమో ద్వారా అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం 9440347270 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని చెప్పారు.

ఏడాదిలోగా రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తిచేస్తాం

- భవిష్యత్ తరాల అవసరలకు ఆర్వోబి నిర్మాణం
- రూ.154.74 కోట్ల వ్యయంతో 750 మీటర్ల పొడవు, 21 మీటర్ల వెడల్పుతో వంతెన
- రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



పనులు ప్రారంభిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్

భవిష్యత్ తరాలను దష్టిలో పెట్టుకుని జిల్లాలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) నిర్మాణ ంపనులను చేపడుతున్నట్లు రాష్ట్ర బీసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమాలకర్ అన్నారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్ట పల్లి వద్ద రూ.154.74 కోట్లతో నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) నిర్మాణ పనులనుకు రాష్ట్ర బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడారు. రాబోయే 30 నుంచి 40 ఏండ్ల వరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా దూరదష్టితో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబి) నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో రైల్వే ట్రాక్ ఉంటే కచ్చితంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి ఉండాలని, అందుకు అనుగునంగా 750 మీటర్ల పొడవు, 21 మీటర్ల వెడల్పుతో ఆర్వోబిని నిర్మించడానికి శ్రీకారం చుట్టామన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి కావాలసిన సర్వీస్ రోడ్ల నిర్మాణం, స్థలం సేకరణ, ఇతర వసతులను కల్పించి ఏడాదిలోగా నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. బ్రిడ్జి నిర్మాణంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా సర్వే పనులను చేపడుతామని, పనులు సకాలంలో పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఆర్వోబి నిర్మాణాన్ని 4 వరుసల మార్గంగా తీర్చిదిద్దుతామని, పెద్దపల్లి నుండి నిజామాబాద్ వరకు కనెక్టివిటీ రావడంతో, ఈ లైన్లో రైళ్ల రాకపోకలు పెరిగాయని అన్నారు. ప్రధానంగా గూడ్స్ రైళ్ళు ఈ లైన్ గుండా వెళ్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తయాని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, చొప్పదండి, మానకొండూర్ ఎమ్మెల్యేలు సుంకె రవి శంకర్, రసమయి బాలకిషన్, మేయర్ సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి - హరి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, సుడా చైర్మన్ జి.వి. రామకష్ణారావు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి



జమ్మికుంట : మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - జమ్మికుంట

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయం ముందు ఎనిమిది రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె దీక్షలో గురువారం ఆయన పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని అన్నారు. పిఆర్‌సిలో నిర్ణయించిన మినిమం బేసిక్ 19వేల రూపాయలు వేతనంగా చెల్లించాలని, ఆలోపు స్వీపర్లకు జీవో నెంబర్ 60 ప్రకారం 15,600, ఎలక్ట్రీషన్, పంపు ఆపరేటర్, కారోబర్, బిల్లు కలెక్టర్, డ్రైవర్లకు 19,500 రూపాయలు నిర్ణయించి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకుడు రాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రవీందర్, మండల అధ్యక్షుడు పెరుగు అశోక్, అనిత, మానస, అలీమా, రాము, సతీష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ : మాట్లాడుతున్న సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం

నవతెలంగాణ-కరీంనగర్

గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని 8 రోజులుగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా కరీంనగర్ రూరల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేస్తున్న నిరాహార దీక్షలకు సీపీఐ(ఎం) నగర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా గుడికందుల సత్యం మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాల జీవో ప్రకారం రూ.19500లు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల ముందు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఎత్తివేసి, అందరిని రెగ్యులర్ చేస్తామన్న కేసీఆర్ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ పేరు మీద చీపురు పట్టుకొని ఫోటోలకు ఫోజులిస్తున్నారే గానీ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవార్డులు వచ్చినప్పుడు శాలువాలు కప్పి, ఫోటోలు దిగడం కాదని కార్మికుల పొట్ట నింపే విధంగా కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమానం వేతనాలు ఇచ్చి కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి, పుల్లెల మల్లయ్య, కొంపల్లి సాగర్, గ్రామ పంచాయతీ కార్మిక సంఘం కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల నాయకులు ఎడల సంపత్, వడ్లూరు లక్ష్మీనారాయణ, అంజిరెడ్డి, కాశిపాక శంకర్, రాజు, మహేష్, శేఖర్, సాయి, లక్ష్మీ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట : కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

నవతెలంగాణ - ఇల్లందకుంట

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె గురువారం ఎనిమిదోరోజు కొనసాగాయి. ప్రభుత్వం స్పందించకపోవడంతో మండలంలోని సమ్మె దీక్షలో కార్మికులు కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మల్లయ్య, సంపత్, రాజు, రాజేందర్, సాంబయ్య మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మానకొండూర్

గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని.. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని 8రోజులుగా రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు చేస్తున్న దీక్షా శిబిరాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, సీపీఐ(ఎం) మానకొండూర్ జోన్ కార్యదర్శి సుంకరి సంపత్ గురువారం సందర్శించి కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, డిసిసి కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, కాంగ్రెస్ యువజన నాయకులు గట్టు శ్రీధర్ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.



మానకొండూర్ : మాట్లాడుతున్న రాయికంటి శ్రీనివాస్, సుంకరి సంపత్

విద్యార్థి దశలోనే ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్



నవతెలంగాణ - తిమ్మాపూర్ : విద్యార్థి దశలోనే ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలని.. మంత్రాలు, చేతబడి, దెయ్యాలు బూటకమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ అన్నారు. చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎడబోయిన రవీందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం 'మూఢనమ్మకాలు నిర్మూలన' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మూఢనమ్మకాలు వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా దోపిడీ చేస్తున్నారని అన్నారు. సైన్స్ మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రింగు తీసి ఇవ్వడం, లాంటి అనేక ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.

నూతన నియామకం



నవతెలంగాణ - తిమ్మాపూర్ : యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా తిమ్మాపూర్ మండలం అల్గునూరు గ్రామానికి చెందిన తొర్తి అరవింద్‌ని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పడాల రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా తొర్తి అరవింద్ మాట్లాడుతూ.. గతంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బీసీసెల్ జిల్లా కార్యదర్శిగా, యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పనిచేశానని తెలిపారు. తనపై నమ్మకంతో నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డికి, జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - హుజురాబాద్

పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గందె రాధిక, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు మారేపల్లి సుశీల, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, పాలకిషన్, బర్మావతి యాదగిరి, ముక్క రమేష్, నాయకులు తాళ్లపల్లి కుమారస్వామి, తాళ్లపెల్లి రమేష్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, ఉప్పు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గన్నేరువరం

మండల కేంద్రం, గునుకుల కొండాపూర్ సబ్‌స్టేషన్‌ల వద్ద ఆర్‌బిఎస్ జిల్లా కోఆర్డినేటర్ గుడెల్లి తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను చెట్టుకు ఉరేసి నిరసన తెలిపారు. అనంతరం పాడే కట్టి దహనం చేశారు. కార్యక్రమంలో మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కుసుంబ నవీన, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధగోని మల్లేశం, ఉపసర్పంచ్ బూర వెంకటేశ్వర్లు, నాయకులు న్యాత సుధాకర్, మీసాల ప్రభాకర్, నక్క దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - తిమ్మాపూర్

రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం నుస్తులాపూర్ గ్రామంలోని సబ్‌స్టేషన్ ముందు రైతులు, నాయకులు కలిసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు తాజోద్దీన్, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ ఎలుక ఆంజనేయులు, నుస్తులాపూర్ సహకార సంఘం చైర్మెన్ గుజ్జుల రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ కవ్వంపల్లి పద్మ, పారుతుంది జలపతి, అజయ్, దుర్గం అశోక్, ఖమ్మం కృష్ణ, తిరుపతి, దుర్గం శ్రీనివాస్, నార్ల అశోక్, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, పెట్టెం రమేష్, సంపత్ పాల్గొన్నారు.



మానకొండూర్ : నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే, సుడా చైర్మెన్



గన్నేరువరం : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - మానకొండూర్

ఎమ్మెల్యే రసమయి నేతృత్వంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వ్యవసాయంపై రేవంత్‌రెడ్డికి అవగాహనలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుడా చైర్మెన్ జీవి.రామకృష్ణారావు మాట్లాడుతూ ఊసరవెల్లి లా పార్టీలు మారుస్తూ రైతులపై అర్థరహిత వాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. ఉచిత విద్యుత్‌పై తప్పుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు, ఆర్బిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యారంగంలో ఏపీకి ఒక్క అవార్డు వచ్చిందా?

ఏపీ మంత్రి బొత్స వ్యాఖ్యలను ఖండిస్తూ మంత్రి గంగుల ఫైర్

విద్యావ్యవస్థలో తెలంగాణ సర్కారు కేరళను మించిపోయింది..

కేంద్రమే తమ ప్రభుత్వ విద్యావిధానాన్ని మెచ్చుకుందంటూ వివరణ



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

విద్యావిధానంలో తెలంగాణ ప్రభుత్వం కేరళ రాష్ట్రాన్ని మించిపోయిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకులాల సంఖ్య పెంచి పేదలకు ఉచిత విద్య అందిస్తున్నామని, అలాంటిది ఇక్కడ విద్య సరిగా లేదంటూ పక్కరాష్ట్ర అధికారపార్టీ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల ఖండించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ అసలు ఆంధ్రప్రదేశ్ ఇప్పుడున్న తెలంగాణతో ఏ అంశంలోనూ పోటీ పడలేదని అన్నారు. ఇప్పుడు స్వరాష్ట్రంలో అద్భుత ప్రగతిని సాధిస్తున్న ఇక్కడి సర్కారుపై ఆంధ్రా నాయకులు విషం చిమ్ముతున్నారని అన్నారు. అప్పటి కాంగ్రెస్ నాయకులే ఇప్పటి వైఎస్సార్ సిపి మంత్రులని అన్నారు. కేంద్ర ప్రభుత్వమే తెలంగాణలో విద్యా విధానం బాగుందని మెచ్చుకున్న విషయం తెలియదా అంటూ ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో 298 గురుకులాలు మాత్రమే ఉండేవని, స్వరాష్ట్రం లో ఇప్పుడు 1009 గురుకులాలు ఏర్పాటు చేసి 67,500 మంది విద్యార్థులకు ఒక్కొక్కరిపై ఏటా రూ.లక్ష ఖర్చు చేస్తున్న ఘతన తెలంగాణ ప్రభుత్వానిది అని అన్నారు. ఇప్పుడు ఏపీలో కేవలం 308 గురుకులాలు మాత్రమే ఉండగా 25వేల మంది పిల్లలు మాత్రమే చదువుతున్నారని అన్నారు. ఈ లెక్కలు తెలియకుండా అడ్డదిడ్డంగా తమ ప్రభుత్వంపై విషం చిమ్మిన బొత్స సత్యనారాయణ తలకాయ ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ - హుజురాబాద్ : బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని డాక్టర్ స్వరూప రాణి హాస్పిటల్ ఆవరణంలో వివిధ గ్రామాల మహిళలకు క్యాన్సర్, షుగర్, బీపీ రోగాలపట్ల అవగాహన కల్పించారు. జమ్మికుంట సురక్ష హాస్పిటల్ డాక్టర్ కన్నబోయిన తిరుపతి మాట్లాడారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయా వ్యాధుల లక్షణాలు వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్, వెంకట్రావుపల్లి గ్రామ సర్పంచ్ కన్నబోయిన తిరుమల, వేముల పుష్పలత, బాలవికాస ప్రాజెక్టు కోఆర్డినేటర్ జ్యోతి, సెంటర్ మేనేజ్మెంట్ ఖాజాబీ, కోఆర్డినేటర్స్ లీలావతి, మమత, రజిత పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ - వీణవంక : వీణవంక మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి గురువారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడాన్ని ఖండించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండీ.సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి రాజిరెడ్డి, జున్నుతుల మధుకర్‌రెడ్డి, అడిగొప్పుల సంపత్, పర్లపల్లి ప్రసాద్, చింతల హరీష్‌రెడ్డి, తాళ్లపల్లి తిరుమలేష్, గుండేటి మహేష్, బుర్తుల దయాకర్, అజేయ్ పాల్గొన్నారు.

నులిపురుగు నివారణపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ - ఇల్లందకుంట : నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో రైతు వేదికలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయులు, జూనియర్ కాలేజీల లెక్చరర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పుట్టిన శిశువు నుండి 19సంవత్సరాల పిల్లలందరికి నులుపురుగు నివారణ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ఈ నెల 20న నిర్వహించే నులుపురుగు నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డాక్టర్ ఏ.అనిల్‌కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వి.శ్యామల, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ అనిత, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలి

నవతెలంగాణ- వీణవంక : మండలంలోని పలు పాఠశాలల్లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మ్యాకమల్ల శ్రీనివాస్, కనకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును చేపట్టారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పి.ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అక్టోబర్‌లో నిర్వహించే విద్యా వైజ్ఞానిక రాష్ట్ర సభకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత నెలతో పీఆర్‌సీ గడువు ముగిసినందున ప్రభుత్వం వెంటనే నూతన కమిటీని నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.నరహరి, జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, సంఘ బాధ్యులు ఉమ్మారెడ్డి, లింగయ్య, సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారుల దాడులు

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్ పట్టణంలోని పలు రైస్ మిల్లులపై సివిల్ సప్లై విజిలన్స్ అధికారుల గురువారం దాడులు నిర్వహించారు. పట్టణ శివారులోని వినాయక, రాజరాజేశ్వర మిల్లులపై దాడులు నిర్వహించగా వాటిలో సుమారు రూ.50 లక్షల ధాన్యం వ్యత్యాసాన్ని అధికారులు కనుగొన్నారు. బకాయిపడ్డ కస్టమ్స్ బియ్యాన్ని ఇవ్వకుండా ఉన్న రైస్ మిల్లులపై దాడులు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

'ఎన్నికల షెడ్యూల్‌కు ముందే పీఆర్సీ ప్రకటించాలి'

నవతెలంగాణ - శంకరపట్నం : అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్లకు సంబంధించిన నూతన పీఆర్సీ -2023 కమిషన్ ఏర్పాటు చేసి తక్షణమే ఐఆర్ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో కోరారు. గత పీఆర్సీలో ఉద్యోగ, ఉపాధ్యాయులు 12నెలల బకాయిలు నష్టపోయారని, 21నెలల బకాయిలు ఉద్యోగ విరమణ పొందిన అనంతరం ఇస్తామనడం, గత్యంతరం లేని పరిస్థితుల్లో ఒప్పుకున్నట్టు పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామ బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుడు అన్నే గంగరాజు తల్లి అన్నే కొమరమ్మ ఇటీవల మృతిచెందారు. ఆయన కుటుంబాన్ని బిజెపి జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మియాపురం లక్ష్మణాచారి, నాయకులు కత్తి ప్రభాకర్‌గౌడ్, మార్కొండ రమేష్ పటేల్, ఆరెల్లి శ్రీహరి గురువారం పరామర్శించారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

కాంగ్రెస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి, మాజీ మండల అధ్యక్షుడు దొడ్డ

నవతెలంగాణ-ముత్తారం:

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, మాజీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు, ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 8వ రోజు కొనసాగింది. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్‌కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించి, సంఘీభావం తెలిపి, మద్దతు తెలిపి మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం గ్రామ సర్పంచ్ తూటి రజిత రఫీ, ముత్తారం మండల మైనార్టీ సెల్ మాజీఅధ్యక్షులు వాజీ పాషా, అడవీ శ్రీరాంపూర్ వార్డు సభ్యులు ఆకోజ్ అశోక్, మూగ రజిత రవి, ముత్తారం మాజీ వార్డు సభ్యులు రామస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేరాల వెంకటయ్య, రత్న కొమురయ్య తదితరులున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై జ్ఞానోదయ కళాశాల విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-మెట్ పల్లి



అవగాహన కల్పిస్తున్న కమిషనర్

మెట్‌పల్లి జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వం గౌడ్ స్వచ్ఛ సర్వేక్షణ్‌పై గురువారం అవగాహన కల్పించారు. మున్సిపాలిటీని రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచడానికి స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్ ద్వారా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, విద్యార్థులను కోరారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, కౌన్సిలర్ జియా ,డైరెక్టర్స్ చర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, బండరూ కమలాకర్, బత్తిని మహేందర్ , ప్రిన్సిపాల్ కేవీ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ అక్షయ్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయిలు చెల్లించాలి

నవతెలంగాణ -మెట్ పల్లి



మద్దతు తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి వేతనాలను చెల్లించి ఆదుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి డిమాండ్ చేశారు. గురువారం కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు.ప్రభుత్వం జీవో నెంబర్ 8/ 23 ప్రకారం బకాయి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇవ్వవలసిన పెండింగ్ బిల్లులను కూడా వెంటనే చెల్లించాలన్నారు. పెరుగుతున్న వస్తువుల ధరలకు అనుగుణంగా కోడిగుడ్లు, గ్యాస్ ఇతర,చార్జీలు పెంచాలన్నారు. ప్రభుత్వం వంట సామాగ్రి సరఫరా చేస్తామని చెప్పి ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కోరుట్ల నియోజకవర్గం బిఎస్పి అధ్యక్షుడు గోరు మంతుల ప్రభాకర్ ,బిఎస్పి బిసి రిజర్వేషన్ పోరాట సమితి యూత్ నియోజకవర్గ కన్వీనర్ రాంపల్లి బాలరాజ్, మెట్‌పల్లి పట్టణ నాయకుడు చేప్యాల సూరజ్ పాల్గొన్నారు.

శాతవాహన సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

శాతవాహన యూనివర్సిటీ పరిధిలో నిర్వహించబోయే డిగ్రీ, పీజీ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించిన సిలబస్ పూర్తికానందున పరీక్షలను వాయిదా వేయాలని, ఇటీవల విడుదలైన జీపీ ఫలితాలలో ఫెయిలైన విద్యార్థులకు ఉచిత రీవాల్యుయేషన్ కల్పించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్లు అజయ్, రాకేష్ మాట్లాడారు. సెమిస్టర్ కి నాలుగు నెలలు తరగతులు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నా, సిలబస్ పూర్తికాకుండా త్వరగా పరీక్షలు నిర్వహించటం వల్ల విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టి ఆర్.కె గార్డెన్‌లో జరిగిన సమావేశంలో గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, వ్యవసాయ కమిటీ చైర్మన్ జడల సురేందర్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, శ్రీకాంత్, కొలిపాక శ్రీనివాస్, అమ్రేష్, ఖదీర్, పెంచాల శ్రీధర్, బండారి శ్రీనివాస్, వెన్నం రవీందర్, తాళ్ళ కళ్యాన్ పాల్గొన్నారు.

'కాపర్' దొంగలించిన వ్యక్తుల అరెస్టు

నవతెలంగాణ-మల్లాపూర్



పోలీసుల ఎదుట నిందితులు

ముత్యంపేట చక్కర కర్మాగారం నుంచి కాపరి దొంగలించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు మెట్‌పల్లి సీఐ లక్ష్మినారాయణ తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 11న మూతపడిన ముత్యంపేట చక్కర కర్మాగారం నుండి నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం మానేపల్లి పురుషోత్తం, అబ్దుల్ రహీం, మేకల తరుణ్, కర్మాగారం లోపల ఉన్న 80 కిలోల కాపర్‌ను రేకులను దొంగలించారు. అనంతరం వాటిని అమ్మేం దుకు తరలి స్తుండగా ఓబులాపూర్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి షిఫ్ట్ కారు, ఒక ద్విచక్ర వాహనం, 80 కిలోల కాపర్ రేకులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరు పరిచినట్టు తెలిపారు. ఈయన వెంట ఎస్సై నవీన్ కుమార్, సిబ్బంది కోటేశ్వర రాజు, అశోకు, సుదర్శన్, ధనుంజయ్, తదితరులు ఉన్నారు.

వేంపల్లి గ్రామంలో ఆర్టీసీ సదుపాయాలపై అవగాహన

నవతెలంగాణ-మల్లాపూర్



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మండలంలోని గ్రామంలో ఆర్టీసీ కల్పించే సదుపాయాలపై విలేజ్ ఆఫీసర్ సుతారి రాజశేఖర్ గ్రామస్తులకు గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం ఎన్నో వివిధ రకాల రాయితులు ఆర్టీసీ కల్పించిందన్నారు. మీ ఊరికి వచ్చే బస్సుల సమస్యలు కానీ, శుభకార్యాలకు తక్కువ దరలో అద్దెకు బస్సుల గురించి కానీ మమ్మల్ని సంప్రదించాలని ఆయన అన్నారు. సర్పంచ్ బిట్ల సరోజన, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి రాజేందర్, యువతి, యువకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణపై అవగాహన

నవతెలంగాణ- కథలాపూర్

మండలంలోని దులూరు గ్రామంలో వ్యవసాయ అధికారి యోగిత మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కలో వ్యాపిస్తున్న కత్తెర పురుగు లక్షణాలను గుర్తించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఫమినాయాస్మిన్, వైష్ణవి, వినీత, రైతులు పిడుగు మహేందర్, రాజరెడ్డి, గోపిడి ధనుంజయ్,క్యాతం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా తండా జగదీష్

నవతెలంగాణ-మల్లాపూర్



మల్లాపూర్ మండలం ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న తండా జగదీష్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. మల్లాపూర్ ఎంపీడీవో రాజ శ్రీనివాస్ వ్యక్తిగత లీవ్ పై వెళ్లగా జగదీష్‌ను ఇన్‌చార్జిగా నియ మించినట్టు జడ్పీ సీఈవో పేర్కొన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు ఆయనను సాల్వాతో సన్మానించారు.

రైతు సంక్షేమ విధానాలకు కాంగ్రెస్ వ్యతిరేకం

- రైతన్నకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం
- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు ఉరి, కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం



దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మల్లాపూర్‌లో...

నవతెలంగాణ-గోదావరిఖని:

రైతు సంక్షేమ విధానాలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. రైతులకు మూడు గంటలు విద్యుత్‌చాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ.. గురువారం స్థానిక రాంమందిర్ సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట ఆయన బిఆర్ఎస్ నాయకులతో బైఠాయించి ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమైక్య పాలనలో రైతుల జీవితాల్లో చీకటి అలుముకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయాల్లో విద్యుత్ లేక, సాగునీరులేక పంట పొలాలన్నీ బీడు భూములుగా మారి, రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. వ్యవసాయం దండుగ అని నారా చంద్రబాబు నాయుడు ఆనాడు రైతులపై కాల్పులు జరిపించారని, ఆయన శిష్యుడైన రేవంత్ రెడ్డి రైతులపై కక్షగట్టి.. వారి జీవితాలను మళ్ళీ చీకటిమయం చేయడానికి కాంగ్రెస్ తో జట్టు కట్టి రైతు వ్యతిరేక విధానాలకు పూనుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, బాల రాజ్ కుమార్, ఇంజపురి పులేందర్, కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవిత సరోజినీ, కల్వచర్ల కష్ణవేణి, పాముకుంట్ల భాస్కర్, కో-ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, చెరుకు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మెట్‌పల్లి :మెట్‌పల్లి పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి, మున్సిపల్ కో-అప్షన్ మెంబర్ మార్గం గంగాధర్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కౌన్సిలర్లు అంగన్‌వాడీ పురుషోతం, బంగారుకల్లా కిషోర్, షేక్ నవాబ్, బత్తుల భారత్, అరిసె మురళి, జిమ్ జావీద్, ఆకుల ప్రవీణ్, ఓజ్జల శ్రీను, మొరపు తేజ, జజాల రాజగోపాల్, గజం రవి పాల్గొన్నారు.

మల్లాపూర్:మల్లాపూర్ విద్యుత్ ఉపకేంద్రం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, డబ్బా రమేష్, ముద్దం శరత్‌గౌడ్, సత్తర్, ప్రేమ్, క్యాతం సురేష్, అయ్యోరి దశరథం, ఉయ్యాల లక్ష్మణ్, మేకల సతీష్, సరికెల మహిపాల్, చింతలూరి రాజేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్‌లో అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం



రివార్డులను అందజేస్తున్న పోలీసు కమిషనర్



రివార్డులను అందజేస్తున్న సీపీ రెమా రాజేశ్వరీ

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

రామగుండం పోలీస్ కమిషనరేట్ అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం గురువారం జరిగింది. సీపీ రెమా రాజేశ్వరీ పెద్దపల్లి డీసీపీ వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్‌లతో కలిసి పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలోని పోలీసు అధికారులతో ఈ సమీక్ష నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సీఎం బందోబస్తు పటిష్ఠ ఏర్పాట్లు చేసిన డీసీపీలకు సీపీ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత రెండు నెలలుగా ఫంక్షనల్ వర్టికల్స్‌లో ప్రతిభ కనబరిచిన నలుగురు ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు మహిళా ఎస్ఐలు, 18 మంది సబ్ ఇన్‌స్పెక్టర్స్, ఆరుగురు ఎఎస్ఐలు, 45 మంది కానిస్టేబుల్స్, 19 మంది హెడ్ కానిస్టేబుల్స్, ఆరుగురు మహిళా కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్, ఇద్దరు హెూంగార్డులకు రివార్డులను అందజేశారు. యుఐ కేసుల డిస్పోజల్, ఎస్సీ, ఎస్టీ, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల, సీనియర్ సిటిజన్ మెంటెనెన్స్ యాక్ట్ కేసుల ప్రకారం, కన్విక్షన్, నిందితులు నిర్దోషిగా విడుదలకు పోలీసులకు వ్యతిరేకంగా కోర్టులు అప్పీలు పిటిషన్లపై సమీక్షించారు. ఫంక్షనల్ వర్టికల్స్ వారిగా అధికారుల, సిబ్బంది పనితీరు, వర్టికల్స్, పనితీరు మెరుగుపడాల్సిన వర్టికల్స్ శిక్షణపై సూచనలు, ఆదేశాలు చేశారు. అదేవిధంగా పలు అంశాలపై సమీక్షించడంతోపాటు కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. గత ఆరు నెలలో పెద్దపల్లి జోన్ పరిధిలో, మంచిర్యాల జోన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలపై తెలుసుకున్నారు.

విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా నరేష్ విశ్వకర్మ ,శివాచారి

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్



ఎన్నికైన సభ్యులు

విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బెజ్జంకి నరేష్ విశ్వకర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా నరేష్ విశ్వకర్మను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తూములూరి సత్యం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నరేష్ విశ్వకర్మ మాట్లాడుతూ.. అన్ని రంగాల అభివృద్ధిలో విశ్వబ్రాహ్మణుల మేధస్సు ఉపయోగపడినప్పటికీ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మాత్రం ఇప్పటికీ వెనకబడి ఉన్నారని అభిప్రాయపడ్డారు. సమాజంలో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి దోహదపడే అవకాశాలను మెరుగుపరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎర్రోజు వేణుగోపాల్, జిల్లా కమిటి ప్రధాన కార్యదర్శిగా నాగులమల్యాల శివాచారి, ఉపాధ్యక్షులుగా తంగళ్ల పల్లి మధుసూధన్, సీపెల్లి రాజేషం, సహాయ కార్యదర్శులుగా రావుల అమర్, కోట చారి, కొమురోజు చంద్రమోహన్, కోశాధి కారిగా చిట్టిమల్ల సంతోష్, ప్రచార కార్యదర్శిగా వుట్ల అమరేంద్రచారి, సలహాదారుగా కట్ట నరేంద్రచారి, కార్యవర్గ సభ్యులుగా ఆలేశ్వరం సత్యబాపు చారి, కందుకూరి శివాచారి, కొమురోజు మారుతి, కట్ట సత్యం, దాసోహం గోపి క్రిష్ణ, వొజ్జల శ్రీనివాస్, రంగు రాము, పెద్దపల్లి లక్ష్మణ్, శ్రీమంతుల కొండాల్, గన్నేరువరం శ్రీనివాస్, పూసల శ్రీధర్‌ను ఎన్నుకున్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -మెట్ పల్లి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షురాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ నెల 22,23 తేదీలలో జరిగే తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోషియేషన్ 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి అన్నారు.గురువారం మెట్‌పల్లిలో రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఆమె ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాలింటర్ల పేరుతో వెట్టి చాకిరీ చేపిస్తూ చలిచాలని జీతాలు ఇస్తూ శ్రమదోపిడి చేస్తూ చాకిరీ బారేడు -జీతం బెత్తేడు చందంగా ఉందన్నారు. ఒకవైపు బయోమెట్రిక్, మరోవైపు ఆన్ లైన్ సేవలతో పనిభారం పెంచుతూ, అన్ని శాఖల అధికారుల వేధింపులతో పాటు ప్రజా ప్రతినిధుల వేధింపులు ఎక్కువైనయని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు ప్రభుత్వాలు ఇచ్చిన ఒక్క హామీ కూడా ఇంతవరకు నెరవేరలేదని అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతన చట్టం ప్రకారం 26వేల వేతనం, పెన్షన్ గ్ర్యాట్యుటీ సౌకర్యం కల్పించాలన్నారు. మన హక్కుల సాధనకు ప్రతి ఒక్క అంగన్వాడీ, ఆయా ఈ నెల 22న కరీంనగర్ తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, భాగ్యలక్ష్మి, లక్ష్మీనరసు, సెమినా సుల్తానా, గిరిజ, విజయలక్ష్మి ,రాజమౌళి, సునీత, వనిత, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

నవతెలంగాణ-గోదావరిఖని:



కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ మీద చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపి స్తూ, నిరసనగా గోదావరిఖని శారదనగర్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను గురువారం ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు ధర్మపురి, వంగ లక్ష్మిపతి గౌడ్, వికాస్ కుమార్ యాదవ్, వడ్డెపల్లి దాస్, రాజేందర్, ఆరెపల్లి శ్రీనివాస్, ఎట్టం క్రిష్ణ, అల్లావుద్దీన్, రాజయ్య, సదానందం, స్వప్న, శారద తదితరులున్నారు.

రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట

నవతెలంగాణ-గోదావరిఖని:



నిరసన తెలుపుతున్న నాయకులు, కార్మికులు

కాంట్రాక్ట్ కార్మికుల అగ్రిమెంటను ఎన్టీపీసీ యాజమాన్యం రెండు రోజుల్లో పరిష్కరించకపోతే సమ్మె బాట పట్టక తప్పదని యునైటెడ్ ఫోరం నాయకులు హెచ్చరించారు. గురువారం ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో మొదటి షిఫ్ట్ ఉదయం 6 గంటల నుండి కాంట్రాక్టు కార్మికులు విధులు బహిష్కరించి తమ నాయమైన డిమాండ్‌లను పరిష్కరిం చాలని నిరసన తెలియజేస్తూ ఎన్టిపిసి ప్లాంట్ గేట్ నెంబర్ 2 నుండి మేడిపల్లి సెంటర్ వరకు భిక్షాటన చేశారు. మహారత్న కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులు చాలీచాలని వేతనాలతో తమ బతుకులు నెట్టుకొస్తున్నారని, ఈ భిక్షాటన ద్వారా నైనా యజమాన్యం కళ్ళు తెరిచి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు. యునైటెడ్ ఫోరం నాయకులు, సీఐటీయూ నాంసాని శంకర్, గిట్ల లక్ష్మారెడ్డి, ఐఎఫ్టియు చిలుక శంకర్, బుచ్చయ్య, గోదావరి యూని యన్ రాజ మల్లయ్య, బీఆర్ఎస్ ఈ.భూమయ్య, చింతల సత్యం, బిఎమ్ఎస్ టి.శ్రీనివాస్, ఏఐటియుసి ఎం.శంకర్, టిఎన్టియుసి ఏ శ్రీనివాస్, ఐఎన్టీయూసీ టి.సత్య నారాయణ, జలీల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో పంచాయతీ కార్మికుల నిరసన



నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-మల్లాపూర్

మండల కేంద్రంలో స్థానిక భరత మాత కూడా వద్ద గ్రామపం చాయతీ కారోబార్లు పారిశుధ్య సిబ్బంది చేపట్టిన సమ్మె గురువారంతో 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు కళ్ళకు గంతలకు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి గడచంద శ్రీనివాస్, మామిడి మహేష్, మాట్ల లక్ష్మి, ఎలా నరేష్, అన్నం రజిత, చిన్నరాజం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెలో భాగంగా గురువారం కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు మర్రిగడ్డ జగన్ , ఉపాధ్యక్షుడు మండల అనంత్ కుమార్, ప్రధాన కార్యదర్శి జిల్లపెల్లి రమేష్, , నిరటి రతన్. కార్యవర్గం సభ్యులు , గంగాధర్, రాజం , భూమన్న, రాజన్న, గంగు, రాజేష్, భాగ్య, బుమన్న, పోసన్న, లచ్చన్న ముత్తయ్యా పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయికల్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కారోబార్లు, పారిశుధ్య కార్మికులు చేస్తున్న 8వ రోజు సమ్మెలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు బత్తుల రాజేందర్, ఉరుమల్ల ప్రశాంత్,రాజోల్ల మహిపాల్, రాజేందర్,శ్రీనివాస్, అంజి.రమేష్ నాయక్,జలందర్,కిషోర్, గంగారెడ్డి,దేవయ్య, తిరుపతి,స్వరూప, సంపూర్ణ, రసూల్, భూమయ్య, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి హై స్కూల్‌లో ఓటు హక్కుపై అవగాహన

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐబిటీ అకాడమీలో ఓటు హక్కుపై విద్యార్థులకు 'స్టూడెంట్స్ రిప్రెజెంటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను, వారి ప్రతిభ ను పెంపొదించడానికి అవకాశం కల్పించారు. ప్రచారం ద్వారా వారు తమను తాము ఎలా వ్యక్తీకరించాలో నేర్చుకున్నారు. పాఠశాల డైరెక్టర్ బీయ్యల హరి చరణ్ రావు ఫలితాలని ప్రకటించారు. చీఫ్ ప్రిఫెక్ట్‌గా ఎ. అభినవ్ 9వ తరగతి, ఎం. సాధ్వి 9వ తరగతి, డిప్యూటీ చీఫ్ ప్రీఫెక్ట్ గా యశ్వంత్ 9వ తరగతి, నిధా ఆఫ్రిన్ 9వ తరగతి, స్పోర్ట్స్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, డిసిప్లిన్ సెక్రటరీ, ప్రేయర్ కో-ఆర్డనేటర్‌లుగా గెలు పొందిన విద్యార్థులకు బ్యాడ్జ్, లెటర్ ఫర్ అప్రూవల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, అజితరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే నేరమే..

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని, నిబంధనల ఉల్లంఘన నేరమని జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ. రాంచంద్రం అన్నారు. జిల్లా పోలీసు అధికారులు ఆదేశాలతో కమ్యూనిటి పోలీసింగ్‌లో భాగంగా ఇటీవలే పలు అవగాహన కార్యక్రమాలను చేపట్టి ట్రాఫిక్ నిబంధనలపై వాహన దారులకు వివరించామన్నారు. ప్రాణం ఎంతో విలువైందని నిర్లక్ష్యంగా వాహనాలను నడిపించరాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతి వాహన దారుడు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఆర్.సి ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానానికి తిలోదకాలు

జగిత్యాల మున్సిపల్‌లో ఇష్టారాజ్యం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల మున్సిపల్ మే 31న 2023 జరిగిన సాధారణ సమావేశంలో ఏజెండా అంశం నెం. 31 ద్వారా హరితహారం కోఆర్డినేటర్‌గా బొచ్చు బాలశేఖర్ నియమిచొద్దని ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మానానికి విరుద్ధంగా తిరిగి అతడినే కోఆర్డినేటర్‌గా నియమించారంటూ 35వ వార్డు కౌన్సిలర్ హను మండ్ల జయశ్రీ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సాధారణ సమావేశంలో రూ.40వేల జీతంగా ఏజెండాలో పొందు పర్చగా కౌన్సిల్ సభ్యులు రూ.20వేల జీతం చొప్పున ఇద్దరిని (2) తీసుకోవాలని తీర్మానించినట్టు పేర్కొన్నారు. 47 మంది కౌన్సిలర్లు, కో -ఆప్షన్ మెంబర్ల ఏకగ్రీవ తీర్మానాన్ని పెండింగ్‌లో పెట్టి తిరిగి జూన్ మాసం సమావేశానికి 'మే' మినిట్స్ ఇవ్వకుండా కౌన్సిల్‌కు తెలియకుండా నియామకానికి ప్రయత్నిస్తున్న మున్సిపల్ యంత్రాంగంపై చర్యలు తీసుకొని ఇద్దరు నిరుద్యోగ యువకులను నియమించాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-గోదావరిఖని:

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రి డీవైసీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని సివిల్ డిపార్ట్‌మెంట్ సెక్టార్ -1 ఆర్‌సిసిలో ఉద్యోగులకు గురువారం అవగాహన కల్పించారు. వర్షాకాలంలో దోమల నుంచి సంక్రమించే డెంగీ, మలేరియా, చికున్ గున్యా జపనీస్ ఎంకెఫలైటిస్ వంటి వ్యాధుల గురించి, వాటి నివారణ చర్యల గురించి ఆర్జీ 1 ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్. సుమన్ వివరించారు. డీవైఎస్ఈ వసంత్‌కుమార్, సూపర్ వైజర్లు అశోక్, పూజారి శ్రీనివాస్, క్లర్క్ నూనె శ్రీనివాస్, పిట్టర్స్, వాల్వ్ ఆపరేటర్లు, పంపు ఆపరేటర్లు, జనరల్ మజ్దూర్‌లు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి బోనాలు

నవతెలంగాణ-గోదావరిఖని:

కుందనపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి బోనాల కార్యక్రమాన్ని ముదిరాజు కులస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకురాలు, జడ్పిటిసి కందుల సంధ్యారాణి పొచంలు హజరై అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లలో పాల్గొన్నారు.

పీఆర్టీయూ నేతల సన్మానం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్‌లు, సీపీవోలు, ఐఇఆర్పిలు, ఏపీవోలుగా నూతనంగా ఉద్యోగాలు పొందిన 16 మంది అభ్యర్థులను జగిత్యాల జిల్లా పీఆర్టీ యూటీఎస్ అధ్యక్షులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావులను ఘనంగా సన్మానించారు.

పోతారంలో 6 యూనిట్ల గొర్రెలు పంపిణీ

నవతెలంగాణ-ముత్తారం:




పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ

ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో బత్తుల కొమురయ్య, బత్తుల రాజేంద్రం, బత్తుల రాజయ్య, బత్తుల రాజశ్రీను, జంగిటి రాములు, జంగిటి తిరుపతిలకు ఒక్కొక్కరికీ ఒక యూనిట్ చొప్పన మొత్తం 6 యూనిట్ల గొర్రెలను జడ్పీటీసీ చెలుకల స్వర్ణలత అశోక్ గురువారం పంపిణీ చేశారు. మండల పశు వైద్యాధికారి అజయ్ కుమార్, ముత్తారం పశు వైద్యశాల అధికారిని రేఖ, మైదంబండ ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, పోతారం గ్రామ సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, పోతారం ఉపసర్పంచ్ తూడూరి నరేందర్, బిఆర్ఎస్ నాయకులున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-ముత్తారం:



చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముత్తారం మండలం హరిపురం గ్రామానికి చెందిన అనుముల లక్ష్మికి మంజూరైన 9వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్‌ను మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం గురువారం అందజేశారు. అదేవిధంగా మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన కలవేన దేవరాజ్‌కు 9వేల రూపాయల, ఆకుల స్రవంతికి 15వేల రూపాయల, చిలువేరి రాములకు 19500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అందజేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ సర్పంచ్ గోవిందులపద్మా ఆనంద్, వార్డు సభ్యులు దొంతుల రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగనూరు మల్లయ్య, దుండే రాజేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలు మోసపూరిత పార్టీలు

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:



స్వాగతం పలుకుతున్న మహిళలు

కాంగ్రెస్, బిజెపిలు మోసపూరిత పార్టీలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతత్వంలో తెలంగాణ రాష్టం భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరువవుతున్నాయని రామగుండం ఆయన అన్నారు. గురువారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 32వ డివిజన్‌లో రామగుండంలో ప్రగతి దశాబ్ది ప్రజా చైతన్య యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్‌కు కాలనీవాసులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డివిజన్‌లోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ యాత్రలో కార్పొరేటర్లు అయిత శివకుమార్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, బాల రాజ్ కుమార్, ఇంజపురి పులేందర్, కుమ్మరి శ్రీనివాస్, జనగామ కవిత సరోజినీ, కల్వచర్ల కష్ణవేణి, పాము కుంట్ల భాస్కర్, కో-ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మందుబాబులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డ్రంకెన్ డ్రైవ్ కేసులో దొరికిన 126 మందికి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ట్రాఫిక్ ఏసీపీ విజయ కుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్ష రమేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనం నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున దాని వల్ల వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు ఏ విధంగా జరుగుతాయో వారికి వివరించారు. మద్యం తాగి వాహనం నడిపినచో కోర్టు ఆదేశాల మేరకు వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయబడుతుందని, జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 12 మంది వ్యక్తులకు జైలు శిక్ష పడిందని తెలిపారు. ఒకవేళ తాగి ఉంటే డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లకుండా ఆటోలలో వెళ్లాలని, దాని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని సూచించారు.



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్ష రమేష్

మార్కెట్ కమిటీ సమావేశం

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మార్కెట్ కమిటీ చైర్మెన్ మామిడి సంజీవ్ అధ్యక్షతన గురువారం మండల కేంద్రంలో సాధారణ సమావేశం నిర్వహించారు. పాలకవర్గ సభ్యులతో సమావేశం నందు నూతనంగా నిర్మించనున్న కవర్ షెడ్డుకు త్వరలో భూమి పూజ చేయాలని తీర్మానించారు. రూ.62.52లక్షలతో సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, రహీంఖాన్‌పేట, ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎడ్ల బండి నిర్మాణం కోసం వివిధ అభివృద్ధి పనులకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ చందన్, సభ్యులు చిలువేరు సంతోష్‌రెడ్డి, మహంకాళి బాబు, రాజిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, పొన్నం శేఖర్, బత్తిని మల్లయ్య, దేవేందర్ యాదవ్, కార్యదర్శి హరినాథ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్

మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి


కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులతో సిపిఐ నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్స్ నెరవేర్చాలని చేపట్టిన సమ్మె గురువారం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో భాగంగా జీపీ కార్మికుల భిక్షాటన

నవతెలంగాణ - గంభీరావుపేట : దేశానికి సిపాయి ఎంత ముఖ్యమో గ్రామానికి సపాయి అంతే ముఖ్యమని చెప్పిన కేసీఆర్ కార్మికుల సమస్యలను మరిచిపోయారని గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ కార్మికులనిరవధిక సమ్మెలో భాగంగా 8వ రోజు గురువారం గంభీరావుపేటలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సయ్య గౌడ్ నిరవధిక సమ్మె దీక్ష శిబిరం వద్దకు చేరుకొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ, మండల అధ్యక్షులు షాదుల్లా, బిక్షపతి, పండగ సత్యనారాయణ, ఎర్రోళ్ల సకులవ్వ, టేకుమళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.



దీక్షశిబిరంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ మల్లు గారి నర్సయ్య గౌడ్

జీపీ కార్మికులుగా ఉపాధి హామీ కూలీలు

- రోడ్లు ఊడిపిస్తున్న వైనం

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేయడంతో గ్రామపంచాయతీ కార్మికులుగా మారి ఉపాధి హామీ కూలీలు రోడ్లు శుభ్రం చేస్తున్నారు. ఎనిమిది రోజులుగా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని ఎనిమిది రోజుల నుండి కార్మికులు చేస్తున్న సమ్మెతో గ్రామాల్లో పారిశుద్ధ పనులు ఇతర పనులని ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. కాలనీల్లో చెత్తా చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నది. ఎలాగైనా సరే గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగాలని పంచాయతీ కార్యదర్శి తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలచేత సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారితో పాటు గ్రామంలో ఉన్న సీసీ రోడ్లను శుభ్రం చేయింస్తున్నారు.


సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారిని ఊడుస్తున్న ఉపాధి హామీ కూలీలు

పాఠశాలలో చెత్త శుభ్రం చేసిన వార్డు మెంబర్, స్థానికులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : గ్రామపంచాయతీ కా ర్మికులు రిలే నిరహ ర దీక్షలలో ఉన్నందున ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ముందర, లోపల ఉన్న చెత్త మొత్తం కూర ఎకుపోయింది. విద్యార్థులు ఇబ్బందులు ఎదు ర్కొంటుండటంతో గురువారం వార్డు సభ్యుడు పందిర్ల శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు మిర్యాల్‌కర్ శ్రీనివాస్ స్థానికులతో కలిసి చెత్తను శుభ్రం చేశారు. వార్డు మెంబర్ శ్రీనివాస్‌గౌడ్‌కు పాఠశాల వాచ్‌మేన్ దేవిరెడ్డి సహాయకులుగా పనిచేశారు. మండలంలో ఉన్న చెత్త కూడా పాఠశాల ఆవరణ ముందు పేరుకుపోవడంతో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని శ్రీనివాస్‌గౌడ్ తడి చెత్త, పొడి చెత్త బండిని తీసుకువచ్చి శుద్ధి చేయించారు.రిపోర్టర్‌గా పనిచేస్తున్న మిరియల్‌కార్ శ్రీనివాస్ ఆటో డ్రైవర్‌గా వచ్చి చెత్తను తరలించారు.

పదిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థికి సన్మానం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రానికి చెందిన నేవూరి దేవేందర్‌రెడ్డి - నర్మదల కూతురు హారిక రెడ్డి 2022-23 సంవత్సరంలో ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 10/10 జీపీఏ సాధించి బాసర ట్రిబుల్‌ఐటి లో సీటు సాధించినందుకు నేవూరి రెడ్డి సంక్షేమ సంఘం ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. హారికరెడ్డి చదువుకు దగ్గరుండి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విద్యార్థినితోపాటు తల్లి తండ్రిని సన్మానించారు. చదువులో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఇలాగే ప్రతి సంవత్సరం సంఘం ద్వారా ప్రోత్సాహం ఉంటుందని, సహాయ సహకారాలు ఉంటాయని సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేవూరి సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు నేవూరి గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నేవూరి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి నేవూరి మహేందర్‌రెడ్డి, కార్యదర్శి నేవూరి నవజీవన్‌రెడ్డి, సలహాదారులు ముత్యాల లక్ష్మారెడ్డి, నేవూరి బాల్‌రెడ్డి, నేవూరి వెంకట నర్సింహరెడ్డి, పృథ్వీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉనికి కోసమే బీఆర్ఎస్ ధర్నాలు

నవతెలంగాణ - గన్నేరువరం : బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, మండల నాయకులు రైతుల కోసం ధర్నా చేయడం లేదని కేవలం తమ పార్టీ ఉనికి కోసమే ధర్నాలు, నిరసనలు చేస్తున్నారని వైఎస్సార్ టిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జాగిరి శ్రీనివాస్ గౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. అధికారం, ప్రభుత్వ మీ చేతుల్లో ఉండగా ధర్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతుల కోసం చేస్తే ఎవరు అడ్డుపడుతారు. బిఆర్ఎస్ నాయకులకు ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా అని విమర్శించారు. ప్రతిపక్షాలు ధర్నాలు, నిరసనలు చేస్తున్నారంటే ఒక అర్థం ఉంటుంది. నాలుగున్నర ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసిందేమిటో తెలుపాలని ప్రశ్నించారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల గిట్టుబాటు ధర , మక్క పంట నష్టపరిహారం,రుణమాఫీ ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

రేవంత్ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలి

- **జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల నిరసనలు**
- **సబ్ స్టేషన్‌ల ఎదుట రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 24గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై అనుచితవ వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గురువారం నిరసనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ స్టేషన్‌ల ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను ఉరితీసి దహనం చేశారు.

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ నియోజకవర్గంతో నాకున్నది కేవలం ఎన్నికల బంధమే కాదని, ఇక్కడి ప్రజలతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, తాను ఎమ్మెల్యేగా ఉన్న లేకున్నా ప్రజా సమస్యలపై, అన్యాయంపై పోరాటం చేస్తూనే ఉంటా అని స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ ధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ బ్రిడ్జి వద్ద ఎమ్మెల్యే రమేష్ బాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నియోజకవర్గ స్థాయి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని, కొంతమంది కావాలనే వారి పబ్బం గడుపుకునేందుకు తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మధ్యకాలంలో కొంతమంది తనను పక్కకు జరపాలని చూస్తున్నారని, తాను ఎమ్మెల్యేగా ఉన్నా లేకపోయినా ప్రజాసేవలోనే ఉంటానని, ఇప్పటికే నాలుగు సార్లు గెలిచిన తాను ఐదో సారి గెలిచేందుకు సిద్ధంగా ఉన్నానని, పార్టీ టికెట్ కేటాయింపు విషయం తన చేతిలో లేదని, సీఎం కేసీఆర్ పార్టీ అధిష్టానమే టికెట్ ఎవరికి కేటాయించాలనేది నిర్ణయిస్తుందంటూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టెక్స్‌టైల్, హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణ, సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని విద్యుత్ సౌద ఎందుట కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరి తీసి దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లె నర్సింహారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ వేణు, ఏఎంసీ చైర్మన్ సంజీవ్, రైతు సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అన్ని అనుబంధాల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల సబ్ స్టేషన్ల వద్ద బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరి తీసి దహనం చేశారు. మండల అధ్యక్షుడు సురేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ శరత్ రావు, జెడ్పిటిసి నరసయ్య మండల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వీర్నపల్లి : మండలం పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం అధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను సబ్ స్టేషన్‌ల ఎదుట దహనం చేశారు. జెడ్పీటిసి కళావతి, ఎంపిపి భూలా, జెడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా, సర్పంచ్ లు పాటి దినకర్, కరుణ, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంతోపాటు కోరుట్లపేట గ్రామాల్లో సబ్ స్టేషన్ ముందు గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎల్లారెడ్డిపేట ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను ఉరి తీసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఎలగందుల అనసూయ, మండల కోఆప్షన్ సభ్యుడు జబ్బార్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నర్సింహరెడ్డి, ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - తంగళ్ళపల్లి : రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న రేవంత్ రెడ్డి రైతు వ్యతిరేకి అని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగల మానస అన్నారు. రైతులకు అందిస్తున్న విద్యుత్ పట్ల రైతుల పట్ల డిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు తంగళ్ళపల్లి మండలంలోని అన్ని విద్యుత్ సబ్ స్టేషన్‌ల ముందు గురువారం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పలుచోట్ల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను విద్యుత్ తీగలకు వేలాడదీశారు.

నవతెలంగాణ - గంభీరావుపేట : మండల కేంద్రంలోని పలు గ్రామాల్లోన్ని సబ్ స్టేషన్ల ఎదుట రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మకు ఉరి వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమంలో లింగన్నపేట బీఆర్ఎస్ నేతలు గ్రామ సర్పంచి దొంతి నేని చైతన్య ,ఉప సర్పెంచు రాజు దయాకర్,ముచ్చర్ల బారస నేతలు,చెవుల మల్లేశం, అనిల్, రాజు పాల్గొన్నారు.


వేములవాడ : ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే రమేష్ బాబు


ముస్తాబాద్‌లో...


గంభీరావుపేట: సబ్ స్టేషన్ల వద్ద నిరసన తెలుపుతున్న బారస నేతలు

అభివృద్ధి పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. గురువారం మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మించిన నంది కమాన్ జంక్షన్, రూ.1 కోటి 98లక్షలతో బ్రిడ్జి నుండి వైకుంఠధామం వైపు 330 మీటర్ల మేర నిర్మించిన మూలవాగు బండ్, 2 కోట్ల 91 లక్షల రూపాయలతో నిర్మించిన వెజ్ మార్కెట్, రూ.31 లక్షల 60వేలతో నిర్మించిన బయో గ్యాస్ ప్లాంట్, మిషన్ భగీరథ ట్యాంక్, కోతులవారి కాలనీలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే గుడి చెరువు ప్రాంగణంలో శివార్చన స్టేజీ నిర్మాణం, గుడి చెరువు అభివృద్ధి పనులు, తదితర పనులకు శంఖుస్థాపన చేసేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి, శంఖుస్థాపనలకు చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్, ఆర్డీఓ పవన్ కుమార్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ శ్యామ్ సుందర్, తహశీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీఈ తిరుపతి, ఏఈలు నరసింహ స్వామి, నర్మద ఉన్నారు.


బయో గ్యాస్ ప్లాంట్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

సమస్యలుంటే నేరుగా హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి

- **రాజన్న సిరిసిల్ల జిల్లా సంక్షేమ అధికారి పి.లక్ష్మిరాజం**
- **చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, ఉమెన్ హెల్ప్‌లైన్ 181**

నవతెలంగాణ - వీర్నపల్లి : విద్యార్థులు సమస్యలు ఉంటే నేరుగా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, ఉమెన్ హెల్ప్‌లైన్ 181కి కాల్ చేయవచ్చని సంక్షేమ అధికారి పి.లక్ష్మిరాజం తెలిపారు. వీర్నపల్లి మండలం ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా మద్దిమల్ల తండ, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం, మోడల్ స్కూల్ కాలేజీలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం మాట్లాడుతూ సమస్యలు ఎదురైనప్పుడు హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించాలని వివరించారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, సామాజిక సమస్యలు, ఎదుగుదల దెబ్బతినడం, మానసిక, శారీరకపరమైన సమస్యలు తలెత్తుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే బాలల హక్కుల గురించి తెలిపి విద్యార్థులకు భిక్షాటన చేస్తున్న బాలలు కానీ, పాఠశాల మానేసి పనికి వెళ్తున్న పిల్లలు కానీ, శారీరక, మానసిక లైంగిక వేధింపులకు గురవుతున్న బాలలు కనిపిస్తే 1098కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో సుచరిత, సూపర్వైజర్ రేణుక, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ స్వర్ణలత, డి హబ్ కౌన్సిలర్ దేవిక, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రేణుక సఖి నుండి దీపిక, సెక్టోరియల్ ఆఫీసర్ శైలజ ప్రిన్సిపల్ విశ్వనాథం, ఎఎస్‌వో నీలిమ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఫోటో.

విలేజ్ బస్ ఆఫీసర్ల శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ ఆదేశాల మేరకు విలేజ్ బస్ ఆఫీసర్స్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్ రీజియన్‌లోని 11డిపోల పరిధిలో ఎంపిక చేయబడిన విలేజ్ బస్ ఆఫీసర్లకు శిక్షణ శిబిరం గురువారం కరీంనగర్ జోనల్ వర్క్‌షాపులో ప్రారంభించారు. ఈ శిబిర పరిశీలకులుగా ఆర్టీసీ బస్ భవన్, హైదారాబాద్ నుంచి వచ్చిన ఖుస్రో షా ఖాన్, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్(ఎం అండ్ సి) విలేజ్ బస్ ఆఫీసర్లు ప్రజలకు, ఆర్టీసీకి వారధిలా పనిచేసి సంస్థకు పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ సేవలు మరింత చేరువ

కరీంనగర్ రీజనల్ మేనేజర్ శ్రీమతి సుచరిత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ సేవలను మరింత చేరువ చేయడానికి విలేజ్ బస్ ఆఫీసర్ల వ్యవస్థ పనిచేయాలన్నారు. ఆర్టీసీ సేవలు, పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ శిక్షణా శిబిరంలో వీబీఓలకు శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల లెక్చరర్ సతీష్ శిక్షణనిస్తూ విలేజ్ బస్ ఆఫీసర్లు ముఖ్యంగా గ్రామీణ యువతతో మమేకమై ఎప్పటి కప్పుడు మొబైల్ ద్వారా గాని వ్యక్తిగతంగా గాని సంస్థ కల్పిస్తున్న రాయితీలు, పథకాలను వారికి వివరించాలని తద్వారా గ్రామీణ యువత ఆర్టీసీ వైపు ఆకర్షితులవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వీబీఓలను ఉద్దేశించి ఎస్.చందర్‌రావు డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్), కరీంనగర్, ఎం.చంద్రయ్య, పర్సనల్ ఆఫీసర్, కరీంనగర్, డిపో మేనేజర్, కరీంనగర్-2 మల్లయ్య, శ్రీ టి. శ్రీనివాస్, మంథని డిపో మేనేజర్ మాట్లాడుతూ సంస్థ సేవలను ప్రజలలోకి తీసుకువెళ్లాల్సిన ఆవశ్యకతను ఏబీఓలకు వివరించారు. ఈ శిక్షణా శిబిరానికి అన్ని డిపోల నుండి 60మంది విలేజ్ బస్ ఆఫీసర్లు హాజరయ్యారు.

లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మారేపల్లి రామస్వామి

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పొనగంటి మల్లయ్య ఆధ్వర్యంలో మారపల్లి రామస్వామి ని గురువారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా,మహమ్మద్ రియాజ్, మహమ్మద్ బాబా, కార్యదర్శిగా గుండారపు రాజేందర్ ఉపాధ్యక్షులుగా నిమ్మల శంకర్ , జంధ్యాల రాజేందర్ కోశాధికారిగా అమత కోటి లను ఎన్నుకోవడం జరిగిందని పొనగంటి మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అధికారుల ముంగిట్లోనే పరిశుధ్య లోపం..

నవతెలంగాణ - కొనరావుపేట : సీజన్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులే ప్రకటన చేసి అధికారుల ముంగిట్లోనే వార్షిక లోపిస్తే పట్టించుకోరా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చెత్త చెదారం గుట్టలుగా పేరుకుపోయింది. దీంతో కార్యాలయానికి వచ్చేవారు చూసి అధికారులు మాత్రం ప్రకటన చేస్తారు కానీ వారి దగ్గర పారిశుధ్య లోపం కనిపించదా..? అని ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెబాటను పట్టడంతో గ్రామాలలో ఎక్కడ చూసినా చెత్త అక్కడే ఉంటోంది. దీంతో గ్రామాల్లో ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశముందని, ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించి పారిశుధ్య లోపించకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - ముస్తాబాద్ : మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికాలోని ఎన్నారైలతో మాట్లాడుతున్న సందర్భంగా రేవంత్ రెడ్డి 90శాతం చిన్న సన్నకారు రైతులు ఉన్నారని, వారికి ఎనిమిది నుంచి తొమ్మిది గంటల ఉచిత నాణ్యమైన కరెంటు అందిస్తే చాలు అన్నారు. ఈ విషయాన్ని వక్రీకరించి టీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, నాయకులు బుర్ర రాములు గౌడ్, గన్నెబాను రెడ్డి, రాజి రెడ్డి, అనిల్, రంజాన్ నరేష్, తాళ్ల విజయ్ రెడ్డి, ఎదునూరి భానుచందర్, కొమురయ్య, మెరుగు శివ గౌడ్ పాల్గొన్నారు.


కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యువత హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

నవతెలంగాణ - కరీంనగర్ : నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు భర్తీ చేయకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం యువత హక్కులను కాలరాస్తూ, యువతను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కరీంనగర్‌లో స్థానిక గంగాధర మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ..నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చెప్పి అసెంబ్లీలో బడ్జెట్ కేటాయించి నేటి వరకు నిరుద్యోగ భృతి ఎందుకు ఇస్తలేరని? ప్రశ్నించారు. జిల్లాలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని నిబంధనలు ఉన్నాయి కానీ నేటి వరకు ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎలక్షన్లలో ఉన్నంత ఉత్సాహం రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధి, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో ఎందుకు లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటివరకు ఐటీ టవర్‌లో పూర్తిస్థాయిలో ఉద్యోగాలు భర్తీ ఎందుకు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వివిధ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీతో పాటు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, మండల అధ్యక్షుడు కిరణ్, సంతోష్, మహేష్, రాజు, బన్నీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి

దేవమ్మ కుటుంబానికి న్యాయం చేయాలి

నవతెలంగాణ - తిమ్మాపూర్ : మండలంలోని పర్లపెల్లి గ్రామంలో దళిత సామాజిక తరగతికి చెందిన వాంకిడి దేవమ్మ భర్త రమేష్‌కు ఘోర అవమానం జరిగిందని షెడ్యూల్ క్యాస్ట్స్ అండ్ షెడ్యూల్స్ ట్రైబ్స్ ఆల్ ఇండియా రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ జాతీయ అధ్యక్షులు గడిప నాగయ్య తెలిపారు. తమ ఇంటి పక్కనే నివాసం ఉంటున్న సూరం నరేందర్ రెడ్డి, తండ్రి తిరుపతిరెడ్డి తనను, తన కుటుంబ సభ్యులను వారి ఇంటి వైపు రాకూడదని, ఇంటి ముందు నుంచి నడవ కూడదని దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని దేవమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసిందన్నారు. అయితే దేవమ్మ కుటుంబానికి పోలీసులు అండగా నిలబడలేదని, రెండు వారాల నుంచి దళిత కుటుంబం ఫిర్యాదు పట్టించుకోలేదన్నారు. ఇకనైనా కమిషనర్ ఆఫ్ పోలీస్ స్పందించి వాళ్ళ మీద చట్టపరమైన చర్యలు తీసుకొని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.


నాగయ్య

స్వీపర్ల జీతాలు పెంచాలి

కలెక్టరేట్ ఎదుట రిలే దీక్షలు



నవతెలంగాణ-కరీంనగర్ : కరీంనగర్ జిల్లా ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు జీతాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు రెండో రోజు చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ జిల్లా, మండల పరిషత్ స్కూల్ స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడవెల్లి రాజమల్లయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర జిల్లా, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల పరిధిలో 40సంవత్సరాలుగా నెలకు రూ.5200 నిర్ణీత వేతనంపై పూర్తి స్థాయి పని గంటలు పాఠశాలలో స్వీపర్‌గా పని చేయుచున్నారని తెలిపారు. పేరుకు ప్రభుత్వ జీతం కానీ ఈ జీతాలతో మా కుటుంబ పోషణకు సరిపోవడం లేదన్నారు. కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని, 1983 వరకు పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేసిన విధంగానే ప్రస్తుతం పని చేస్తున్న వారిని బేషరతుగా అందరిని రెగ్యులర్ చేయాలని కోరారు. అర్హతను బట్టి స్వీపర అందరిని ప్రమోషన్స్ ఇచ్చి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్, అటెండర్ పోస్టుల్లో భర్తీ చేయాలన్నారు. ఏపీఎస్ రెడ్డి హైపవర్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, 10వ పీఆర్సీ సిఫారసులు అమలు చేయాలని, 2014 జూన్ 2 వరకు పని చేస్తున్న స్వీపర్ల రెగ్యులర్ చేయాలన్నారు. 61సంవత్సరం నుంచి రిటైర్డ్ అయిన స్వీపర్లలకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించి, పెన్షన్ రూ.10500 ఇవ్వాలని, చనిపోయిన స్వీపర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలని రిలే దీక్షలు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎడవెళ్లి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి పాంద్రాల రమేష్, జిల్లా కోశాధికారి సందవేని మొండయ్య పాల్గొన్నారు.


క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

కిమ్స్ ఫుడ్ సైన్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

నవతెలంగాణ-కరీంనగర్ : జిల్లా కేంద్రంలోని స్థానిక కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల బీఎస్సీ, ఎంఎస్సీ, ఫుడ్ సైన్స్ విద్యార్థులు హైదరాబాద్‌లోని గండూర్ ఇండియా ఫుడ్స్ కంపెనీని సందర్శించారు. ఈ సందర్శనలో 5స్టార్, పర్క్, క్యాండీబార్, కేక్‌బేక్, చాక్లెట్ల తయారీని ప్రయోగ పూర్వకంగా నేర్చుకున్నారు. క్షేత్ర పర్యటన విజయవంతమైనందుకు కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మెన్ పెర్యాల సాకేత్ రామారావు విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ పర్యటనలో కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బి.అర్జున్ రావు, విభాగాధిపతి ఎన్.మహేష్, అధ్యాపకులు ప్రణయ, దీపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

SUMMONS/NOTICES
IN THE COURT OF THE HONOURABLE ADDL. DISTRICT JUDGE AT GODAVARIKHANI
M.V. O. P. No. 8 OF 2020

Between:-
DARAVENI RAJITHA & Others, ...Petitioners
//AND//
KALUVA SATEESH @ KALVA SATHISH & 2 Others, ...Respondents

To
R-1] KALUVA SATEESH @ KALVA SATHISH, S/o. Parvathalu, and Age: 30 Years, Caste:- Golla, Occ: Driver of Lorry (Tipper) bearing No. AP-01-W-9041, N/o. Bhuruguguda of Asifabad now R/o. Shalapalli of Kannala Village of Palakurthi Mandal of Peddapalli District of Telangana State, DL No. DLFAP101126642008, IA: RTA-Mancherial, Valid up to 02/03/2020 [As per the Charge Sheet],

Whereas, the above named Petitioners filed a MVOP for claiming compensation on the account of death of DARAVENA RAMESH in a motor vehicle accident which occurred on 14-03-2018 in between 17.00 to 18.00 hrs., at Old Rajapur turning, Bugga Gutta, with lorry (Tipper) bearing No. AP-01-W-9041, driven by the 1st respondent, owned by the 2nd Respondent, insured by the 3rd Respondent at the time of accident.

Therefore you are hereby summoned to appear before this court **on 18/07/2023 at 10.30 AM** in person or through a pleader to give reply in the above case, failing which the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
Date: 12/07/2023

Sd/-
S. SANJAY KUMAR,
Advocate,
19-1-103/4, Markandeya Colony,
Godavarikhani- 505209
Cell No.9849161321

విద్యాశాఖ కేరాఫ్ అక్రమాలు



- విద్యాశాఖలో సిబ్బంది ఫుల్...
- ముందుకు సాగని చదువులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అన్ని కేటగిరీలలో పూర్తి స్థాయి సిబ్బంది ఉన్నా... కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులను అధికారికంగా, అనధికారికంగా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పని చేయించుకుంటున్నారు. కానీ సంబంధింత పాఠశాలల్లో విద్యార్థుల బోధన తమకు సంబంధం లేదు అన్నట్టుగా ఆ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇందులో కూడా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారిని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనుల కోసం వినియోగిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

జిల్లాలో యథేచ్ఛగా టీసీలకు వసూల్ దందా..

జిల్లాలో ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో టీసీల పేరుతో ఇష్టం వచ్చిన విధంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయి. దానికి బలం చేకూర్చే విధంగా కొన్ని రోజుల క్రితం ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి తండ్రితో మాట్లాడిన ఫోన్ సంభాషణ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఉపాధ్యాయుడు ఒక ఉపాధ్యాయ సంఘానికి మండల అధ్యక్షుడిగా కొనసాగుతుండడం గమనార్హం. ప్రయివేట్ పాఠశాలల్లో టీసీలకు సంబంధించి డబ్బులు వసూలు చేస్తారనేది నగ్నసత్యం. అది నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంది. కానీ పేద, మధ్యతరగతి పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థి తరగతిని బట్టి వసూలు చేస్తూ దానికి డీఈఓ కార్యాలయం వారికి కూడా ఇవ్వాల్సి ఉంటుందని బహిరం గంగానే చెబుతుండడం ఆశ్చర్యకరం. ఇలా టీసీల పేరుతో వసూలు చేస్తుండడం విద్యార్థుల తల్లి దండ్రులకు అదనపు భారమైనా.. కొంతమంది తల్లిదండ్రులు ఎవరికి చెప్పాలో తెలియక, ఫిర్యాదు చేసినా మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఏం చర్యలు తీసుకోరని మరి కొంతమంది తల్లిదండ్రులు మిన్నకుండి పోతున్నారు.

జిల్లాలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి సంబంధించి కొన్ని సంఘటనలు ::

- సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామం ప్రక్కన తండాలోని బడిలో పని చేసే ఓ ఉపాధ్యాయురాలు 2023 ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఇన్విజిలేటర్‌గా రిలీవ్ కాగా ఆమె అటు ఇన్విజిలేటర్‌గా విధులకు వెళ్లకపోగా, ఇటు పాఠశాల విధులకు హాజరు కానూలేదు. ఆ విషయం ఆ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యుడికి, ఆ మండల విద్యాశాఖ అధికారికి మీడియా ప్రతినిధులు వారిని సమాచారం కోరే వరకు తెలియక పోవడం గమనార్హం. దాంతో ఆమె హడావిడిగా డ్యూటీ సర్టిఫికెట్ సమర్పించడం, అది ఫేక్ సర్టిఫికెట్ అని అధికారులు ధ్రువీకరించి శాఖాపరమైన చర్యల కోసం జిల్లా విద్యాశాఖ అధికారికి బదిలీ చేశారు. కానీ ఆ జిల్లా శాఖ అధికారులు ఏమి చర్యలు తీసుకున్నారో నేటి వరకు బహిర్గతం కాలేదు. ఆ ఫేక్ డ్యూటీ సర్టిఫికెట్ ఇచ్చిన సంబంధిత ఇంటర్మీ డియట్ పరీక్ష నిర్వహణ కేంద్రం సూపరిండెంట్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.
- జిల్లా కేంద్రం, అందులో జిల్లా అధికారుల కార్యాలయాలకు, నివాసాలకు కూతవేటు దూరంలో ఉన్న కస్తూర్బాలో కొన్ని వారాల క్రితం బయట నుండి ఆహారం తెచ్చి విద్యార్థులకు వడ్డించగా అది ఫుడ్ పాయిజన్‌కు కారణం అయిన ఆ ఘటనకు కారకులైన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దానికి సంబ ంధించిన వివరాలను కూడా నేటికీ విద్యాశాఖ అధికారులు బహిర్గతం చేయనూ లేదు.
- కోరుట్ల మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై కొన్ని నెలల క్రితం జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జిల్లా స్థాయి అధికారితో విచారణ జరిపించాలని ఆదేశించారు. కానీ కథలాపూర్ మండల విద్యాశాఖ అధికారితో విచారణ జరిపించి కలెక్టర్ ఆదేశాలను సైతం ధిక్కరించడం విద్యాశాఖ అధికారులకే చెల్లుతుంది.
- కొడిమ్యాల మండలం పూడూరు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు పాఠశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అయినా ఆ ఫిర్యాదు నేటి వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి చేరుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో ఎవరికి తెలుసునో.
- ఇబ్రహీంపట్నం మండల పరిధిలోలోని ఒక పాఠశాలలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఒక ఉపాధ్యాయుడు గత 20 సంవత్స రాలుగా విద్యాశాఖ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే గైర్హాజరైనాడు. ఈ విషయం క్షేత్రస్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు తెలియనే తెలియదు. తీరా ఆ నోట ఈ నోట విన్న విద్యాశాఖ అధికారులు ఆ ఉపాధ్యాయుడికి నోటీసు జారీ చేయగా, తాను తిరిగి విధుల్లో చేరుతానని ఆ ఉపాధ్యాయుడు సమాధానం ఇవ్వగా విద్యాశాఖ అధికారులు రెడ్ కార్పెట్ పరిచి మరి స్వాగతం పలికారు. ఇంతకాలం విధులకు గైర్హాజరు అయిన ఎలాంటి విచారణ జరపకుండానే వీధిలో తీసుకోవడం జిల్లా విద్యాశాఖ అధికారులకు మాత్రమే చెల్లుతుంది.
- గత కొంతకాలం క్రితం జగిత్యాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేసిన ఒక ఉపాధ్యాయురాలి బిఈడి సర్టిఫికెట్ నకిలీదని స్పెషల్ బ్రాంచ్ అధికారులు విచారణ జరిపించారు. ఆమె ప్రస్తుతం కరీంనగర్‌కు బదిలీపై వెళ్లారు. కానీ ఆమెపై విద్యాశాఖ అధికారులు తమ పరిధిలో పని చేస్తున్నప్పుడు కూడా ఏ విధమైన చర్యలు తీసుకోలేకపోయారు.
- ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి ఎంపీయూపీఎస్‌లో జీవో నెంబర్ 317 ద్వారా కరీంనగర్ నుండి బదిలీపై వచ్చిన తహసీన్ సుల్తానా విధులకు హాజరు కావడం లేదని అసిస్టెంట్ డైరెక్టర్ విద్యాశాఖ జగిత్యాల పత్రిక ముఖంగా కొన్ని రోజుల క్రితం సంజాయిషీ నోటీసు జారీ చేశారు.
- కానీ జిల్లాలో పనిచేస్తున్న కొంతమంది ఉపాధ్యాయుల విషయంలో జిల్లా అధికారులు ఉదాసీనత వహిస్తున్నట్టు, ఒక సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయులను రక్షించే విధంగా విద్యాశాఖ అధికారులు ప్రవర్తిస్తున్నట్లు జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. గండికోట రహస్యాన్ని చేదించవచ్చేమో గాని జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలో జరిగే కొన్ని సంఘటనలను చేదించడం ఎవరి తరం కాదు అనే విధంగా తయారయింది.

పలు సంఘటనలకు సంబంధించి జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్‌రెడ్డిని వివరణ కోరగా ఉపాధ్యాయులకు సంబంధించిన ఫిర్యాదులు ఇతరత్రా అంశాలు మండల విద్యాశాఖ అధికారు ల పరిధిలోనే ఉంటుందని వారే తగు చర్యలు తీసుకొని ఆ సమాచారంను జిల్లా కార్యాలయానికి తెలపాల్సి ఉంటుందని అన్నారు. ఇక కొన్ని అంశాలు విచారణలు జరుగుతున్నాయని అసంపూర్తి గా సమాచారం ఇచ్చారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ- కొడిమ్యాల : మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తూ పారిశుధ్య కార్మికులను ఆదుకోవాలని చెప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం కోరారు. గురువారం మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులు చేపడుతున్న సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పైన ప్రభుత్వం వివక్ష చూపుతుందని, సరైన ఉద్యోగ భద్రతా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. మల్టీపార్పస్ విధానం రద్దు చేసి కనీస వేతనం చెల్లించాలని, ప్రతి కార్మికుడికి ఆరోగ్య భీమా పథకం అందించాలని డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరీ నారాయణగౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్‌రెడ్డి, వార్డు సభ్యులు చిలువేరీ ప్రసాద్,మాజీ సర్పంచ్ వడ్లకొండ హన్మాండ్లు, కట్ల చిరంజీవి,యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి,గుండ్ల రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మకు ఉరి



దిష్టిబొమ్మను ఉరి తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మంథని : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే రైతులను, ప్రజలను ఆగం చేసేలా ఆ పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్ అన్నారు. గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని పవర్‌హౌజ్ కాలనీ సబ్ స్టేషన్ సమీపంలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను ఉరి తీశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లికుమార్, జెడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్,పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్,పట్టణ యూత్ అధ్యక్షుడు కొట్టే రమేష్, ఎంపీటీపీ మిర్యాల ప్రసాదరావు, కౌన్సిలర్‌లు వీకే రవి, సీపతి బానయ్య,కుర్ర లింగయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎంపీపీ జాజాల భీమేశ్వరి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పోనకంటి వెంకట్, ఎంపీటీసీ తిమ్మని రాములు, నాయకులు కంతం రమేష్, జాజాల జగన్ రావు, జింక శ్రీనివాస్, నేమూరి నరేష్, తిమ్మని అరుణ్, తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మంథని : కరీంనగర్‌లోని భద్రకాళి హాస్పిటల్‌లో మంథని మండలం గుంజపడుగు గ్రామనికి చెందిన మాజీ వైస్ ప్రెసిడెంట్ ఊదరి శంకర్, రేణు హాస్పిటల్‌లో మాజీ సర్పంచ్ దొరగర్ల శ్రీనివాస్ కోడలు, మంథని మున్సిపల్‌కు చెందిన జావిద్,అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన లక్కాకుల సరోజనలు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

మహిళా సంఘ సభ్యురాళ్లకు అవగాహనా సదస్సు



కూరగాయల ప్యాకెట్లు అందజేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలంలోని స్త్రీ శక్తి మండల సమైక్య కార్యాలయంలో మండల సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్ 23, ఇంకుడు గుంతల నిర్మాణం దాని ఆవశ్యకత, వ్యక్తిగత పరిశుభ్రత వర్షాకాల సీజనల్ వ్యాధుల గురించి జాగ్రత్తలు, హరితహారం పెరటి తోటల పెంపకం తదితర అంశాలపై చర్చించారు. ప్రత్యేకంగా మహిళా సంఘ సభ్యులకు పెరటితోటల పెంపకం నిమిత్తం కూరగాయల విత్తనాలను ఎంపీపీ జాజల భీమేశ్వరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభు, ఎంపీఓ కపాకర్, డీపీఎం మల్లేష్ మండల ఏపీఎం శంకర్ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమే..



అఖిల్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం : ఉచిత విద్యుత్‌కు పేటెంట్ హక్కు కాంగ్రెస్‌దే అని ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అఖిల్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యాలను బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వ్యసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నిగ రాజేష్ మాట్లాడుతూ.. ఆర్థిక మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రిన్సిపల్ దాసరి నవీన్, బక్కురిసుమతి తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం



కుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఓదెల : ఓదెల మండలంలోని మారుతి ఫంక్షన్ హాల్‌లో గురువారం పచ్చిమట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓదెల గ్రామానికి చెందిన కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో గ్రామంలోని అన్ని కుల సంఘాల అధ్యక్ష, ఉపాధ్య, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి సన్మానించారు. కుల సంఘాలు ఏక తాటికి వచ్చి సమస్యలు పరిష్కారం దిశగా కొనసాగాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేశామన్నారు. కనికిరెడ్డి సతీష్, గోపతి ఎల్లయ్య,సూత్రాల పోషాలు,బుద్దె కుమార్, బల్ది రాజేశం, వెంకటేష్‌లతో పాటు వివిధ కుల సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

గురువు కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ వెల్గటూర్ : మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన భూపెల్లి విజయ్ ఈ నెల 8న గుండె పోటుతో మృతి చెందగా ఉపాధ్యాయుడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయన్ని గురువారం అందించారు. గొల్లపెల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో 2000-2009లో ప్రయివేటు ఉపాధ్యాయుడిగా విజయ్ పని చేశారు. వారి కుటుంబ దీన పరిస్థితుల్లో ఉండడంతో రాఘవపట్నం గ్రామంలోని పూర్వ విద్యార్థులు గ్రామస్తులు రూ.39వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

రత్నాపూర్‌లో గొర్రెలు పంపిణీ



యాదవులకు గొర్ల పంపిణీ చేస్తున్న సర్పంచ్ పల్లె ప్రథమ పివి రావు

నవతెలంగాణ-రామగిరి : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో మండల పశువైద్యాధికారి యారవ దుర్గాప్రసాద్ రెండో విడత గొర్రెలను యాదవులకు పంపిణీ చేశారు. ఒక్కొక్క లబ్ధిదారునికి 20 గొర్రెలు, 1 పొట్టేలును కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుండి కొనుగోలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, సెక్రటరీ పెండ్లి రమ్య, వెటర్నరీ అసిస్టెంట్ అత్తే మల్లికార్జున్, గోపాల మిత్ర జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-రామగిరి : రామగిరి మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన జంబోజు లావణ్య అనారోగ్యం భారిన పడి ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సహకారంతో సీఎం సహాయ నిధికి ధరఖాస్తు చేసుకోగా రూ.19వేల 5 వందల చెక్కు మంజూ రు అయింది. బేగంపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధితురాలికి చెక్కు అంద జేశారు. నాయకులు కల్వల శంకర్, దాసరి శివ, నేదురు సురేష్, బొంతల రవి, కంచు రమేష్, పాలపండ్ల రమేష్ బొజ్జ శ్రీను, ఊదరి రవీందర్ లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



10 కోట్లకు పైగా సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- జగిత్యాల టౌన్ : జగిత్యాల పట్టణలో 66 మందికి 24 లక్షల 87 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు.

ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : జగిత్యాల పట్టణంలోని 13వ వార్డులో నీటి సరఫరా జరుగకపో వడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ఈ విషయాన్ని జగిత్యాల ఇన్‌చార్జి మునిసిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ దృష్టికి బీఆర్ఎస్ నాయకులు అస్గర్ మహమ్మద్ ఖాన్ తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన చైర్మన్‌కు కాలనీవాసులకు ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలనీ అధికారులను అదేశించారు.

తహసీల్ కార్యాలయానికి వెళ్లాలంటే బురద దారే దిక్కాయే..



నవతెలంగాణ-జగిత్యాలటౌన్ : జిల్లా కేంద్రంలోని జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు సంబం ధించిన రెవెన్యూ కార్యాలయం వెళ్లాలంటే బురద దారిలోనే వెళ్లాల్సి ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని రెండు మండలాల ప్రజలు కోరుతున్నారు.

ఏరియా వర్క్‌షాప్ తనిఖీ

డీఎంఎస్ ఎలక్ట్రికల్ బిశ్వంత్ బెహరా

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ : గురువారం ఏరియా వర్క్ షాప్‌ను డిఎంఎస్ ఎలక్ట్రికల్ బిశ్వంత్ బెహరా సందర్శించారు. 33 కేవీ 132 సబ్ స్టేషన్ నుండి వకీల్ పల్లి వరకు ఉన్న ఓవర్ హెడ్‌లైన్‌ను తనిఖీ చేసి రక్షణ, రెగ్యులేషన్ గురించి ఎలక్ట్రికల్ ఫోర్ మెన్స్‌కు, ఎలక్ట్రిషియన్స్ వివరించారు. వారి వెంట అఫిషియేటింగ్ ఎస్ఓ టు జీఎం ఏరియా రక్షణ అధికారి బచ్చ రవీందర్, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, డిజిఎం వర్క్ షాప్ ఎం.ఎర్రన్న, ఎస్ఈ వర్క్ షాప్ ఏవి రాం రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ రాంకుమార్,ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ రామారావ్ తదితులున్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎంపీపీ లౌవుడియా సంధ్యారాణి

నవతెలంగాణ-రాయికల్ : వర్షాకాలం నేపథ్యంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ లౌవుడియా సంధ్యారాణి సురేందర్ అన్నారు. గురువారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వచ్ఛ కార్యక్రమాలు,సీజనల్ వ్యాధులు,అంటూ రోగాలు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్,వైద్యాధికారి దీప్తి,ఏపీఎం శ్రీనివాస్ చక్రవర్తి,ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి, సర్పంచులు,ఎంపీటీసీలు,పంచాయితీ కార్యదర్శులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలి

జగిత్యాల ఎస్పీ ఎగ్గడి భాస్కర్



మాట్లాడుతున్న జగిత్యాల ఎస్పీ భాస్కర్

నవతెలంగాణ-జగిత్యాల : రోడ్డు ప్రమాదాల నివారణలో భాగస్వామ్యం కావాలని జగిత్యాల ఎస్పీ భాస్కర్ అన్నారు. జగిత్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని, పోలీస్‌శాఖ ఎన్ని చర్యలు చేపట్టినా ప్రజల భాగస్వామ్యం ఉంటనే సాధ్యమౌతుందన్నారు. డీటీజీ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్టిక్ ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరోను ప్రారంభించి, ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఈ విభాగం పరిశీలించి రోడ్డు ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలుపై ఈ విభాగం అధికారులు నివేదిక అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్, శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ రఫిక్ ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ గంగాధర్

నవతెలంగాణ-పెగడపల్లి : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్ అన్నారు. పెగడపల్లి మండల పరిధిలోని నందగిరి గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంను ఆపార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైస్ ఎంపీపీ గంగాధర్ మాట్లాడారు. సర్పంచ్ గాజుల రాకేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, సింగల్ విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అడ్వైజర్ కమిటీ మండల అధికార ప్రతినిధి ఇరుగురాల ఆనందం, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సుంకరి మమత, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షకీల్, మాజీ జెడ్పీటీసీ తోట మోహన్ రెడ్డి, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు లక్ష్మణ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాల రవి, బోడపట్ల చారి, డైరెక్టర్ లావణ్య గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో సుపరిపాలన కోసం ఎన్నికలు

అల్ఫోర్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



హౌస్ ఎలక్షన్లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-సుల్తానాబాద్ : సమాజంలో సుపరిపాలన కోసం ఎన్నికలు అవసరమని ఆల్ఫోర్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఎన్నికల వాతావరణ కల్పించేలా హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ ఎలక్షన్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల ఓటు హక్కు విశిష్టతను తెలియజేశారు. పాఠశాలలో తేజస్ సరస్ ధ్రువ లక్ష గ్రూపులను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు మెరుగుపరిచేందుకు ఈ గ్రూపుల మధ్య ఎన్నికల నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

15న కథల పోటీలు

నవతెలంగాణ-కోరుట్ల : పట్టణంలోని కల్లూర్‌రోడ్‌లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ నెల 15 శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం వారు విద్యార్థులకు కథల పోటీలు ఉదయం 9.30 నుండి కథ చెబుతారా? ఊ కొడతాం। అనే పేరుతో కథల పోటీ నిర్వహిస్తున్నట్టు ప్రోగ్రాం అసిస్టెంట్ ఆర్ క్రిష్ణమూర్తి తెలిపారు. బాలబాలికతో సృజనాత్మకను అద్భుతమైన ఆలోచనలను అవగాహనను పెంపొందించడంలో కథలదే ప్రధాన పాత్ర పోషి స్తుందని తెలిపారు. వివరాలకు 7396950725, 9885176 157 పోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

వెండి విరాళం



సత్కరిస్తున్న చైర్మన్

నవతెలంగాణ-కోరుట్ల : ప ట్ట ణ ం లో ని మహదేవి ఆలయంకు విజయ హాస్పిటల్ డాక్టర్ రేగొండ ప్రియాంక దంపతులు ఆలయంకు కిలో వెండి విరాళం ఇచ్చారు. ఆలయ చైర్మన్ గెల్లె గంగాధర్ డాక్టర్ల దంపతులకు ప్రత్యేక పూజలు చేపించి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో విజయ హాస్పిటల్ నిర్వహకులు రేగొండ అశోక్ విజయ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ- మల్యాల : మల్యాల మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను మండల విద్యాధికారి శ్రీనివాస్ గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎల్.రమణకు పరామర్శ

నవతెలంగాణ-మల్యాల : కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ. ఎల్ రమణ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ పరామర్శించారు.

ఎమ్మెల్యేకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

నవతెలంగాణ-జగిత్యాల : ఉద్యోగ భద్రత, జీతాల పెంపు తదితర అంశాలపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు వినతి పత్రం గురువారం అందజేశారు. జగిత్యాల నియోజకవర్గం ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు నషీర్, మహేష్, మల్లేశం, రాజు, రేవతి, సదానందం నరేష్, లక్ష్మణ్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

నవతెలంగాణ-రాయికల్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు చెన్న కరుణాకర్ అన్నారు. రాయికల్ మండలం తాట్లవాయి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి ధర్మాజీపేట గ్రామస్తుడైన మోతే మనోహర్ వ్యవసాయ రంగంలో కొలువు సాధించిన సందర్భంగా మధ్యాహ్న భోజనానికి వారానికి సరిపడా నిత్యవసర సరుకులను గురువారం పాఠశాలకు అందించారు. పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు మధ్యాహ్నం భోజనానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి మనోహర్‌ను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల ఏలేటి లావణ్య, సాగరిక, శ్రీధర్, శ్రీదేవి, చంద్రకళ, రవి, పరమేశ్వర్ గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

నవతెలంగాణ-రాయికల్

ప్రజల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.గురువారం రాయికల్ పట్టణానికి చెందిన ఉడుత గంగా రాజంకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షలు, ఆలూరు గ్రామానికి చెందిన గ్రామానికి ఎస్. లతకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన లక్షా 50వేల విలువగల చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మారం పెల్లి రాణి,కౌన్సిలర్ లు అన్వర్ బేగం,మారం పెల్లి సాయికుమార్,తురగ శ్రీధర్ రెడ్డి ,మహేష్ గౌడ్,సర్పంచ్ కొండపల్లి భాగ్యలక్ష్మి భాస్కరరావు,ఎంపీటీసీ సోమిరెడ్డి సురేందర్ రెడ్డి,కోఆప్షన్ సొహెల్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోల శ్రీనివాస్,పట్టణ యూత్ అధ్యక్షులు మోర రామ్మూర్తి,మైనార్టీ నాయకులు హుస్సేన్,బాబా,తదితరులు పాల్గొన్నారు.

సాధారణంగా ఆరోగ్యపరిస్థితి తెలుసుకోడానికి రక్త పరీక్షలు, ఈ.సి.జీ లు, బయాప్సిలు చేస్తుంటారు. అయితే ఇంజక్షన్ అంటేనే భయపడే వారు చాలా మంది ఉంటారు. అంతే కాకుండా వైద్య పరీక్షలకు, రిపోర్ట్‌లకు ఎంతో సమయం వెచ్చించాలి. అంత సమయం కేటాయించలేక కొందరు, భయపడి కొందరు పరీక్షలు చేయించుకోరు. దాంతో చాలా మంది అనారోగ్యానికి గురవుతున్నారు. కొన్నిసార్లు అనారోగ్యాన్ని గుర్తించడంలో ఆలస్యమై ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని అనారోగ్యాన్ని ముందుగానే కనిపెట్టే పరికరం కనిపెట్టింది చాడా గాయత్రి. అదే 'ఆర్కా హెల్త్ కేర్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ థర్మల్ కెమెరా స్క్రీనింగ్'. నిమిషాల్లో అనారోగ్య సమస్యను పసిగట్టే ఆ పరికరం గురించి, అసలు ఇలాంటి ఓ పరికరాన్ని కనిపెట్టాలనే ఆలోచన ఆమెకు ఎలా వచ్చిందో తెలుసుకుందాం...





అనారోగ్యాన్ని ముందే కనిపెడుతుంది

గాయత్రి స్వస్థలం గుంటూరు జిల్లా, తాడికొండ. అమ్మ నిర్మలాదేవి, నాన్న బ్రహ్మచారి. ఇద్దరూ ఉపాధ్యాయులుగా పని చేశారు. ఈమెకు ఓ చెల్లి, పేరు అనూహ్య. వృత్తిరీత్యా ఈవిడ వైద్యురాలు. గాయత్రి పదవ తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. బి.టెక్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కాకినాడలోని జె.ఎన్.టి.యులో చదివారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్ళి ఎం.బి.ఎ చేస్తూనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశారు. అమెరికా, సింగపూర్‌లలో ఉద్యోగం చేసిన గాయత్రి 2014లో భారతదేశం తిరిగి వచ్చి 'డిజిటల్ మార్కెటింగ్ స్టార్టప్ కంపెనీ' ప్రారంభించారు. అది చాలా బాగా కొనసాగింది. అప్పుడే డేటా ఎనాలసిస్ పైన వచ్చిన ఓ పుస్తకాన్ని నారా లోకేష్ చదివారు. అది రాసిన ఐదుగురిలో గాయత్రి ఒకరు. లోకేష్ సిఫారసుతో చంద్రబాబు నాయుడు నుండి కబురు వచ్చింది గాయత్రికి.

2014 ఎలక్షన్ సమయంలో సోషల్ మీడియా ద్వారా ప్రచారానికి డేటా ఎనలిస్ట్‌గా పనిచేసారు. అంతే కాకుండా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వం తరపున గాయత్రికి ఓ.ఎస్.డిగా (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా బాధ్యతలు ఇచ్చారు. 2018లో తాను స్టార్ట్ చేసిన డిజిటల్ మార్కెటింగ్ స్టార్టప్ కంపెనీని ఒకరు కొనుక్కున్నారు. వెంటనే 2019లో 'ఆర్కా హెల్త్ కేర్ రీసెర్చ్ అండి టెక్నాలజీ' సంస్థకు శ్రీకారం చుట్టారు.

తండ్రి మరణంతో...

2018లో గాయత్రి తండ్రి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి 10 రోజులు మృత్యువుతో పోరాడి చనిపోయారు. ఆ సంఘటనను ఆమె జీర్ణించుకోలేకపోయారు. తండ్రికి మధుమేహం ఉంది. దాని సైడ్ ఎఫెక్ట్ వల్లే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందన్నారు డాక్టర్లు. గాయత్రి చెల్లి అప్పటికే వైద్యురాలిగా వున్నారు. అయినా తండ్రిని కాపాడుకోలేక పోయామని బాధపడ్డారు. తండ్రి ఆరోగ్య పరిస్థితి ముందే తెలిస్తే పోయేవారు కాదని, ఇలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదని భావించారు. ఆ బాధతో అనారోగ్యాన్ని ముందే కనిపెట్టే పరికరాన్ని రూపొందించాలని సంకల్పించారు. దాని ఫలితమే ఆర్కా రీసెర్చ్ స్థాపన. వారి థర్మల్ కెమెరా ద్వారా మధుమేహం, హృద్రోగ సమస్యలు, బి.పి, కొలెస్ట్రాల్ లాంటివి ముందే తెలుసుకుంటారు. అదే సమయంలో ఈ కెమెరా గురించి చెన్నై ఎస్.ఆర్.ఎం. కాలేజీకి చెందిన బయో మెడికల్ ఇంజనీర్, శాస్త్రవేత్త డా.జయంతి రాసిన జర్నల్ చదివారు గాయత్రి. వెంటనే తన చెల్లెలు డా.అనూహ్యతో పాటు వెళ్ళి ఆమెను సంప్రదించారు. ఆ ముగ్గురు కలిసి అందుబాటులో ఉన్న సాంకేతికతతో పరిశోధన చేశారు. గాయత్రికున్న డేటా ఎనలిస్ట్ అనుభవం, సెన్సార్, సిగ్నల్ అనాలసిస్‌పై వారికున్న పరిజ్ఞానం ఈ ఆవిష్కరణకు ఎంతగానో తోడ్పడింది. దాదాపు ఏడాది కాలం పరిశోధనలు జరిపి 2019లో 'ఆర్కా హెల్త్ రీసెర్చ్' ప్రారంభించారు.

పనితీరు, ప్రయోగాలు

ఈ థర్మల్ కెమెరాకు 'ఐరా' (ఇంటెలిజెంట్ హెల్త్ రిస్క్ అసిస్మెంట్)సాఫ్ట్‌వేర్‌ని ఇనిస్టాల్ చేశారు. మొదట 200 మందికి రక్త పరీక్షలు, అల్ట్రాసౌండ్ పరీక్షలు చేయించి థర్మల్ కెమెరాతో పరీక్షించారు. ఆ పరిశోధన విజయవంతం అయింది. థర్మల్ కెమెరా ముందు ముఖాన్ని ఓ నిముషం పాటు ఉంచితే చాలు ఆ కెమెరా వీడియో తీస్తుంది. ఆ వీడియోని కంప్యూటర్‌కి కనెక్ట్ చేసి ఐరా సాఫ్ట్‌వేర్ ద్వారా కేవలం ఐదు నిముషాల్లో ఫలితాలు చెపుతారు. ఆ వ్యక్తికి మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, హృద్రోగ సమస్యలు 5 నుండి 7 ఏండ్ల వ్యవధిలో వచ్చే సూచనలు ఉన్నాయా లేదా అని గుర్తించి తెలియచేస్తుంది. ఈ టెక్నాలజీ ద్వారా థర్మల్ కెమెరా ఒక సెకనుకు 30 చొప్పున, ఒక నిముషానికి 1800 ఫొటోలు తీస్తుంది. వీటి ద్వారా నుదురుపైన మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నరాలు, వాటిలో రక్తప్రసరణ వేగం లాంటి వాటిని సిగ్నల్స్ ద్వారా పరిశీలన చేసి ముందుగానే అనారోగ్య సమస్యలను, ప్రమాదాలను కనిపెట్టి నివారించవచ్చు.



ఆర్కా రీసెర్చ్ పొందిన అవార్డులు

గాయత్రి చేసిన ఈ కొత్త ఆవిష్కరణకు 'కామన్ వెల్త్ డిజిటల్ అవార్డ్', 'బెస్ట్ హెల్త్ కేర్ స్టార్టప్ అవార్డ్', 'సమ్మెన్ టోర్ ప్రో వారి నుండి టైమ్స్ టూ లీప్ అవార్డ్', 'వెస్ట్రన్ డిజిటల్ అవార్డ్', 'బ్రాండ్ ఇండియా నుండి గ్లోబల్ విమెన్ లీడర్షిప్ సెర్టిఫికెట్' లాంటివి ఎన్నో పొందారు.

ఐదు వేల మందికి పరీక్షలు

థర్మల్ స్క్రీనింగ్ టెక్నాలజీ సహాయంతో హెల్త్ చెకప్ కోసం రక్త పరీక్షలు, బయాప్సి, ఈ.సి.జి అంటూ చేసే రకరకాల పరీక్షలు తగ్గించుకోవచ్చు. ఇప్పటి వరకు 5000 మందికి ఈ థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. 91 శాతం మందికి కచ్చితమైన ఫలితాలు వచ్చాయని గాయత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌తో పాటు మరికొన్ని సెంటర్లలో వీరి థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు అతి తక్కువ ధరలతో 100రూ. నుంచి 150 రూపాయలకు అందిస్తున్నారు. తన తండ్రిలా ఎవరూ ప్రాణాలు పోగొట్టుకోవద్దని భావించి ఎన్నో వ్యయ ప్రయాసాలతో పరిశోధనలు చేసి థర్మల్ స్క్రీనింగ్ ఆవిష్కరించిన గాయత్రి మరిన్ని నూతన ఆవిష్కరణలు చేయాలని కోరుకుందాం...

- లేళ్ళపల్లి శ్రీదేవిరమేష్, 9445360139


వి హబ్ ప్రోత్సాహం

'వి హబ్ నాలాంటి నూతన ఆవిష్కరణలను చేసే మహిళలకు ఎంతో ప్రోత్సహం ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తున్నది. అవి ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఆర్థికంగా కూడా సహాయ సహకారాలు అందిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బయో ఏషియా ఎగ్జిబిషన్‌లో కూడా ఆర్కా రీసెర్చ్ థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు వందల మందికి చేయగలిగాం' అంటూ ఆర్కా రీసెర్చ్ సి.ఈ.ఓ గాయత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఐరా సాఫ్ట్‌వేర్‌కి గుర్తింపు

ఆర్కా రీసెర్చ్ వారి 'ఐరా' సాఫ్ట్‌వేర్‌కి 5 పేటెంట్స్ వచ్చాయి. అంతే కాదు మహారాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక పైలెట్ ప్రాజెక్ట్ ప్రోగ్రాం చేశారు. ప్రస్తుతం ఏ.ఐ. సైంటిస్ట్ సమీర్‌తో కలిసి ఇండియాలోని హైదరాబాద్, ముంబై, బెంగుళూరుల్లోని వేల సంఖ్యలో హాస్పిటల్స్, డయోగ్నస్టిక్ సెంటర్లలో, జిమ్ సెంటర్‌లలో ఈ రకమైన థర్మల్ కెమెరా స్క్రీనింగ్‌తో పరీక్ష చేసే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. త్వరలో విదేశాలకు ఈ థర్మల్ స్క్రీనింగ్ సౌకర్యాన్ని అందించబోతున్నారు. అన్నట్టు వీరి ప్రయోగం ప్రపంచంలోనే మొట్టమొదటిది. అలాంటి ప్రయోగం మన తెలుగు వారు చేయడం తెలుగువారికి, భారతదేశానికే గర్వకారణం.

పోషకాల కివి



ఒకప్పుడు పండ్లు అంటే కాలాలను బట్టి అందుబాటులో ఉండేవి. టెక్నాలజీ పెరిగిన తర్వాత కాలాలతో సంబంధం లేకుండా పండ్లు విరివిగా అందుబాటులో ఉంటున్నాయి. సీజన్‌కు కొంచెం అటు ఇటుగా ఈ మధ్య కివి కూడా అందుబాటులో ఉంటోంది. ఇందులో అనేక పోషకాలున్నాయి. అనేక రకాల అనారోగ్య సమస్యలు దరి చేరకుండా చేస్తుంది కూడా. ఇందులో ఉండే పోషకాలేంటో చూద్దాం..

- మన శరీరంలో ఉండే అనవసరపు టాక్సిన్‌లని అరికట్టాలంటే కివి పండును ఆహారంలో భాగంగా చేసుకోవడం మంచిది.
- కివిలో ఉండే పొటాషియంతో గుండె సమస్యలు దూరమవుతాయి. రోజుకి నాలుగు మిల్లీగ్రాముల పొటాషియం తీసుకునేవారు.. హృద్రోగ సమస్యల బారినపడే అవకాశం చాలా తక్కువని నిపుణులు చెబుతున్నారు.
- అధిక రక్తపోటుతో బాధపడే వారు.. కివి పండుని ఆహారంలో భాగంగా తీసుకుంటే ఎంతో మంచిది.
- ఇందులో వుండే యాక్టినిడిన్ ఎంజైమ్ జీర్ణాశయాన్ని ఉత్తేజపరుస్తుంది. అలాగే ఆహారాన్ని బాగా అరిగేలా చేస్తుంది.
- కివిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన కంటి టిష్యూలు, కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.
- ఇందులోని విటమిన్ కె, కాల్షియమ్‌లు వివిధ రకాల ఎముక సమస్యలు అదుపు చేయ గలుగుతాయి.
- వేరే పండ్లతో పోల్చితే గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ స్థాయిలో ఉండడం వల్ల షుగర్ ఉన్నవారు కూడా దీన్ని తీసుకోవచ్చు.
- ఇందులో వుండే విటమిన్ సి శరీరంలో చర్మాన్ని ఇబ్బంది పెట్టె సెల్స్‌తో పోరాడుతుంది.
- ఈ పండులోని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, హై ఫైబర్ కంటెంట్ మొదలైనవి మన శరీరంలో కొవ్వుని పేరుకు పోకుండా చేస్తాయి. దాంతో బరువు నియంత్రణలో వుంటుంది.

చంద్రయాన్ కౌంట్‌డౌన్ షురూ..

సూళ్లూరుపేట (తిరుపతి) : భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న చంద్రయాన్-3 ప్రయోగానికి రంగం సిద్ధమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో ఈ ప్రయోగానికి గురువారం మధ్యాహ్నం 1.05 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ కౌంట్‌డౌన్ దాదాపు 25 గంటల పాటు సాగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 2:35:13 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది.

తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరిని ఇస్రో చైర్మెన్ సోమనాథ్ గురువారం ఉదయం దర్శించి పూజలు చేశారు. శ్రీహరికోట నుంచి గురువారం జరిగే చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ పూజలు చేశారు. ఈ సందర్భముగా సోమనాథ్ మీడియాతో మాట్లాడుతూ చంద్రయాన్ -3 ప్రయోగం నిర్ణయించిన సమయానికి జరుగుతుందని తెలిపారు. ప్రయోగం అనంతరం 40రోజులు చంద్రయాన్-3 ప్రయాణం చేస్తుందనీ, ఆగస్టు 23 తరువాత చంద్రయాన్-3 చంద్రుని పైకి దిగుతుందని తెలిపారు.

చంద్రయాన్-3 ప్రయోగం అన్ని విధాలుగా విజయవంతమవుతుందని ఇస్రో మాజీ చైర్మెన్ జి మాధవన్ నాయర్ ఆశాభావం వ్యక్తంచేశారు. చంద్రుడి ఉపరితలంపై ఇస్రో ప్లాన్ చేసిన సాఫ్ట్ ల్యాండింగ్ సంక్లిష్టమైందని తెలిపారు. ఆయన జాతీయ మీడియా సంస్థతో గురువారం మాట్లాడారు. మిషన్ ఇస్రోకు ఓ మైలురాయి అనీ, నాలుగేండ్ల కిందట చంద్రయాన్-2 సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో ఎదురైన సమస్యలు, సవాళ్లను దృష్టిలో పెట్టుకొని ఈసారి వ్యవస్థను పటిష్టం చేసిందన్నారు. ఈ మిషన్ అన్ని విధాలుగా విజయవంతం కావాలనీ, తద్వారా మనం అంతరిక్ష పరిశోధనలో ఓ ముఖ్యమైన మైలురాయిని దాటగలమన్నారు.

చంద్రయాన్-3 ద్వారా కొత్త విషయాలు

- శాస్త్రవేత్త రామకృష్ణ
- బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - బంజారాహిల్స్

చంద్రయాన్-3 ద్వారా చంద్రుడిపై నూతన పరిశోధనలు నిర్వహిస్తారని, ప్రపంచానికి కొత్త విషయాలు చెబుతామని ఇస్రో రిటైర్డ్ సీనియర్ శాస్త్రవేత్త రామకృష్ణ అన్నారు. చంద్రయాన్-3 లాంచ్ నేపథ్యంలో హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం బ్రోచర్లను ఆవిష్కరించారు. ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్.శ్రీరఘునందన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన 38 సంవత్సరాల సర్వీసులో ఇస్రో అనేక పరిశోధనలు జరిపి విజయవంతమైన ప్రయోగాలు చేసిందన్నారు. భూమిపై మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారిన క్రమంలో చంద్రాయన్-3 ద్వారా చంద్రునిపై నివాసం తదితర అంశాలపై పరిశోధనలు జరుగుతాయని తెలిపారు. చంద్రునిపై దక్షిణ ధ్రువంలోకి ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నామని, రోవర్ ద్వారా అనేక విషయాలను వెలుగులోకి తీసుకొస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఓయూ జియో ఫిజిక్స్ రిటైర్డ్ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ జి.రాందాస్, ఓయూ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర్‌రావు, సెంటర్ ఫర్ స్పేస్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

యూసీసీకి మేం వ్యతిరేకం

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగ చెల్లుబాటుకు, మత సామరస్యానికి విఘాతం కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. యూసీసీని అమలు చేసే ఏ ప్రతిపాదనకైనా డీఎంకే తీవ్ర వ్యతిరేకతను నమోదు చేసింది. 22వ లా కమిషన్ ఆఫ్ ఇండియాకు వివరణాత్మక సమర్పణలో డీఎంకే యూసీసీపై ఆందోళనను వ్యక్తం చేసింది. యూసీసీని అమలు చేయడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 29కి "అన్యాయమైన ఆక్రమణ" అని డీఎంకే వాదించింది. డీఎంకే ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ లా కమిషన్‌కు తమ అభిప్రాయాన్ని అందజేశారు. యూసీసీ అమలుకు వ్యతిరేకంగా 2018 ఆగస్టులో 21వ లా కమిషన్ వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. భారత్ అంతటా మతపరమైన ఆచారాలలోని వైవిధ్యాన్ని ప్రస్తుత లా కమిషన్‌కు ఆయన గుర్తు చేశారు. వ్యక్తిగత చట్టానికి ఒకే రకమైన విధానం మత స్వేచ్ఛను అణగదొక్కటమే కాకుండా శాంతి, మత సామరస్యానికి ముప్పు కలిగిస్తుందని వాదించారు.

విద్యుత్ సంక్షోభానికి బీఆర్ఎస్ సర్కారే కారణం

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ నేతలు అంజన్‌కుమార్ యాదవ్, షబ్బీర్ అలీతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం రూ. 16వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్టు బీఆర్ఎస్ సర్కారు చెబుతున్నదనీ, వాస్తవంగా చిన్న, సన్నకారు రైతులకు ఎనిమిది గంటలు మాత్రమే కరెంట్ ఇస్తున్నారని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతల ఫామ్‌హౌస్‌లు, భూములున్న ప్రాంతాల్లో 10 నుంచి 12 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా జరుగుతున్నదని తెలిపారు. ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్‌తో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఆ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందేనని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా కూడా 12 గంటలకు మించి ఉచిత విద్యుత్ సరఫరా కానప్పుడు..రూ.16 వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు.

విద్యుత్ కేటాయింపుల్లో సగం దోపిడీ

సీఎం కేసీఆర్ ఉచిత విద్యుత్ పేరుతో ఆ బడ్జెట్ కింద కేటాయించిన నిధుల్లో సగం అంటే ఏడాదికి రూ. 8వేల కోట్లు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. 24 గంటల విద్యుత్ పేరుతోఆయన ఈ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. ఎక్కడా లేని ధరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేస్తోందని వివరించారు. కేంద్రం చెప్పినా వినకుండా అధిక రేటుకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని అప్పట్లో కేసీఆర్ గొప్పగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రూ. 2.60 పైసలకే విద్యుత్ సరఫరా చేస్తామనీ, ప్లాంట్ల నిర్మాణాన్ని విరమించుకోవాలంటూ అప్పటి కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి పీయూష్ గోయెల్ చెప్పినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ఏ ప్లస్ గ్రేడ్ ఉన్న డిస్కంలు... కేసీఆర్ పాలనలో సీ మైనస్‌కు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వం హయాంలో మొదటి పది స్థానాల్లో ఉన్న డిస్కంలు...కేసీఆర్ హయాంలో చివరి పది స్థానానికి పడిపోయాయని తెలిపారు.

24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతాం

రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్‌కు ఎలాంటి శషభిషలు లేవని రేవంత్ ఈ సందర్భంగా చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతామన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆ విషయాన్ని సెప్టెంబర్ 17న ప్రకటిస్తామన్నారు. పవర్ ప్లాంట్ల విషయంలో కేసీఆర్ రూ. 45వేల కోట్లకు టెండర్లు ఇచ్చి అందులో అవినీతికి పాల్పడ్డారనీ, దోపిడీ చేసి ప్రజలను మోసంచేస్తున్నారని తెలిపారు. అందువల్ల ఆయా టెండర్లను రద్దు చేస్తామన్నారు. అన్ని సబ్‌స్టేషన్ల లాక్ బుక్కులను సరెండర్ చేయాల్సిందిగా అధికారులు ఆదేశాలు ఇచ్చారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సవాల్‌ను స్వీకరించాలంటూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావును కోరారు. అసలు విషయం బయటపడుతుందనే భయంతోనే బీఆర్ఎస్ నిరసనల డ్రామాలు ఆడుతున్నదని విమర్శించారు. 'కరీంనగర్ చౌరస్తాలో గుమ్మికింద పందికొక్కు నన్ను ఉరి తీస్తా అని మాట్లాడుతుండు.తాను చంద్రబాబు శిష్యుడినంటున్నారు. మరి కేసీఆర్ ఎక్కడి నుంచి వచ్చారు. చంద్రబాబు దగ్గర చెప్పులు మోసిన మీరు నా గురించి మాట్లాడుతారా?' అని ఎద్దేవా చేశారు. 27.50 లక్షల మోటార్లకు రాష్ట్ర ప్రభుత్వం మీటర్లు బిగించబోతుందనీ, ఇది నిజం కాదని చెప్పడానికి బీఆర్ఎస్ నేతల్లో ఎవరొస్తారో చెప్పాలంటూ సవాల్ విసిరారు. తెలంగాణకు 53శాతం, ఏపీకి 47 శాతం విద్యుత్ వాటా కాంగ్రెస్ చొరవేనన్నారు. లేకుంటే అప్పటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పినట్టు తెలంగాణరాష్ట్రంలో చీకట్లు కమ్ముకునేవన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా వినియోగం ఆధారంగా విద్యుత్ కేటాయించేందుకు అప్పటి కేంద్ర మంత్రి సూదిని జైపాల్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతలు కృషిచేశారని గుర్తు చేశారు.

బీఆర్ఎస్‌కు కాంగ్రెస్సే ప్రత్యర్థి అనేది తేలిపోయింది

బీఆర్ఎస్ బుధవారం చేపట్టిన నిరసనలతో ఆ పార్టీకి కాంగ్రెస్సే ప్రత్యర్థి అని తేలిపోయిందని రేవంత్ అన్నారు. 104 మంది బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో 80 శాతం ఎమ్మెల్యేలు ఓడిపోతారని సర్వే రిపోర్టులో తేలిందని వివరించారు. సీఎం కేసీఆర్ కూడా గజ్వేల్‌లో ఓడిపోతారని సర్వేల్లో తేలిందని చెప్పారు. అందుకే కేసీఆర్ పక్క నియోజకవర్గాలను వెతుక్కుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో ఇప్పుడున్న సిట్టింగ్‌లకే టికెట్లు ఇస్తానని కేసీఆర్ ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఉచిత కరెంట్ ఇవ్వడం కుదరదని తెలుగుదేశంతో చెప్పించిన వ్యక్తి చంద్రశేఖర్‌రావు, ఆనాడు విద్యుత్ ఉద్యమ సందర్భంగా బషీర్‌బాగ్‌లో రైతులను చంపిన పాపం ముమ్మాటికీ కేసీఆర్‌దేనన్నారు. ఊర్లో పెళ్లికి కుక్కల సందడిలాగా పుట్టలో పడుకున్న పాములు బయటకి వచ్చి తనను నిందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అమెరికాలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో కొందరు నిపుణులు తెలంగాణ ప్రభుత్వ పాలసీలపై ప్రశ్నలు సంధించారని... కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు తాను క్లియర్‌గా వివరించినట్టు తెలిపారు. తాను చెప్పిన సమాధానంలో కొంత భాగాన్ని కట్ చేసి ప్రచారం చేశారని ఆరోపించారు. ఐటీ మంత్రి అతి తెలివి ప్రదర్శించి చిల్లర వ్యవహారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.'సొంతంగా వ్యవసాయం చేసిన వ్యక్తిని. వ్యవసాయం గురించి పూర్తిగా తనకు తెలుసు. దుక్కి దున్నిన వాడిని. కేటీఆర్ లాగా అమెరికాలో బాత్‌రూంలు కడగలేదు.నేను పాస్‌పోర్ట్ బ్రోకర్ కొడుకుని కాదు.నేను దళారీ కొడుకును కాను' అని స్పష్టం చేశారు. తెలుగుదేశం హయంలో జరిగిన బషీర్‌బాగ్ కాల్పుల సమయంలో కేసీఆర్ ఆ పార్టీలో కీలకంగా ఉన్నారని గుర్తు చేశారు.

ధరలను తగ్గించకుంటే కేంద్ర ప్రభుత్వం ఇంటికే : ఐద్వా

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాలు ధరలు తగ్గించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రాస్తారోకోలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ రేణుక, టి. భవాని, ఎం. సునీత, సుభద్ర, రాజేశ్వరి, ప్రీతి, శారద, రాజక్క, రాజ కళ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)



పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల ఆరు నుంచి రాష్ట్ర వ్యాప్త సమ్మె చేస్తున్నారని తెలిపారు. పారిశుధ్య పనులన్నీ నిలిచిపోయి గ్రామాలు చెత్తా, చెదారం, దుర్గంధంతో కంపుకొడుతున్నాయని పేర్కొన్నారు. వర్షాకాలం కాబట్టి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని వివరించారు. గత్యంతరం లేక స్వయంగా సర్పంచ్‌లే చెత్త సేకరణ లాంటి పనులు చేసే దుస్థితి వచ్చిందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గమనించి కొన్ని గ్రామపంచాయతీ పాలకమండళ్లు వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని తీర్మానాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక్కరి పేరుతో వచ్చే రూ.8,500ల అతి తక్కువ వేతనాన్ని ఇద్దరు ముగ్గురు సిబ్బంది పంచుకుంటున్నారని వివరించారు. ఈ క్రమంలో తక్కువ వేతనంతో, అత్యంత దీనస్థితిలో వారు బతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి కనీస వేతనం, పీఎఫ్, ఆరోగ్య బీమా, గ్రాట్యూటీ, సెలవులు, గుర్తింపు కార్డుల సౌకర్యం లేదని తెలిపారు. చనిపోయిన సిబ్బందికి కనీసం అంత్యక్రియల ఖర్చు, ఆర్థిక సహాయం కూడా అందించడంలేదని పేర్కొన్నారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి వారికి న్యాయం చేస్తుందని ఎంతో ఆశతో చాలా కాలంగా ఎదురుచూస్తున్నారని సీఎంకు తెలిపారు. సమస్యల తీవ్రత రీత్యా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని తమ్మినేని కోరారు.

ప్రాజెక్టులపై కేంద్రం వివక్ష

(మొదటిపేజీ తరువాయి)

ఖండించాలి' అని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షపూరిత వైఖరి పట్ల తీవ్ర నిరాశతో కేటీఆర్ గురువారం బహిరంగ లేఖ రాశారు. 'రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి స్వయంగా ప్రధానమంత్రి తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించే విధంగా పలుమార్లు వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎదురైన అన్ని రకాల ఆటంకాలను దాటుకుని, తనదైనశైలిలో సంక్షేమం, అభివద్ధి కార్యక్రమాలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తూ ముందుకుసాగుతున్నది. తెలంగాణ ప్రగతిని, పురోగతిని ఓర్వలేని కేంద్ర ప్రభుత్వం, తన పరిధిలో ఉన్న అంశాలను సైతం తేల్చకుండా తెలంగాణ అభివద్ధిని అడ్డుకునే ప్రయత్నం గత తొమ్మిదేండ్లుగా కొనసాగిస్తూనే ఉన్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన వివక్షతో వ్యవహరిస్తున్నది. ఈ ప్రాజెక్టు రెండో దశకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కరువు పీడిత ప్రాంతాలైన నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, వికారాబాద్, నారాయణపేట, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఆశాకిరణం. 12.03 లక్షల ఎకరాలకుపైగా భూమికి సాగునీటిని, ప్రజలకు తాగునీటికి భరోసా అందిస్తూ, పరిశ్రమల నీటి అవసరాలను తీర్చే ఈ బహుళార్థక ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం అడ్డంకులు సష్టించడం శోచనీయం. ఈ ప్రాజెక్టు పూర్తయితే లక్షలాది ఎకరాలు సాగులోకి రావడంతో ప్రాజెక్టు పరిధిలోని కోట్లాది ప్రజల జీవితాల్లో కచ్చితంగా గుణాత్మక మార్పు వస్తుంది. తెలంగాణ రాకముందు మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో కరువు కాటకాలతో తల్లడిల్లేవి. తాగునీరు లేక నల్లగొండ ఫ్లోరైడ్ సమస్యను ఎదుర్కొంటే, సాగునీటి సౌకర్యం లేక మహబూబ్‌నగర్ జిల్లా వలసలకు కేంద్రమైంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథతో నల్లగొండ ఫ్లోరైడ్ రాక్షసభూతాన్ని మా ప్రభుత్వం తరిమికొట్టింది. నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలను మరింత సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఒకప్పుడు కరువుతో తల్లడిల్లిన ఈ జిల్లాల పచ్చబడడం కేంద్రానికి ఇష్టం లేదు. అందుకే అడ్డు తగులుతున్నది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్న తెలంగాణ ప్రజల డిమాండ్‌ను పెడచెవిన పెట్టిన కేంద్ర ప్రభుత్వం, అనుమతుల పేరుతోనూ అడ్డంకులు సష్టిస్తున్నది. నిధులు ఇవ్వకుండా నిరాకరిస్తున్న కేంద్రం, తాజాగా పర్యావరణ అనుమతుల పేరుతో మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నది. పాలమూరుకు పక్కనే ఉన్న కర్ణాటకలోని ఎగువభద్ర నీటిపారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదాను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు మాత్రం మొండిచేయి చూపించడం తెలంగాణ వ్యతిరేక వైఖరికి నిదర్శనం. ఒకవైపు కష్ణ జలాల పంపిణీ, వినియోగంపై నాలుగు రాష్ట్రాల మధ్య ఉన్న నీటి వివాదాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నది. రాజ్యాంగబద్ధంగా నీటి వినియోగ అంశం రాష్ట్ర జాబితాలో ఉన్నా, ముందస్తు కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా తన సొంత సాగునీటి ప్రాజెక్టుల నుంచి కూడా నీరు వాడుకోలేని దుస్థితిలోకి నెట్టేసింది. కష్ణా నీళ్లలో 500 టీఎంసీల వాటా కావాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న డిమాండ్‌ను పట్టించుకోకుండా, కనీసం ట్రిబ్యునల్‌కు పంపకుండా తొమ్మిదేండ్లుగా దాటవేత ధోరణిని అనుసరిస్తున్నది. బీజేపీ నేతత్వంలోని కేంద్రం తెలంగాణ పట్ల వ్యవహరిస్తున్న నిర్లక్ష్య పూరిత, వివక్షపూరిత వైఖరి దుర్మార్గం. ఇతర రాష్ట్రాల మాదిరి తెలంగాణ ప్రజలు తమ అవసరాల, అకాంక్షల మేరకు నిర్ణయాలు తీసుకుని, అభివద్ధి పథంలో నడిచేందుకు సైతం కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాల మీద ఆధార పడేలాచేయాలనుకోవడం ముమ్మాటికి అవమానించడమే. ఇప్పటికే దాదాపు దశాబ్ద కాలంగా కేంద్రం అడుగడుగునా అడ్డంకులు సష్టించినా, ఏ అంశంలోనూ సహకరించకపోయినా అనేక రంగాల్లో ఇతర రాష్ట్రాల కన్నా ముందు వరుసలో నిలుపుతూ, తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టడంలో మేం విజయం సాధించాం. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని అడ్డుకునే ఏలాంటి శక్తులనైనా రాజీ పడకుండా ఎదుర్కొంటాం. అయితే కేంద్ర ప్రభుత్వ పక్షపాత నిర్ణయాలు, వివక్షపూరిత వైఖరి తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని అడ్డుకోకుండా, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని తెలంగాణ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని లేఖలో ఆయన పేర్కొన్నారు.



మహేంద్ర సింగ్ ధోని

అత్తాకోడళ్ళకు పడకపోతే?

పెళ్లి చేసుకుని ఇంట్లోకి అడుగు పెట్టి అందరినీ కలుపుకుని వెళ్లాల్సిన కోడలు.. అసలు అత్తతో నేను కలిసి ఉండలేనంటే పరిస్థితి ఎలా మారుతుంది?, పెళ్లి చేసుకునే యువకుడు ఏం చేయాలి? చివరకు అతని జీవితంలో జరిగిన మార్పులేంటి? ఓ వైపు తల్లి, మరో వైపు ప్రేయసి మధ్య అతను ఎలా నలిగిపోయాడనే విషయాలు తెలియాలంటే 'ఎల్‌జీఎం' (లెట్స్ గెట్ మ్యారీడ్) సినిమా చూడాల్సిందేనని అంటున్నారు మేకర్స్.

ఇండియన్ క్రికెట్ హిస్టరీలో సక్సెస్‌ఫుల్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. ధోని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈ సినిమాను రూపొందిస్తున్నారు. తమిళంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తెలుగులోనూ విడుదల చేస్తున్నారు.

హరీష్ కళ్యాణ్, ఇవానా, నదియా, యోగిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రమేష్ తమిళ్ మణి దర్శకత్వంలో సాక్షి ధోని, వికాస్ హస్జా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఆడియో రిలీజ్ ఫంక్షన్ చెన్నైలో జరిగింది.

మూవీ ట్రైలర్‌ను ధోని, ఆయన సతీమణి సాక్షి ధోని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మహేంద్ర సింగ్ ధోని మాట్లాడుతూ, 'నేను సినిమా చూశాను. చాలా క్లీన్ మూవీ. చక్కటి ఎంటర్‌టైనర్. నేను నా కుమార్తెతో కలిసి ఎల్‌జీఎం సినిమా చూస్తాను. తను నన్ను చాలా ప్రశ్నలు వేస్తుంది. అయినా కూడా నేను తనతోనే సినిమా చూస్తాను. నటీనటులు, టెక్నీషియన్స్ అద్భుతంగా వర్క్ చేశారు. ఈ సినిమాను నేను నిర్మించినందుకు గర్వంగా ఉంది. డైరెక్టర్ రమేష్ తమిళ్ మణి ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. త్వరలోనే సినిమాను రిలీజ్ చేస్తాం' అని తెలిపారు. 'మన చుట్టూ చాలా మంది ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటుంటారు. ఈ సినిమాని పర్టికులర్‌గా తమిళంలోనే చేయటానికి కారణం ధోనీనే. చెన్నైతో మాకున్న అనుబంధం కారణంగా మా తొలి సినిమాను ఇక్కడే చేశాం' అని సాక్షి ధోని చెప్పారు. దర్శకుడు రమేష్ తమిళ్ మణి మాట్లాడుతూ, 'అందరూ ఎంజాయ్ చేసేలా ఉండే సినిమా. ఇది అందరి ఇళ్లలో ఉండే యూనివర్సల్ సమస్యతో తెరకెక్కింది. అందరికీ సినిమా కనెక్ట్ అవుతుంది' అని తెలిపారు.

నవచిత్రం

నార్నే నితిన్ నయా సినిమా షురూ



అల్లు అరవింద్, నార్నే నితిన్, నయన్ సారిక

అల్లు అరవింద్ సమర్పణలో జీఏ 2 పిక్చర్స్ పతాకంపై నిర్మాత బన్నీ వాస్ ఓ కొత్త చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ నెం.9గా ఈ సినిమా గురువారం అన్నపూర్ణ గ్లాస్ హౌస్‌లో లాంఛనంగా పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. హీరోగా నటిస్తున్న నార్నే నితిన్‌పై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, దిల్ రాజు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. డైరెక్టర్ చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. డైరెక్టర్ మారుతి స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందించారు.

ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని సినిమా విజయం సాధించాలని ఆకాంక్షించారు. బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మాతలుగా ప్రతిష్టాత్మకంగా రూపొందనున్న ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు వర్క్ చేయబోతున్నారు. నార్నే నితిన్ హీరోగా నటిస్తున్న రెండో సినిమా ఇది. నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంతో అంజిబాబు కంచిపల్లి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, రామ్ మిర్యాల సంగీతాన్ని సమకూరుస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ చెప్పారు. ఈ చిత్రానికి సహ నిర్మాత: ఎస్.కె.ఎన్, ఎడిటర్: కోదాటి పవన్ కళ్యాణ్, ఆర్ట్: కిరణ్ కుమార్ మన్నె, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భాను ప్రతాప్, రియాజ్ చౌదరి, అజయ్ గద్దె.

భావోద్వేగ భరితంగా హాయ్ నాన్న గ్లింప్స్

నాని ప్రస్తుతం చేస్తున్న పాన్ ఇండియా చిత్రానికి కోర్ పాయింట్‌గా తండ్రీకూతుళ్ళ భావోద్వేగాలతో కూడిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు. నానికి జోడిగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్న ఈ సినిమాతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గురువారం సినిమా టైటిల్, ఫస్ట్ లుక్, గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఈ చిత్రానికి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషలలో 'హాయ్ నాన్న' అనే ప్లజంట్ టైటిల్‌ను పెట్టారు. హిందీలో 'హాయ్ పాపా' అనే టైటిల్‌ను లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ టైటిల్‌లానే ప్లజంట్‌గా ఉంది. గ్లింప్స్‌లో నాని, మృణాల్ అద్భుతంగా నటించారు. పాప అందరినీ ఆకట్టుకుంది. నూతన దర్శకుడు శౌర్యువ్ చిన్న గ్లింప్స్‌తో మనల్ని భావోద్వేగానికి గురి చేశాడు. హేషామ్ అబ్దుల్ వహాబ్ మనసుని కదిలించే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఎమోషన్ జోడించారు. సాను జాన్ వరుగీస్ మాస్టర్ వర్క్ విజువల్స్‌లో కనిపిస్తుంది. ఓవరాల్‌గా టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. తండ్రీకూతుళ్ల భావోద్వేగానికి భాష అడ్డంకి కాదు. సినిమా అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుంది అని చిత్ర బృందం పేర్కొంది.

వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తుండగా, కోటి పరుచూరి సిఇఒగా వ్యవహరిస్తున్నారు.

యూనిక్ స్టోరీ లైన్‌తో పూర్తిస్థాయి ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.




'హాయ్ నాన్న' చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్

బైక్స్‌ని ఇష్టపడే ప్రతి ఒక్కరికీ నచ్చే పాట

'మత్తువదలరా' వంటి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న యువ కథానాయకుడు శ్రీసింహా కోడూరి. ఆయన హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'ఉస్తాద్'. ఆగస్ట్ 12న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.

ఈ మూవీ అనౌన్స్‌మెంట్ నుంచి అందరి అటెన్షన్‌ను సంపాదించుకుంది. రీసెంట్‌గా విడుదలైన మూవీ టీజర్, 'రోజు...' అనే సాంగ్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి 'ఆకాశం అదిరే..' అనే వీడియో సాంగ్ రిలీజైంది.

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ పాటను విడుదల చేశారు. ఈ సాంగ్ ఎనర్జిటిక్‌గా యూత్‌కు నచ్చేలా ఉంది. ఎవరైతే బైక్స్‌ను బాగా ఇష్టపడతారో వారందరికీ ఈ సాంగ్ నచ్చుతుంది. ఉస్తాద్ అనే తన బైక్‌ను ఇష్టపడే హీరో గురించి ఈ పాటలో చూపించారు.



శ్రీ సింహా కోడూరి

అతను బైక్ రైడ్ ఎలా నేర్చుకున్నాడు? అతని జీవితంలో ఉస్తాద్ అనే బైక్ ఎలాంటి పాత్రను పోషించిందనే విషయాలను చక్కగా ఎలివేట్ చేశారు. లక్ష్మీ ప్రియాంక రాసిన ఈ పాటను కాల భైరవ, ఆదిత్య శ్రీరామ్ పాడారు. వీరిద్దరి ఎనర్జిటిక్ వాయిస్‌కు అకీవా.బి అందించిన మ్యూజిక్ నెక్ట్స్ రేంజ్‌లో కనెక్ట్ అవుతుంది. శ్రీసింహ మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కనిపించబోతున్నారు. 'బలగం' ఫేమ్ కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్. డిఫరెంట్ మూవీస్, పరిమిత బడ్జెట్‌లతో రూపొందుతున్న సినిమాలకు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో ఉస్తాద్ నిర్మాతలు అదే నమ్మకంతో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు.

ఇంకా ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, అనుహాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహ, రవి శివ తేజ, సాయికిరణ్ ఏడిద కీలక పాత్రల్లో నటించారు అని చిత్ర బృందం తెలిపింది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: పవన్ కుమార్ పప్పుల, ఎడిటర్: కార్తీక్ కట్స్, లైన్ ప్రొడ్యూసర్స్: ప్రజనయ్ కొనిగరి, రాజేష్ గడ్డం.

ఆటలు

సింధు, లక్ష్య శుభారంభం

- సాయి ప్రణీత్ పరాజయం
- యుఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్



కౌన్సిల్ బ్లఫ్స్ (యుఎస్ఏ) : యుఎస్ ఓపెన్‌లో భారత బ్యాడ్మింటన్ అగ్రశ్రేణి షట్లర్లు పి.వి సింధు, లక్ష్యసేన్ శుభారంభం చేశారు. పి.వి సింధు మహిళల సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టగా.. పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ తొలి రౌండ్లో అలవోక విజయం సాధించాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో క్వాలిఫయర్, అమెరికా అమ్మాయి దిశ గుప్తపై 21-15, 21-10తో సింధు వరుస గేముల్లో గెలుపొందింది. మెన్స్ సింగిల్స్‌లో లక్ష్యసేన్ 21-8, 21-16తో ఫిన్లాండ్ షట్లర్‌పై ఏకపక్ష విజయం నమోదు చేశాడు. సీనియర్ షట్లర్ బి. సాయిప్రణీత్ తొలి మ్యాచ్‌లో 21-16, 14-21, 19-21తో చైనా షట్లర్, రెండో సీడ్ లి షి ఫెంగ్‌తో పోరాడి ఓడాడు. యువ షట్లర్ గద్దె రుత్విక శివాని 14-21, 11-21తో వరుస గేముల్లో చైనీస్ తైపీ అమ్మాయి చేతిలో పరాజయం పాలైంది.



ఖతర్నాక్ కావేరప్ప

- 4 వికెట్లతో చెలరేగిన పేసర్
- దులీప్ ట్రోఫీ ఫైనల్

బెంగళూర్ : పేసర్ విద్యుత్ కావేరప్ప (4/44) నిప్పులు చెరిగాడు. నాలుగు వికెట్ల ప్రదర్శనతో విజృంభించిన విద్యుత్ కావేరప్ప దులీప్ ట్రోఫీ ఫైనల్లో వెస్ట్ జోన్ భరతం పట్టాడు. మరో పేసర్ విజయ్ కుమార్ వైశాక్ (2/29) సైతం రాణించటంతో సౌత్ జోన్ పట్టు బిగించింది. ఓపెనర్ పృథ్వీ షా (65, 101 బంతుల్లో 9 ఫోర్లు) అర్ధ సెంచరీతో కదం తొక్కినా.. మిగతా బ్యాటర్లు రాణించలేదు. ప్రియాంక్ పంచల్ (11), హార్విక్ దేశాయ్ (21), చతేశ్వర్ పుజారా (9), సూర్యకుమార్ యాదవ్ (8), సర్ఫరాజ్ ఖాన్ (0) విఫలమయ్యారు. 129 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన వెస్ట్ జోన్.. తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగుల వెనుకంజలో కొనసాగుతుంది. ఇక సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 78.4 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ హనుమ విహారి (63), తిలక్ వర్మ (40) రాణించారు. మరో మూడు రోజుల ఆట మిగిలి ఉండటంతో విజయమే లక్ష్యంగా సౌత్ జోన్ దూసుకెళ్తోంది.

రోహిత్, యశస్వి దూకుడు

- అజేయ అర్ధ సెంచరీలు బాదిన ఓపెనర్లు
- తొలి టెస్టులో భారీ స్కోరు దిశగా భారత
- భారత్ తొలి ఇన్నింగ్స్ 146/0
- వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 150/0

తొలి టెస్టుపై టీమ్ ఇండియా పట్టు బిగిస్తోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ (68 బ్యాటింగ్), యశస్వి జైస్వాల్ (62 బ్యాటింగ్) అజేయ అర్ధ సెంచరీలతో కదం తొక్కగా.. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ భారీ స్కోరుపై కన్నేసింది. స్పిన్నర్లు అశ్విన్ (5/60), జడేజా (3/26) మాయజాలంతో తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 150 పరుగులకే కుప్పకూలింది. రెండో రోజు లంచ్ విరామ సమయానికి భారత్ 146/0తో నిలిచింది.

నవతెలంగాణ-రొజో

ఓపెనర్లు కదం తొక్కగా తొలి ఇన్నింగ్స్‌లో భారత్ భారీ స్కోరు దిశగా సాగుతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ (68 బ్యాటింగ్, 163 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు)కు తోడు అరంగేట్ర బ్యాటర్ యశస్వి జైస్వాల్ (62 బ్యాటింగ్, 167 బంతుల్లో 7 ఫోర్లు) అజేయ అర్ధ సెంచరీతో విరుచుకుపడ్డాడు. ఓపెనర్ల మెరుపులతో తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ స్కోరును దాదాపు సమం చేసిన టీమ్ ఇండియా.. రెండో రోజు ఆట చివరి రెండు సెషన్లలో భారీ ఆధిక్యం సాధించేందుకు రంగం సిద్ధం చేసుకుంది. అంతకుముందు తొలి రోజు ఆటలో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే కుప్పకూలింది.

ఓపెనర్లే ఆడేస్తున్నారు : తొలి టెస్టుకు పచ్చిక లేని పిచ్‌ను సిద్ధం చేయగా భారత ఓపెనర్లు ఆడుకుంటున్నారు. తొలి రోజు చివరి సెషన్లో అజేయంగా 80 పరుగులు జోడించిన రోహిత్, యశస్వి.. రెండో రోజూ జోరు కొనసాగించారు. రెండో రోజు ఉదయం సెషన్లో కరీబియన్లు స్పిన్ ఎక్కువగా ప్రయోగించగా రన్‌రేట్ కాస్త తగ్గింది!. యశస్వి జైస్వాల్ సహజశైలిలో దూకుడుగా ఆడగా.. రోహిత్ శర్మ సమయోచితంగా బౌలర్లను దండించాడు. 104 బంతుల్లో ఏడు ఫోర్లతో యశస్వి కెరీర్ తొలి టెస్టు ఇన్నింగ్స్‌లో అర్ధ సెంచరీ పూర్తి చేయగా.. మరో ఎండ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 106 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. విండీస్ స్పిన్నర్ రహీం కార్న్‌వాల్ యశస్వి, రోహిత్‌లను ఇరకాటంలో పడేసేందుకు విఫల ప్రయత్నం చేశాడు. తొలి సెషన్లో 32 ఓవర్లలో భారత్ వికెట్ నష్టపోకుండా 66 పరుగులు పిండుకుంది. విండీస్ తొలి ఇన్నింగ్స్‌కు భారత్ 4 పరుగుల చేరువలో నిలిచింది.





అశ్విన్‌కు ఐదు : ఆఫ్ స్పిన్నర్ అశ్విన్ (5/60) ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా (3/26) సైతం మూడు వికెట్లతో మాయ చేయగా వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే కుప్పకూలింది. టీ విరామ సమయానికి 138/8తో నిలిచిన కరీబియన్లు.. చివరి సెషన్ ఆరంభంలోనే చేతులెత్తేశారు. 64.3 ఓవర్లలోనే ఆతిథ్య జట్టు ఆలౌటైంది. అరంగేట్ర బ్యాటర్ అలిక్ అథానెజ్ (47, 99 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే విండీస్ తరఫున ఆకట్టుకున్నాడు. జేసన్ హోల్డర్ (18), కార్న్‌వాల్ (19) చివర్లో విండీస్‌కు గౌరవప్రద పరుగులు జోడించారు. అనంతరం మూడో సెషన్లో బ్యాటింగ్‌కు వచ్చిన టీమ్ ఇండియా 23 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 80 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (40), రోహిత్ శర్మ (30) అజేయంగా నిలిచారు.

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ : బ్రాత్‌వేట్ (సి) రోహిత్ (బి) అశ్విన్ 20, చందర్‌పాల్ (బి) అశ్విన్ 12, రీఫర్ (సి) కిషన్ (బి) ఠాకూర్ 2, బ్లాక్‌వుడ్ (సి) సిరాజ్ (బి) జడేజా 14, అతానెజ్ (సి) ఠాకూర్ (బి) అశ్విన్ 47, జోషువ (సి) కిషన్ (బి) జడేజా 2, హోల్డర్ (సి) ఠాకూర్ (బి) సిరాజ్ 18, అల్జారీ (సి) జైదేవ్ (బి) అశ్విన్ 4, కార్న్‌వాల్ నాటౌట్ 19, రోచ్ (ఎల్బీ) జడేజా 1, వారికన్ (సి) గిల్ (బి) అశ్విన్ 1, ఎక్స్‌ట్రాలు : 10, మొత్తం : (64.3 ఓవర్లలో ఆలౌట్) 150. **బౌలింగ్ :** సిరాజ్ 12-2-25-1, జైదేవ్ 7-2-17-0, అశ్విన్ 24.3-2-60-5, ఠాకూర్ 7-3-15-1, జడేజా 14-7-26-3.

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ 62 బ్యాటింగ్, రోహిత్ శర్మ బ్యాటింగ్ 68, ఎక్స్‌ట్రాలు : 16, మొత్తం : (55 ఓవర్లలో) 146.

బౌలింగ్ : రోచ్ 8-1-15-0, అల్జారీ 8-1-42-0, కార్న్‌వాల్ 11-3-22-0, వారికన్ 14-2-34-0, హోల్డర్ 9-4-13-0, బ్రాత్‌వేట్ 4-0-7-0, అతానెజ్ 1-0-2-0.

బంగ్లాదేశ్‌కు ఊరట

- ఆఖరి పోరులో హర్మన్‌సేనపై గెలుపు
- 2-1తో టీ20 సిరీస్ భారత్ వశం



మీర్పూర్ (బంగ్లాదేశ్) : బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచుల టీ20 సిరీస్‌ను టీమ్ ఇండియా సొంతం చేసుకుంది. 2-1తో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన హర్మన్‌ప్రీత్‌కౌర్ సేన మరో పొట్టి సిరీస్‌ను ఖాతాలో వేసుకుంది. ఇక నామమాత్రపు మూడో టీ20లో బంగ్లాదేశ్ ఊరట విజయం సాధించి వైట్‌వాష్ ప్రమాదం నుంచి బయటపడింది. గురువారం మీర్పూర్‌లో జరిగిన మూడో టీ20లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత అమ్మాయిలు 20 ఓవర్లలో 9 వికెట్లకు 102 పరుగులు సాధించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (40, 41 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి స్లో పిచ్‌పై విలువైన ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. జెమీమా రొడ్రిగస్ (28, 26 బంతుల్లో 4 ఫోర్లు) సిరీస్‌లో తొలిసారి మెరిసింది. షెఫాలీ వర్మ (11), యస్తికా భాటియా (12), స్మృతి మంధాన (1) విఫలమయ్యారు. సవాల్‌తో కూడిన 103 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ మహిళలు 18.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించారు. ఛేదనలో ఓపెనింగ్ బ్యాటర్ షమినా సుల్తానా (42, 46 బంతుల్లో 3 ఫోర్లు) ముందుండి నడిపించింది. రాణి (10), నిగర్ సుల్తానా (14), సుల్తానా (12), నహిద అక్తర్ (10 నాటౌట్) షమినా సుల్తానాకు మరో ఎండ్ నుంచి సహకారం అందించారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' షమినా సుల్తానా మెరుపులతో బంగ్లాదేశ్ 4 వికెట్ల తేడాతో భారత్‌పై ఊరట విజయం సాధించింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకుంది. భారత్, బంగ్లాదేశ్ వన్డే సిరీస్ ఆదివారం మీర్పూర్‌లోనే ఆరంభం కానుంది.

జ్యోతి ఎర్రాజి పసిడి పరుగు

- 100 మీ హార్డిల్స్‌లో స్వర్ణం సొంతం
- అజయ్, అబ్దుల్లాకు సైతం గోల్డ్ మెడల్స్
- ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్

బ్యాంకాక్ (థాయ్‌లాండ్)

భారత స్టార్ స్ప్రింటర్, తెలుగమ్మాయి జ్యోతి ఎర్రాజి కెరీర్ అత్యుత్తమ పరుగుతో అదరగొట్టింది. ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం సాధించిన జ్యోతి.. కెరీర్‌లో తొలిసారి ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో పసిడి విజేతగా నిలిచింది. మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో జ్యోతి ఎర్రాజి అగ్రస్థానంలో నిలిచి బంగారు పతకం సొంతం చేసుకుంది. మెన్స్ 1500 మీటర్ల రేసులో అజయ్ కుమార్ సరోజ్, మెన్స్ ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ సైతం పసిడి పతక ప్రదర్శన చేశారు. ఐశ్వర్య మిశ్రా, తేజస్విని శంకర్‌లు సైతం ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ రెండో రోజు పోటీల్లో పతకాలు సాధించారు. ప్రస్తుతం భారత్ మూడు పసిడి, మూడు కాంస్య పతకాలు సొంతం చేసుకుంది.

పసిడి జ్యోతి : జాతీయ చాంపియన్‌షిప్స్‌లో 12.82 సెకండ్లతో రికార్డు నెలకొల్పిన జ్యోతి ఎర్రాజి ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో పసిడి ఫేవరేట్‌గా బరిలో నిలిచింది. జూన్‌లో జరిగిన ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్స్‌లో సైతం 12.92 సెకండ్లతో స్వర్ణం సాధించింది. వర్షం కురిసిన ట్రాక్‌పై ప్రతికూల పరిస్థితుల్లో జ్యోతి ఎర్రాజి పసిడి నెగ్గింది. సరిగ్గా అటువంటి పరిస్థితుల్లోనే బ్యాంకాక్ సుపచలసాయి స్టేడియంలో బంగారు పతకం ముద్దాడింది. తడిగా ఉన్న ట్రాక్‌పై 100 మీటర్ల హార్డిల్స్ రేసును 13.09 సెకండ్లలోమ ముగించింది. జపాన్ స్ప్రింటర్లు అసుక (13.13), మసుమి (12.26) రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నారు.



పురుషుల 1500 మీటర్ల పరుగులో 26 ఏండ్ల అజయ్ కుమార్ సరోజ్ మెరుపు వేగంతో పరుగెత్తాడు. 3.41.51 సెకండ్లలో రేసు పూర్తి చేసిన అజయ్ కుమార్ వ్యక్తిగత ఉత్తమ ప్రదర్శనకు మరో రెండు సెకండ్ల వెనుకంజ వేసినా.. పసిడి సొంతం చేసుకున్నాడు. అజయ్ కుమార్‌కు ఇది వరుసగా మూడో పతకం కాగా రెండో పసిడి కావటం విశేషం. ఇటీవల అమెరికాలో శిక్షణ తీసుకున్న అజయ్ కుమార్.. 2017 భువనేశ్వర్, 2019 దోహా చాంపియన్‌షిప్స్‌లో పసిడి, రజత పతకాలు సాధించాడు. కామన్‌వెల్త్ క్రీడల్లో రజత పతకం సాధించిన అబ్దుల్లా అబూబాకర్ మెన్స్ ట్రిపుల్ జంప్‌లో మెరిశాడు. 16.92 మీటర్ల జంప్‌తో.. జపాన్ (16.73), దక్షిణ కొరియా (16.59) అథ్లెట్లను వెనక్కి నెట్టి బంగారు పతకం అందుకున్నాడు. మహిళల 400 మీటర్ల రేసులో ఐశ్వర్య మిశ్రా 53.07 సెకండ్లతో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. మెన్స్ డెకథ్లాన్‌లో తేజస్విన్ శంకర్ 7527 పాయింట్లతో సైతం కాంస్య పతకం సొంతం చేసుకున్నాడు.



Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.